జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | సోమవారం 15 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528




## నా రిమోట్ కంట్రోల్ ప్రజలే

- 'నేను శివభక్తుణ్ని.. ఆ విషాన్ని నేను హరించేస్తా'
- 'నేను ఇలా మాట్లాడితే మోదీ మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారని కాంగ్రెస్ విమర్శలు చేస్తుంది
- నన్ను ఎంత దూషించినా పట్టించుకోను. ఎందుకంటే నేను శివుని భక్తుడిని
- దేశ ప్రజలపై దాడి చేస్తే మాత్రం మౌనంగా ఉండను. ప్రజలే నా దేవుళ్లు.
- నా బాధను వాళ్ల ముందు వ్యక్తం చేయకపోతే .. ఎవరి ముందు చేస్తాను.
- కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత్‌పై వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టింది
- ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ఇది బయటపడింది
- పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను మన సైన్యం మట్టుబెట్టింది

# గెట్ రెడీ.. బీ అలర్ట్..

- ఎక్కడా తగ్గొద్దు.. సీఎం చంద్రబాబు కీలక సూచనలు..
- వాటన్నింటిపైనా ఏకకాలంలో ఎటాక్ చేసేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది.
- ప్రధానంగా.. పీపీపీ విధానంలో 10 మెడికల్ కాలేజీలను డెవలెప్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం నిర్ణయించగా.. వాటిని ప్రైవేటుకు అప్పగించే కుట్ర జరుగుతోందంటూ వైసీపీ ఆరోపించడం దుమారం రేపింది.



ఏపీ రాజకీయాల్లో హీట్ ఏమాత్రం తగ్గడం లేదు. అధికార, విపక్షాల మాటలయుద్ధాలతో రాజకీయాలు వేడెక్కుతూనే ఉన్నాయి. రీసెంట్‌గా మెడికల్ కాలేజీల ఎపిసోడ్, విజయవాడ డయేరియా లాంటి అంశాలతో ఏపీ పాలిటిక్స్ నెక్ట్స్ లెవల్‌కు వెళ్లాయి. వాటన్నింటిపైనా ఏకకాలంలో ఎటాక్ చేసేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది. ప్రధానంగా.. పీపీపీ విధానంలో 10 మెడికల్ కాలేజీలను డెవలెప్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం నిర్ణయించగా.. వాటిని ప్రైవేటుకు అప్పగించే కుట్ర జరుగుతోందంటూ వైసీపీ ఆరోపించడం దుమారం రేపింది. అయితే.. మెడికల్ కాలేజీల విషయంలో వీడియోలతో టీడీపీ కౌంటర్ ఎటాక్ చేసింది. విజయవాడ డయేరియా అంశం కూడా పొలిటికల్ టర్న్ తీసుకోగా.. టీడీపీ-వైసీపీ మధ్య వార్ జరిగింది. అలాగే.. యూరియా కొరత విషయంలోనూ వైసీపీ పోరుకు సన్నద్ధం అవుతోంది. ఈ నెల 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు కూడా జరగనుండడంతో వివిధ అంశాలపై కూటమి సర్కార్‌ను కడిగేయాలని వ్యూహాలు రచిస్తోంది. వాస్తవానికి.. వైసీపీకి దీటుగా కూటమి నేతలు కౌంటర్ ఇవ్వలేకపోతున్నారనే అసంతృప్తి సీఎం చంద్రబాబును మొదటి నుంచి ఇబ్బంది పెడుతోంది. దీనికి సంబంధించి మంత్రులకు, నేతలకు - మిగతా3లో

# తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్ నిర్మాణం

రోజుకు లక్ష మంది రాకపోకలు సాగించేలా బస్ స్టేషన్

కమర్షియల్ కాంప్లెక్స్, ఈవీ చార్జింగ్ స్టేషన్లతో డిజైన్లు

నమూనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి**

రోజురోజుకు పెరుగుతున్న యాత్రికుల రద్దీని దష్టిలో పెట్టుకుని తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్ నిర్మించాలని, అన్ని సౌకర్యాలతో ఆకట్టుకునేలా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ లిమిటెడ్, ఏపీఎస్ఆర్టీసీ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... నూతనంగా నిర్మించే బస్ స్టేషన్‌లో సుమారు 150 బస్సులు ఒకేసారి నిలిపి ఉంచేలా బస్ బే ఉండాలని, హెలిపాడ్ సౌకర్యంతో పాటు, రోప్ వే, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, మాల్స్, మల్టీ ప్లెక్స్‌లతో డిజైన్లు రూపొందించాలని అధికారులకు సూచించారు. రెండు బస్ ఎంట్రీలు, ఎగ్జిట్ వేలు 2 ఏర్పాటు చేయాలని, సోలార్ రూఫ్ టాప్‌తో సొంత విద్యుత్ అవసరాలు తీర్చుకునేలా చూడాలన్నారు. మొత్తం 13 - మిగతా3లో



## నేటి నుంచి తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు బంద్

- ఫీజు రీయయింబర్స్‌మెంట్ బకాయిల నిలిపివేతపై ఆగ్రహం వ్యక్తం చేసిన అసోసియేషన్..
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన విడుదల
- నేటి నుంచి విద్యార్థులు ఎవరూ కాలేజీలకు రావొద్దని పిలుపు


**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో నేటి(సోమవారం, సెప్టెంబర్ 15వ తేదీ) నుంచి ఉన్నత విద్యాసంస్థలను బంద్ చేస్తున్నట్లు రాష్ట్ర హయ్యర్ ఇన్‌స్టిట్యూషన్ అసోసియేషన్ వెల్లడించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. నేటి నుంచి విద్యార్థులు ఎవరూ కాలేజీలకు రావొద్దని పిలుపునిచ్చింది. డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ, - మిగతా3లో



## నా మేధస్సు.. విలువ నెలకు రూ.200 కోట్లు..

- నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు
- తన ఆలోచనలు రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు తప్ప.. జేబులు నింపుకొనేందుకు కాదు
- 'నేను డబ్బు కోసం ఇలా చేస్తున్నానని మీరు అనుకుంటున్నారా?
- నిజాయతీతో ఎలా సంపాదించాలో నాకు తెలుసు.
- నాకూ ఓ కుటుంబం, ఇల్లు ఉంది
- నేను సాధువును కాదు.. రాజకీయ నాయకుడిని.



## అస్సాంలో భూకంపం.. 5.8 తీవ్రతతో ప్రకంపనలు

- భూకంప తీవ్రతకు పలు ఇళ్లు స్వల్పంగా ఊగినట్టు సమాచారం.
- ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అస్సాం అధికారులు వెల్లడి
- మేఘాలయ, మణిపూర్, త్రిపుర రాష్ట్రాల ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో ప్రకంపనలు

# బీసీలకు సీట్లు సాధన కోసం ఐక్య ఉద్యమాలు



ఎమ్మెల్యేలకు వినతులు, అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు

బీసీ సంఘాలు, రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం

కులగణన చంద్రబాబు చేపట్టాలి: రామకృష్ణ, రఘువీరారెడ్డి

**విజయవాడ**

జనగణనలో సమగ్ర, శాస్త్రీయ కులగణన చేపట్టాలని, జనాభా ప్రాతిపదికన తెలంగాణ తరహాగా స్థానిక సంస్థల్లో బీసీలకు సీట్లు కేటాయించాలని బీసీ సంఘాలు, రాజకీయ పార్టీల రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ఎన్డీఏలో ప్రధాన భాగస్వామ్యంగా ఉన్న చంద్రబాబు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి వెనుకబడిన కులాల హక్కుల సాధన కోసం సమైక్యంగా రాష్ట్రస్థాయి ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చింది. విజయవాడ గాంధీనగర్ శ్రీరామా ఫంక్షన్ హాలులో బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలతో సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి రౌండ్‌టేబుల్ సమావేశం ఆదివారం జరిగింది. వివిధ బీసీ, కుల, చేతివృత్తులు, ప్రజా సంఘాలు, ఉద్యోగ, రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు. జనగణనలో కులగణన ఉద్యమం ఉధృతం చేసే క్రమంలో జేఏసీల ఏర్పాటు, అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు వినతులు, జిల్లాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు, సదస్సులు, సభలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ, బీహార్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో జనగణన సందర్భంగా తిరిగి కులగణన చేపట్టనున్నట్లు అక్కడి ప్రభుత్వాలు - మిగతా3లో

# నా రిమోట్ కంట్రోల్ ప్రజలే

**దిస్పూర్:** తనపై,తన తల్లి హీరాబెన్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్న కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను శివభక్తుణ్ని.. కాంగ్రెస్ విమర్శల విషాన్ని హరించేస్తా'అని స్పష్టం చేశారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ అసోంలో దరంగ్ జిల్లాలో ఆదివారం వేలకోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. 'నేను ఇలా మాట్లాడితే మోదీ మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారని కాంగ్రెస్ విమర్శలు చేస్తుంది. నన్ను ఎంత దూషించినా పట్టించుకోను. ఎందుకంటే నేను శివుని భక్తుడిని.. విమర్శల విషాన్ని హరించేస్తా. గాయకుడు భూపెన్ హజారికాకు భారతరత్న ఇవ్వడం మంచి నిర్ణయమా కాదా? కానీ ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించినందుకు కాంగ్రెస్ పార్టీ అవమానించింది' అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని పేర్కొన్నారు. దీనికి ముందు దరంగ్ జిల్లాలోని మంగల్‌డోయ్‌లో రూ.6,300 కోట్ల విలువైన ఆరోగ్య, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. దరంగ్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ నిర్మాణంతో పాటు, నర్సింగ్ కాలేజీ, జీఎన్ఎమ్ పాఠశాలను ప్రారంభించారు.



**నా రిమోట్ కంట్రోల్ వాళ్లే**

కానీ దేశ ప్రజలపై దాడి చేస్తే మాత్రం మౌనంగా ఉండను. ప్రజలే నా దేవుళ్లు. నా బాధను వాళ్ల ముందు వ్యక్తం చేయకపోతే .. ఎవరి ముందు చేస్తాను. అందుకే వాళ్లే నా యజమానులు, నా దేవతలు, నా రిమోట్ కంట్రోల్. నాకు వేరే రిమోట్ కంట్రోల్ లేదు' అని స్పష్టం చేశారు.

**చర్చకు దారితీసిన మోదీ రిమోట్ కంట్రోల్ వ్యాఖ్యలు ?**

అయితే, అస్సాం సభలో ప్రధాని మోదీ మరోసారి'రిమోట్ కంట్రోల్' వ్యాఖ్యలు చర్చకు దారి తీశాయి. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను అప్పటి యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ రిమోట్ కంట్రోల్ చేశారని మోదీ ఆరోపించారు. అలాగే, ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గాంధీ కుటుంబం రిమోట్ కంట్రోల్‌లో ఉన్నారని కూడా విమర్శించారు.

2019లో ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రముఖ అస్సామీ సంగీత కళాకారుడు భూపెన్ హజారికాకు భారతరత్న అవార్డ్‌తో సత్కరించింది. ఆ అవార్డుపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు గుప్పించారు. మోదీ గాయకులకు, నర్తకులకు అవార్డు ఇస్తున్నారు' అని ఎద్దేవా చేశారు. అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగడంతో ఖర్గే క్షమాపణలు చెప్పారు. ఖర్గే.. భూపెన్ హాజారికాను ఉద్దేశిస్తూ చేసిన విమర్శలను రాష్ట్ర సీఎం హిమంత బిశ్వశర్మ తనతో ప్రస్తావించినట్లు మోదీ తాజాగా సభలో గుర్తు చేశారు.

**దేశ వ్యతిరేక శక్తులను కాంగ్రెస్ రక్షిస్తోంది..: మోదీ**

'1962లో చైనాతో యుద్ధం తర్వాత అప్పుడు ప్రధానిగా ఉన్న నెహ్రూ ఈశాన్య ప్రాంత ప్రజలకు చేసిన గాయాలు నేటికీ మానిపోలేదు. ప్రస్తుత తరం కాంగ్రెస్ ఆ గాయాలపై ఇప్పటికీ ఉప్పు చల్లుతుంది' అని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత్‌పై వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టిందని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ఇది బయటపడిందన్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను మన సైన్యం మట్టుబెట్టిందన్నారు. కానీ, హస్తం పార్టీ మాత్రం మన సైన్యానికి కాకుండా దాయాది దేశంలోని సైన్యానికి మద్దతిస్తోందన్నారు. పాక్ అబద్ధాలు కాంగ్రెస్ అజెండాలుగా మారుతున్నాయన్నారు. ప్రస్తుతం ఆక్రమణదారులకు, దేశ వ్యతిరేకులకు ఆ పార్టీ రక్షణ కవచంగా మారిందంటూ.. వారితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.

**అవును.. ఖర్గే అనుచితంగా మాట్లాడారు**

అవును. భారత ప్రభుత్వం ఈ దేశపు ముద్దుబిడ్డ అస్సాం గర్వకారణం భూపేన్ హజారికాను భారతరత్నతో సత్కరించిన రోజున కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే అనుచిత వ్యాఖ్యలు చేశారు. మోదీ ఈ అవార్డును 'గాయకులు, నృత్యకారులకు'ఇచ్చారని అన్నారంటూ అస్సాం సభలో మోదీ గుర్తు చేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో.. బీజేపీ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి చర్చించారు. ఇటీవల రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్రలో మోదీని, మోదీ తల్లిని కొందరు దూషించినట్లుగా ఓ వీడియోను విడుదల చేసింది. ఆ సమయంలో ఆ వీడియోపై ..మోదీ స్పందిస్తూ.. కాంగ్రెస్ తన తల్లి హీరాబెన్‌ను రాజకీయాల్లోకి లాగడం సరైందికాదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా బీహార్ కాంగ్రెస్ విభాగం సోషల్ మీడియాలో ఓ ఏఐ వీడియోను పోస్టు చేసింది. ఆ వీడియోను మోదీ, తల్లి హీరాబెన్‌ను ఉద్దేశించి ఉండటం తీవ్ర దుమారం రేగింది. కాంగ్రెస్ తనని వ్యక్తిగత హననం చేయడంపై ఇవాళ అస్సాంలో మోదీ స్పందించారు.

## భోపాల్ '90 డిగ్రీల' వంతెనకు పోటీగా

# నాగపూర్ 'బాల్కనీ ఫ్లైఓవర్'

నాగ్‌పూర్:మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో 90 డిగ్రీల మలుపుతో నిర్మించిన వింతైన ఫ్లైఓవర్ వార్తల్లో నిలిచింది. దీనిపై వెళ్లే వాహనదారులు తికమకపడటం ఖాయం అనిపించేలా దానిని నిర్మించారు. ఇప్పుడు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోనూ ఇలాంటి అద్భుతాన్నే నిర్మించారు. ఈ తాజా ఇంజినీరింగ్ పరిజ్ఞానం ఇప్పుడు అందరి దృష్టిని అలరిస్తోంది. నాగ్‌పూర్‌లో నిర్మాణంలో ఉన్న ఈ ఫ్లైఓవర్ అశోక్ చౌక్ సమీపంలోని ఒక ఇంటి బాల్కనీ భాగం గుండా వెళ్లడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్థానికులు దీనిని ఎనిమిదవ అద్భుతం అని అంటున్నారు. భారత జాతీయ రహదారుల అథారిటీ (ఎన్‌హెచ్ఏఐ), నాగ్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్‌లు ఒక ఇంటి బాల్కనీ గుండా ఈ నిర్మాణం చేపట్టేముందు ఎందుకు దీనిని గమనించేలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ బాల్కనీ ఫ్లైఓవర్ గురించి ఇంటి యజమాని ప్రవీణ్ పాత్రే, అతని కుమార్తె సృష్టితో పాటు సీనియర్ బీజేపీ ఎమ్మెల్యే మోహన్ మేట్‌లు మీడియాతో మాట్లాడారు.పాత్రే, అతని కుమార్తె తెలిపిన వివరాల ప్రకారం.. వారి కుటుంబం ఆరు తరాలుగా ఆ ఇంట్లో నివసిస్తోంది. ఈ ఆస్తి దాదాపు 150 సంవత్సరాల నాటిది. ఈ ఇంటిని 25 సంవత్సరాల క్రితం పునరుద్ధరించారు. కాగా ఫ్లైఓవర్ తమ బాల్కనీని ఆనుకంటూ వెళ్లడంపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, భద్రతా ప్రమాదాల గురించి ఆందోళన చెందడం లేదని వారు అన్నారు. అయితే ఈ ఇంటి ప్లాన్‌కు ఆమోదం ఉందా? అని అడిగినప్పుడు వారు తప్పించుకునే సమాధానం ఇచ్చారు. 9.2 కిలోమీటర్ల మేర ఈ ఫ్లైఓవర్‌ను ఎన్‌హెచ్ఏఐ పర్యవేక్షణలో రూ. 998 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. ఈ వివాదంపై అధికారులు మాట్లాడుతూ దీనిపై ఇప్పటికే మున్సిపల్ కార్పొరేషన్‌కు తెలియజేశామన్నారు. ఈ అనధికార నిర్మాణాన్ని కూల్చివేయడం నాగ్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ బాధ్యత అని అన్నారు. కాగా సౌత్ నాగ్‌పూర్ ఎమ్మెల్యే మోహన్ మేట్ మాట్లాడుతూ ఈ ఫ్లైఓవర్ విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోకపోవడం ఆశ్చర్యపరిచిందన్నారు. దీనికి కారకులైనవారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్లైఓవర్ నిర్మాణం బాల్కనీకి చేరుకునే ముందుగానే సంబంధిత అధికారులు నోటీసు జారీ చేసి, నిర్మాణాన్ని తొలగించి ఉండాల్సిందని ఆయన అన్నారు.



# అమెరికాకు షాకిచ్చిన చైనా.. చర్చల వేళ రెండు దర్యాప్తులు మొదలు..!

ఇంటర్నెట్‌డెస్క్: ఎప్పుడూ చైనాపై ఏదో ఒక దర్యాప్తు మొదలుపెట్టామని అమెరికా చెప్పడం సర్వ సాధారణంగా చూస్తుంటాం. కానీ, ఈ సారి సీను రివర్స్ అయింది. వాషింగ్టన్ రెండు అంశాల్లో తప్పుడు విధానాలు అవలంభిస్తోందంటూ.. బీజింగ్ రెండు దర్యాప్తులు మొదలుపెట్టింది. అది కూడా స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో రెండు దేశాల మధ్య చర్చలు మొదలుకానున్న వేళ కావడం గమనార్హం. ఈ సమావేశంలో జాతీయ భద్రత, టిక్‌టాక్ సోషల్ మీడియా యాజమాన్య హక్కుల వంటివి చర్చకు రానున్నాయి. అమెరికా సెమీకండెక్టర్లను లక్ష్యంగా చేసుకొని చైనా ఈ దర్యాప్తులు చేపట్టింది. కొన్ని ఐసీ చిప్స్‌లో అమెరికాపై యాంటీ డంపింగ్ ఇన్వెస్టిగేషన్‌ను మొదలుపెట్టింది. వీటిని అమెరికాలోని టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఆన్ చిప్స్ సంస్థలు తయారు చేస్తుంటాయి. చైనా లో తయారైన సెమీకండెక్టర్లపై వివక్ష చూపుతోందంటూ మరో దర్యాప్తును చేపట్టింది. ఆదివారం మాడ్రిడ్‌లో చైనా వైస్‌ప్రీమియర్ లిఫెంగ్, అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ భేటీ కానున్నారు. అమెరికా ఎగుమతి నియంత్రణలు, టారిఫ్‌లు వంటి వాటిని ఈ సందర్భంగా చైనా బలంగా ప్రస్తావించే అవకాశం ఉంది. శుక్రవారం అమెరికా ప్రభుత్వం 23 సంస్థలను ఆంక్షల పరిధిలోని జాబితాలో చేర్చడంతో చైనా ప్రతీకారంగా ఈ నిర్ణయం తీసుకొంది. వీటిల్లో చైనా చిప్స్ తయారీ సంస్థ ఎస్ఎమ్ఐసీ కూడా ఉంది.




మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడు తన గురిని చైనాపై పెట్టారు. నాటో దేశాలన్నీ రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలని శనివారం పిలుపునిచ్చారు. దాంతోపాటు రష్యన్ పెట్రోలియం కొంటున్న చైనాపై 50 నుంచి 100 శాతం సుంకాలు విధిస్తానని కూడా సంకేతం పంపారు. భారీస్థాయిలో డ్రాగన్‌పై సుంకాలు విధిస్తేనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నిలిచిపోతుందని తాను విశ్వసిస్తున్నట్లు ప్రకటించారు. కొన్ని నాటో దేశాలు ఇప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం దిగ్భ్రాంతికి గురిచేస్తోందని ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. యుద్ధాన్ని నిలువరించేందుకు కావాల్సిన నిబద్ధత కొన్ని నాటో దేశాల్లో 100 శాతం కన్నా ఎంతో తక్కువగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## నా మేధస్సు.. విలువ నెలకు రూ.200 కోట్లు..



**ఇంటర్నెట్‌డెస్క్:** 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ సురక్షితం కాదంటూ ఇటీవల పెద్దఎత్తున చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. దీని ద్వారా తాను వ్యక్తిగతంగా లబ్ధిపొందానంటూ వస్తోన్న విమర్శలపై కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. ఈ సందర్భంగా తన మేధస్సు.. విలువ నెలకు రూ.200 కోట్లని, డబ్బుకు ఎలాంటి లోటు లేదంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శనివారం నాగ్‌పుర్‌లో అగ్రికోస్ వెల్ఫేర్ సొసైటీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఆలోచనలు రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు తప్ప.. జేబులు నింపుకొనేందుకు కాదన్నారు. 'నేను డబ్బు కోసం ఇలా చేస్తున్నానని మీరు అనుకుంటున్నారా?.. నిజాయతీతో ఎలా సంపాదించాలో నాకు తెలుసు. నాకూ ఓ కుటుంబం, ఇల్లు ఉంది. నేను సాధువును కాదు.. రాజకీయ నాయకుడిని. రైతుల శ్రేయస్సు కోసం మా ప్రయత్నాలు కొనసాగుతాయి' అని పేర్కొన్నారు. ఇ20 ఇంధనం పాత వాహనాల సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందా..? డ్రైవింగ్‌ను దెబ్బతీస్తుందా..? అంటూ గతంలో పలు పోస్టులు నెట్టింట్లో చక్కర్లు కొట్టాయి వాటిపై ఇప్పటికే కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ఆ భయాలన్నీ నిరాధారమైనవని పేర్కొంది. ఈ క్రమంలోనే ఇ20 పెట్రోల్ వాడకాన్ని సవాల్ చేస్తూ న్యాయవాది అక్షయ్ మల్హోత్రా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, న్యాయస్థానం దీన్ని కొట్టేసింది. ముడి చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని, వాహన ఉద్గారాలను తగ్గించడం ఇంధన భద్రత, పర్యావరణ సంరక్షణ వంటి లక్ష్యాలను చేరుకోవడానికి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకుందని పేర్కొంది.

## అస్సాంలో భూకంపం.. 5.8 తీవ్రతతో ప్రకంపనలు



**ఇంటర్నెట్ డెస్క్:** అస్సాంలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 5.8 తీవ్రతగా నమోదైంది. ఉదల్‌గిరి జిల్లాలోని ధెకియజులి ప్రాంతానికి 16 కి.మీ దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. 5.కి.మీ లోతులో ఇది సంభవించిందని పేర్కొంది. భూకంప తీవ్రతకు పలు ఇళ్లు స్వల్పంగా ఊగినట్టు సమాచారం. అయితే, ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అస్సాం అధికారులు వెల్లడించారు. మేఘాలయ, మణిపుర్, త్రిపుర రాష్ట్రాల ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలతో పాటు బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్, మయన్మార్, చైనాలోనూ భూ ప్రకంపనలు వచ్చినట్లు తెలిసింది. అస్సాంలోని ఇదే ప్రాంతంలో (సోనిత్‌పుర్‌లో) వారం క్రితం 3.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ప్రధాని మోదీ ప్రస్తుతం అస్సాం పర్యటనలోనే ఉన్న విషయం తెలిసిందే. అస్సాం మాజీ సీఎం, కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ 'ఎక్స్'లో స్పందించారు. రాష్ట్రంలో భారీ భూకంపం సంభవించిందని.. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నానని, ఇదే సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. భూకంప తీవ్రత అధికంగా ఉందని పేర్కొంటూ సోషల్ మీడియాలో స్థానికులు పోస్టులు పెడుతున్నారు. కాంగ్రెస్ నేత భూపెన్ కుమార్ బోరా కూడా తన నివాసంలో ఓ పూలకుండీ కదిలిపోతున్న వీడియోను పోస్టు చేశారు. దీని తర్వాత ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు, స్థానిక అధికారులు అప్రమత్తమయ్యారు.

## అర్ధ కుంభమేళా-2027.. పుణ్య స్నానాల తేదీలివే..



**హరిద్వార్ :** అఖిల భారత అఖాడా పరిషత్ హరిద్వార్ అర్ధ కుంభమేళా- 2027కు ప్రతిపాదిత తేదీలను ఆమోదించడంతో ఈ ఉత్సవానికి కౌంట్‌డౌన్ అధికారికంగా ప్రారంభమైంది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం త్వరలో అర్ధ కుంభ క్యాలెండర్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నప్పటికీ, వివిధ అఖాడాలకు చెందిన సాధువులు ఈ ఉత్సవం కోసం తరచూ సమావేశమవుతున్నారు. హరిద్వార్‌లో జరిగే అర్ధ కుంభమేళా- 2027కు సంబంధించిన మూడు ప్రధాన పుణ్య స్నానాల షెడ్యూల్ ను అఖాడా పరిషత్ ఖరారు చేసింది. 2027 మార్చి 6, మార్చి 8, ఏప్రిల్ 14 తేదీలలో ఈ షాహీ స్నానాలు జరగనున్నాయని తెలిపింది. ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే అర్ధ కుంభమేళా ప్రధానంగా హరిద్వార్, ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్)లలో జరుగుతుంటుంది.

## ర్యాలీలతో లండన్ ఉద్రిక్తం.. ఆందోళనకారులు, పోలీసుల మధ్య ఘర్షణలు



లండన్ నగరం శనివారం ఉద్రిక్తతలకు వేదికగా మారింది. వేలమంది నగర వీధుల్లోకి వచ్చి తమ నిరసనలను తెలియజేశారు. ఒకవైపు వలసదారులపై వ్యతిరేకతను వ్యక్తంచేస్తూ ఆందోళనలు జరుగగా.. మరోవైపు జాత్యహంకారాన్ని ఖండిస్తూ 'స్టాండప్ టు రేసిజమ్' అనే నినాదంతో మరో ర్యాలీ జరిగింది. ఈ రెండు ర్యాలీల నేపథ్యంలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు భారీఎత్తున మోహరించారు. అయినప్పటికీ ర్యాలీలు హింసాత్మకంగా మారడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తమైంది. లండన్ వీధుల్లో వలసదారుల వ్యతిరేక ర్యాలీలో వేలమంది పాల్గొన్నారు. వలసలవల్ల తమ దేశంలో ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నిరసనకారులు తమ డిమాండ్లను గట్టిగా వినిపించడానికి నినాదాలు చేస్తూ ప్లకార్డులు పట్టుకుని నగరంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ తీశారు. కానీ ఈ ర్యాలీలో కొంతమంది నిరసనకారులు హద్దులు దాటడంతో హింసాత్మకంగా మారింది. పోలీసులపై వాటర్ బాటిళ్లు, రాళ్లు రువ్వారు. దాంతో పోలీసులు 26 మందిని అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో నగరంలో మరో నిరసన ర్యాలీ కూడా జరిగింది. స్టాండ్ అప్ టు రేసిజమ్ అనే సంస్థ నాయకత్వంలో జాత్యహంకారానికి వ్యతిరేకంగా 5 వేల మంది ర్యాలీలో పాల్గొన్నారు. సమాజంలో సమానత్వం, ఐక్యతను ప్రోత్సహించాలని నిరసనకారులు కోరారు. వివిధ జాతులు, సంస్కృతుల ప్రజలు ఒకే దేశంలో సామరస్యంగా జీవించాలని పిలుపునిచ్చారు. శాంతియుతంగా తమ నిరసనను తెలియజేశారు. ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని, నినాదాలు చేస్తూ, జాత్యహంకార వివక్షను ఖండిస్తూ ముందుకు నడిచారు.

# బీసీలకు సీట్లు సాధన కోసం ఐక్య ఉద్యమాలు

-మొదటిపేజీ తరువాయి

వెల్లడిరచాయన్నారు. కేంద్రంలోని ఎన్డీఏలో ప్రధాన భాగస్వామ్యంగా ఉన్న చంద్రబాబు ప్రభుత్వం..ఒక వైపు తమ ప్రభుత్వం బీసీల ప్రభుత్వమంటూ జపం చేస్తూనే..మరోవైపు కులగణను చేపట్టడానికి ముందుకు రావడం లేదన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలను, సీఎంలను మనం చూసినప్పటికీ, ప్రస్తుత సీఎం చంద్రబాబు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలతో రాష్ట్రానికి, రిజర్వేషన్ వర్గాలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేసి, ప్రైవేట్‌కు ధారాదత్తం చేస్తే రిజర్వేషన్లు ఏవీ ఉండబోవనీ, అదే విధానాల్ని చంద్రబాబు అవలంభిస్తున్నారని ధ్వజమెత్తారు. విశాఖ ఉక్కు కర్మాగారం ద్వారా ఎంతో మంది ఎస్సీ,ఎస్టీ, బీసీలు ఉద్యోగాలు పొందారని, ఇప్పుడు దానిని ప్రైవేటీకరణ చేస్తే రిజర్వేషన్ వర్గాలు నష్టపోతారని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యులు, మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే మూడు రాష్ట్రాల్లో జనగణనలో కులగణనకు ముందుకు వచ్చాయనీ చెప్పారు. చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన కులగణన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. జనరల్ కేటగిరీలో 10శాతం చొప్పున ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇచ్చినప్పటికీ..అవి కొంతమందికే దరిచేరుతున్నాయని అన్నారు. ప్రతి పేదవారికీ సమాన అవకాశాలు దక్కాలంటే..బీసీల కులగణన జరగాల్సిందేనని, ఎస్సీ, ఎస్టీలకూ కులగణన చేపట్టాలని నొక్కిచెప్పారు.

బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కేశన శంకరరావు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా చట్టసభల్లో బీసీలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేలా ఎన్డీఏలో కీలకపాత్ర పోషిస్తున్న చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. ప్రముఖ వైద్యులు ఆలా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైద్య రంగలో యాజమాన్య కోటాలో రిజర్వేషన్ వర్గాలతో పాటు ఆసియాలోని పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రసంగిస్తూ రెండు దశాబ్ధాలుగా బీసీల అభ్యున్నతికి, సామాజిక, రాజకీయ న్యాయం, రాజ్యాంగబద్ధమైన హామీల సాధన కోసం పోరాటం కొనసాగుతోందన్నారు. రాబోయే రోజుల్లో ఒక్క స్థానిక సంస్థల్లోనే కాదు..అంతకుమించి చట్టసభల్లోను ఖచ్చితమైన న్యాయం బీసీ వర్గాలకు జరగాలనే నిబద్ధతతో ముందుకు పోవాలని అన్నారు.

విశాఖ కో%-%ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు జేవీ సత్యనారాయణమూర్తి ప్రసంగిస్తూ..అన్యాయం చేసిన వారి దగ్గరకే మనం వెళ్లి న్యాయం కోరుతున్నామని, సమాజంలో 2 లేదా 3 శాతం ఉన్నోళ్లే ఇంకా పెత్తనం చెలాయిస్తున్నారని, ఐక్య పోరాటాలతోనే కులగణన సాధించుకోగలుగుతామని వెల్లడిరచారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తులసీదాస్ ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా జనగణనకు ఉన్న శాస్త్రీయత, చట్టబద్ధత తరహాగా కులగణన ఉండాలని, ఆ దిశగా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన దృష్టి కల్పించాలన్నారు. సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశ్యం వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ జనగణనలో కులగణన జరిగేలా కేంద్రంలోని బీజేపీతో అంగాకుతున్న ఈ కూటమి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ విశ్వ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు హనుమంతరావు మాట్లాడుతూ ఉద్యోగుల పదోన్నతుల్లో బీసీలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. పీసీసీ ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ మాట్లాడుతూ బీసీలే తమ వెన్నెముకని చెప్పుకునే రెండు ప్రాంతీయ పార్టీలు...స్థానిక సంస్థల్లో వారి రిజిస్ట్రేషన్లు అమలు కాకుండా నీరుగారుస్తున్నారని మండిపడ్డారు. రజక సంఘం జాతీయ అధ్యక్షులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు, నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ బీసీల కులగణన చెప్పకుండా, అగ్రవర్గాలు, పెట్టుబడి వర్గాలకు కొమ్ము కాస్తూ, బీసీలను అణగద్రొక్కుతున్నారన్నారని మండిపడ్డారు. పద్మశాలి యూత్ అధ్యక్షులు మహేశ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు బీసీలే వెన్నెముక అని చెబుతూ..ఆ తర్వాత ఒకే టిష్యూ పేపర్లా చూస్తున్నారన్నారు. అఖిల్ భారత యాదవ సంఘం నాయకులు లాకా వెంగళరావు యాదవ్, బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్రాంతికుమార్ మాట్లాడుతూ ఏ ఉద్యమం చేయకుండానే వాళ్లకి ఓసీల కోసం 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజిస్ట్రేషన్లు నిబంధనలకు విరుద్ధంగా కేటాయించారనీ, బీసీలకు మాత్రం అన్యాయం జరుగుతోందన్నారు. బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూర్తి, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ, బీసీలలోని 72 ఉన్న చిన్న కులాలకు అవకాశాలు కల్పించాలని, వడ్డెరలకు రాజకీయ ప్రాధాన్యత లేదన్నారు. పి.దుర్గాభవానీ మాట్లాడుతూ ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పటికీ బీసీ వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నాయన్నారు. ఎన్టీఆర్ జిల్లా రామవరప్పాడు సర్పంచ్ శ్రీదేవి మాట్లాడుతూ ఓసీల చక్రం వ్యూహంలో అమాయక బీసీలు పెరిగిపోతున్నారని చెప్పారు. బీసీ సంఘం నాయకులు అంబటి రామకృష్ణ, బహుజన ఫ్రంట్ నాయకులు కొరివి వినయ్‌కుమార్ మాట్లాడుతూ, కులగణనతోనే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ముందుగా జనగణనలో కులగణన చేపట్టాలని, బీసీ కులాల జానాభా ప్రాతిపదికన తెలంగాణ మాదిరిగా స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలన్న తీర్మానాల్ని చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామాంజనేయులు ప్రతిపాదించగా.. రౌండ్‌టే బుల్ సమావేశం ఆమోదించింది.

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ స్వాగతం పలికారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, కార్యదర్శివర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్, జంగాల అజయ్‌కుమార్, కృష్ణా, గుంటూరు జిల్లాల పార్టీ కార్యదర్శులు నార్ల వెంకటేశ్వరరావు, కోటా మాల్యాద్రి, విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్‌జీ, ఏపీ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు విమల, పార్టీ, ప్రజా సంఘాల నేతలు ఏఐటీయూసీ నుంచి పి.జాన్సన్‌బాబు, ఏఐపీఎస్ఓ కన్వీనర్ మహంకాళి సుబ్బారావు, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి గోవిందరాజులు, ఏఐఎస్ ఎఫ్ నాయకులు సాయి, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుట్టి రాయప్ప తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పి.చంద్రానాయక్ ఆధ్వర్యంలో పిచ్చయ్య, అనిత సామాజిక గేయాలను ఆలపించారు.

# అమరావతిపై మద్దతుగా వైసీపీ

**అమరావతి :** మూడు రాజధానుల పేరుతో చేసిన రాజకీయం ఘోరమైన ఓటమిని తెచ్చిపెట్టడంతో వైసీపీ పునరాలోచనలో పడింది. ఓ వైపు అమరావతి నిర్మాణం శరవేగంగా సాగుతూండటం, నిధుల కొరత లేకపోవడంతో మరో మూడేళ్లలో అమరావతి పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రధానమైన ప్రభుత్వ భవనాలన్నీ పూర్తవుతాయి. మౌలిక సదుపాయాలు ఏర్పడతాయి. అదే సమయంలో పెద్ద ఎత్తున ప్రైవేటు పెట్టుబడులును తెచ్చేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. క్వాంటమ్ వ్యాలీ, యూనివర్సిటీలు సహా పెద్ద పెద్ద సంస్థలను ఆహ్వానిస్తున్నారు. ఈ పరిణామాలతో వైసీపీ వ్యూహం మార్చుకున్నట్లుగా కనిపిస్తోంది. రాష్ట్ర కో-ఆర్డినేటర్ మరియు మాజీ మంత్రి సజ్జల రామకృష్ణ రెడ్డి మంగళగిరిలో జరిగిన పార్టీ కార్యక్రమంలో మాట్లాడుతూ, "వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే, అమరావతి రాజధానిగా కొనసాగుతుంది. ముఖ్యమంత్రి జూ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లిలోనే నివసిస్తారు, విశాఖపట్నంకు వెళ్లరు" అని వ్యాఖ్యానించారు. గతంలో విశాఖపట్నంకు మారాలని ఆలోచించామని, కానీ అది సాధ్యం కాలేదన్నారు. మూడు రాజధానులను ప్రజలు వద్దన్నారని అందుకే తాము పునరాలోచిస్తున్నామన్నారు. "లక్షల కోట్ల అప్పులు చేసి అమరావతి కట్టడానికి మేము వ్యతిరేకమే. బెజవాడ-గుంటూరు మధ్య రాజధాని నిర్మిస్తే రెండు నగరాలు బాగా అభివృద్ధి చెందేవి" అని సజ్జల వ్యాఖ్యానించారు.

ప్రభుత్వం అమరావతి అభివృద్ధి పేరుతో చంద్రబాబు నాయుడు తన అనుచరులకు మాత్రమే ప్రయోజనం చేయాలని కుట్ర పన్నారు. మేము మళ్లీ రాజకీయంలోకి వస్తే, అమరావతి ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తాము, కానీ రాజధాని భావనను మార్చకుండా ప్రజల అభివృద్ధికి ఉపయోగపడేలా చేస్తామని చెప్పారు. కొండవీటి వాగులో అమరావతిని నిర్మిస్తున్నారని.. మునిగిపోయే చోట నిర్మిస్తున్నారన్నారు. అమరావతి ఒక్కటే రాజధాని కాదు .. గుంటూరు-విజయవాడ మధ్య ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాము .. అధికారంలోకి వస్తామని వ్యాఖ్యానించారు. రాజధాని అంశంపై వైసీపీలో గందరగోళం ఏర్పడినట్లుగా కనిపిస్తోంది. మూడు రాజధానులు వదిలేసి, అమరావతిని ఒప్పుకున్నట్టు కనిపించడంతో, పార్టీ కార్యకర్తలు తమ విధానం మారిందా అని వాకబు చేస్తున్నారు.వైసీపీ నేతలు అనుకున్నట్టుగా రెండోసారి అధికారం దక్కలేదు. కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి నిర్మాణంలో కదలిక వచ్చింది. జంగిల్ కటింగ్ పూర్తయింది. భవనాల నిర్మాణం మళ్లీ ప్రారంభమైంది. దీనికి తోడు కేంద్రంలో కూటమికి



విపరీతమైన ప్రాధాన్యం లభిస్తూ ఉండడంతో రాజధాని నిర్మాణానికి భారీగా నిధులు వస్తున్నాయి. ఈ నిధులతో అద్భుతమైన భవనాలు నిర్మించడానికి కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం అమరావతి నిర్మాణంలో పెడుతున్న భారీ ఖర్చును వైసీపీ నేతలు తప్పుపడుతున్నారు. ముఖ్యంగా వైసీపీలో కీలకంగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి కూటమి ప్రభుత్వ వ్యవహారాన్ని ఎండగడుతున్నారు.అమరావతి లో ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే సరిపోతుంది. అంతేగాని కోట్లకు కోట్లు పునాదుల్లోనే ఖర్చు చేస్తే ఉపయోగం ఉండదు. దీనివల్ల రాజధాని నిర్మాణం బారమవుతుంది. అమరావతి పూర్తిస్థాయిలో నిర్మాణం కావాలంటే 20 సంవత్సరాల వరకు పడుతుంది. అప్పటివరకు ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులు మొత్తం దీనికి ఖర్చు చేస్తామంటే ఎలా? అమరావతి నిర్మాణాన్ని పూర్తిచేస్తే సహకరిస్తాం. నిర్మాణ విషయంలో ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే వ్యతిరేకిస్తాం. అప్పుడు రాజధాని నిర్మాణాల్లో పునరేకీకరణ అంశాన్ని పరిశీలిస్తాం. ఒకవేళ మేము అధికారంలోకి వస్తే అమరావతి కేంద్రంగానే పరిపాలన సాగిస్తాం. మూడు రాజధానుల అంశాన్ని పరిశీలనలోకి తీసుకోబోమని" సజ్జల పేర్కొన్నారు.సజ్జల చేస్తున్న వ్యాఖ్యలు ఏపీ రాజకీయాలలో మంటలు పుట్టించాయి.. టిడిపి నేతలు సజ్జల వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు."అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అన్నారు. విశాఖపట్నం కేంద్రంగా పరిపాలన సాగిస్తామన్నారు. అమరావతిని పడుకోబెట్టారు. మిగతా ప్రాంతాలలో పెద్దగా భవనాలు నిర్మించలేదు. ప్రభుత్వపరంగా కార్యక్రమాలను వేగవంతం చేయలేదు. చివరికి ఇప్పుడేమో అమరావతి కేంద్రంగానే పరిపాలన సాగిస్తాం అని చెబుతున్నారు. మూడు రాజధానుల విషయంలో వెనక్కి తగ్గారు. అప్పట్లో విపరీతంగా ఖర్చు పెట్టారు. వైసిపి నిర్లక్ష్యం వల్ల అమరావతి ప్రాంతంలో జంగిల్ విపరీతంగా పెరిగింది. దానిని నిర్మూలించడానికి చాలావరకు ఖర్చు పెట్టాల్సి వచ్చింది. ఒకవేళ నాటి ప్రభుత్వం గనుక పకడ్బందీగా వ్యవహరించి ఉంటే ఇక్కడదాకా వచ్చి ఉండేది కాదు కదా అని" టిడిపి నేతలు అంటున్నారు. మొత్తానికి వైసీపీ నేతలకు జ్ఞానోదయం అయ్యిందని చెబుతున్నారు. అయితే పార్టీ నేతలు అమరావతి రైతుల్ని మభ్యపుచ్చడానికి ఇలాంటి మాటలు చెబుతున్నారని .. గతంలోనూ జగన్ తాను అమరావతిలోనే ఉంటానని చెప్పారని అంటున్నారు. వైసీపీ గతంలో అమరావతినే రాజధానిగా ఉంటుందని చెప్పి ఎన్నికల్లో గెలిచిన తర్వాత మూడు రాజధానులు అనడం వల్ల ప్రజలు నమ్మకం కోల్పోయారు. మరోసారి అదే మాట చెప్పినా నమ్మరని టీడీపీ నేతలంటున్నారు.

# వార్నింగ్ లతో సరా...

**గుంటూరు :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ దూకుడు పెంచారు. జనంలోకి వెళ్లడమే కాకుండా ప్రభుత్వ నిర్ణయాలు అమలు కాకుండా వార్నింగ్ ల మీద వార్నింగ్ లు ఇస్తున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటు పరం చేయడాన్ని జగన్ తప్పుపడుతున్నారు. తమ హయాంలో జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడానికి అవసరమైన భవనాలను నిర్మించామని, మౌలిక వసతులు కూడా అనేక కళాశాలల్లో కల్పించామని, కొన్ని చోట్ల మెడికల్ కళాశాలలో తరగతులు కూడా ప్రారంభమయ్యాయని జగన్ చెప్పుకొచ్చారు. ఇప్పుడు ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటు పరం చేయడానికి చంద్రబాబు నాయుడు పెద్ద స్కామ్ కు తెరలేపారని ఆరోపించారు. తన సొంత మనుషులకు మెడికల్ కళాశాలలను కట్టబెట్టడానికే ఈ నిర్ణయం తీసుకున్నారని దీని వెనక పెద్ద మొత్తంలో ముడుపులు చేతులు మారే అవకాశముందని ఆరోపించారు. అదే సమయంలో చంద్రబాబు నాయుడు కూడా అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేయడం అంటే కేవలం భూములను కేటాయించడమే కాదని, అందుకు అవసరమైన అన్ని రకాలుగా వసతులతో పాటు ప్యాకల్టీని, అవసరమైన సామగ్రిని సిద్ధం చేయాల్సిన గత ప్రభుత్వం మొండి గోడలను వదిలేసిందన్నారు.

ఇంత భారీ సంఖ్యలో మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసి, వాటిని నిర్వహించడం ప్రభుత్వానికి భారంగా మారుతుందని కూటమి నేతలు చెబతున్నారు. అందుకే పీపీపీ మోడల్ లో ప్రయివేటు వారికి అప్పగిస్తే తప్పేమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రతి మెడికల్ కళాశాలలో యాభై శాతం సీట్లు కన్వీనర్ కోటా కింద ఉంటాయని, పేద విద్యార్థులకు ఇది ఉపయోగమేనని వారు వాదిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించేకంటే ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో నాణ్యమైన వైద్య విద్య అందుతుందని అంటున్నారు.అధికారంలోకి వస్తే అయితే జగన్ మాత్రం తాము తిరిగి అధికారంలోకి వస్తే తిరిగి ప్రభుత్వ పరం చేసుకుంటామని హెచ్చరించారు. ఎవరూ టెండర్లలో పాల్గొనవద్దని కూడా ఆయన పరోక్షంగా చెప్పారు. ఒకవేళ మెడికల్ కళాశాలను ఇప్పుడు తీసుకున్నా మూడేళ్ల తర్వాత తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారి నుంచి ఖచ్చితంగా తీసుకుంటామని చెబుతున్నారు. అంటే ఒకరకంగా ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూనే అందుకు ముందుకు వచ్చే వ్యక్తులపై కూడా బెదిరింపులకు దిగుతున్నట్లు కనిపిస్తుందని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని, బెదిరిస్తే ఎవరూ భయపడే వారు లేరని అంటున్నారు. ఇదే సమయంలో ఖచ్చితంగా పబ్లిక్, ప్రయివేట్ పార్ట్ నర్ షిప్ పద్ధతిలో వైద్య కళాశాలలను నిర్వహిస్తామని కూటమి సర్కార్ చెబుతుంది. మొత్తం మీద ఏపీలో మెడికల్ వార్ మొదలయిందనే అనుకోవాలి. జగన్ కూడా స్వయంగా ఆందోళనల్లోకి దిగుతామని హెచ్చరించి

## గెట్ రెడీ.. బీ అలర్ట్..

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే పలుమార్లు క్లాస్‌లు పీకారు. ఇప్పుడు.. మరోసారి అలర్ట్ అయ్యారు. దీనిలో భాగంగానే.. ఎలాంటి క్యాబినెట్ సమావేశం లేకుండానే.. అంతకుమించి అనే రేంజ్‌లో భేటీ నిర్వహించారు. అందుబాటులో ఉన్న మంత్రులతో వివిధ అంశాలపై మంత్రాంగం చేశారు. డయేరియా, మెడికల్ కాలేజీల ఇష్యూ, స్టీల్ ప్లాంట్, యూరియా లాంటి అంశాలపై చర్చించారు. వీటికి సంబంధించి మంత్రులతోపాటు అధికారులకు కూడా దిశానిర్దేశం చేశారు. వైసీపీ వ్యూహాలను ఎలా ఎదుర్కోవాలో.. ఎలాంటి ఇన్‌పుట్స్ చేతిలో ఉండాలో మంత్రులకు, అధికారులకు సూచించారు. ఓవరాల్‌గా వైసీపీ విమర్శల విషయంలో ఎక్కడా తగ్గొద్దనే సంకేతాలిచ్చారు సీఎం చంద్రబాబు.

పౌరసేవలు, పథకాల అమలుపై జవాబుదారీతనం ఉండేలా కాన్ఫరెన్స్

మరోవైపు%ూ% రేపు, ఎల్లుండి జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్‌పైనా మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు సీఎం చంద్రబాబు. ఈ సారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ విభిన్నంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పౌరసేవలు, పథకాల అమలుపై జిల్లాల వారీగా జవాబుదారీతనం ఉండేలా ఈ కాన్ఫరెన్స్ ఉంటుందన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు మెరుగైన పాలన అందించే అంశంపై అధ్యయనం చేస్తూ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా.. ప్రభుత్వం అందిస్తున్న పౌరసేవలతో పాటు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు సంతృప్తి చెందడం చాలా ముఖ్యమన్నారు సీఎం చంద్రబాబు. దీనికి అనుగుణంగానే.. మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పనిచేయాలని ఆదేశించారు. బదిలీలపైనా స్పందించిన చంద్రబాబు.. సరైన వ్యక్తి, సరైన చోట ఉండాలన్న లక్ష్యంతోనే కలెక్టర్లు, ఎస్పీలను ట్రాన్స్‌ఫర్ చేశామని చెప్పారు. మొత్తంగా.. అందుబాటులో ఉన్న మంత్రులు, అధికారులతో కేబినెట్‌ను మించి సమావేశం నిర్వహించి ఒక్కసారిగా హీట్ పెంచారు సీఎం చంద్రబాబు..

## తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్ నిర్మాణం

-మొదటిపేజీ తరువాయి

ఎకరాల విస్తీర్ణంలో నిర్మించ తలపెట్టిన ఈ బస్ స్టేషన్ కనీసం లక్ష మంది నిత్యం రాకపోకలు సాగించేందుకు వీలుగా నిర్మాణం చేయాలన్నారు. భవిష్యత్‌లో అన్నీ ఎలక్ట్రికల్ బస్సులే నడపనున్న నేపథ్యంలో ప్రతీ బస్సుకు చార్జింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. దీనికి సంబంధించి మొత్తం 5 మోడల్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. వాటిని మరింత అభివద్ధి చేయాలన్నారు. దీనికోసం స్టేక్ హోల్డర్లతో సమావేశం నిర్వహించాలన్నారు. అలాగే రాష్ట్రంలో అన్ని బస్ స్టేషన్లు ఆధునీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజారెడ్డి.. వర్సెస్ జగన్

**కడప :** రాజకీయ పార్టీల్లో లెగసీ కంటిన్యూ చేయడానికి అన్నా చెల్లెళ్లు పోటీ పడుతున్నారు. ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి రాజకీయ వారసత్వంపై కుటుంబాల్లోనే విభేదాలు తలెత్తాయి. అయితే తండ్రి నుంచి సంక్రమించిన రాజకీయాలకు వారసుడెవరు? అనేది నిర్ణయించేది నేతలు కాదు.. ఆ కుటుంబం కాదన్నది మర్చిపోతున్నారు. వారసుడు తామేనంటూ ప్రకటనలు చేస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ లోనూ కల్వకుంట్ల కవిత, కేటీఆర్ ల మధ్య విభేదాలు తలెత్తాయి. కేవలం రాజకీయ ఆధిపత్యం కోసమే ఈ కీచులాటలని చెప్పకతప్పదు. ఆంధ్రప్రదేశ్ లోనూ ఎప్పటి నుంచో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసత్వంపై యుద్ధమే జరుగుతుంది. వైఎస్ షర్మిల, వైఎస్ జగన్ ల మధ్య వార్ నడుస్తుంది. తాజాగా వైఎస్ రాజారెడ్డి వైఎస్ వారసుడంటూ షర్మిల చేసిన వ్యాఖ్యలతో మరోసారి రాజకీయ వారసత్వంపై రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చ జరుగుతుంది. సాధారణంగా తండ్రి మరణించిన వెంటనే రాజకీయ వారసత్వం కోసం కొందరు పోటీ పడతారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ కూడా ఇందిరా గాంధీ మృతి తర్వాత రాజీవ్ గాంధీ, రాజీవ్ గాంధీ మరణం తర్వాత రాహుల్ గాంధీ వారసులుగా నిలిచారు. మేనకా గాంధీ వారసత్వంపై విభేదించారు. మేనకాగాంధీ తన వారసుడిగా వరుణ్ గాంధీని రంగంలోకి దించారు. అయితే చివరకు రాజకీయ వారసత్వం సోనియాగాంధీ ఇంటికి చేరుకుంది. మేనకా గాంధీ బీజేలో చేరిపోయారు. ఇక ప్రియాంక ఉన్నప్పటికీ ఆమె వారసత్వం జోలికి పోలేదు. అన్న రాహుల్ గాంధీ మాత్రమే వారసత్వం చేపట్టాలని చెబుతుంది. తమిళనాడులో కరుణానిధి మరణం తర్వాత స్టాలిన్, ఆళగిరి మధ్య వారసత్వ పోరు ప్రారంభమయినా పార్టీతో పాటు అధికారం కూడా స్టాలిన్ చేతుల్లోకి వచ్చింది. ఆళగిరి కనిపించడం లేదు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణించిన తర్వాత వైఎస్ జగన్ సొంత పార్టీ పెట్టుకున్నారు. ఆయనను జనం ఆదించారు. 2019 ఎన్నికల్లో అధికారాన్ని కట్టబెట్టారు. అయితే ఇప్పుడు వైఎస్ వారసుడు వైఎస్ రాజారెడ్డి అంటూ తన కుమారుడిని రంగంలోకి దించారు. అయితే రాజారెడ్డి ఇంటిపేరు వైఎస్ కాదంటూ వైసీపీ సోషల్ మీడియాలో పెద్దయెత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. తన భర్త ఇంటి పేరు కుమారుడికే వస్తున్నా వైఎస్ ట్యాగ్ లైన్ వదలడానికి షర్మిల ఇష్టపడటం లేదు. తన కుమారుడికి రాజారెడ్డి అని వైఎస్ నామకరణం చేశారంటూ గుర్తు చేస్తున్నారు. అయితే రాజారెడ్డిని గుర్తించాల్సింది వైఎస్ కుటుంబ సభ్యులు కాదు.. షర్మిల అభిమానులు కాదు.. వైసీపీ వీరాభిమానులు కూడా కాదు. రాజారెడ్డి రాజకీయ ప్రవేశం చేసి వస్తే ఆయనను నేతగా గుర్తించాల్సింది ప్రజలు మాత్రమేనన్న విషయం మరిచిపోయి వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ బహిరంగంగానే వినిపిస్తున్నాయి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికున్నంత కాలం కాంగ్రెస్ లోనే ఉన్నారు. పదవి ఉన్నా లేకున్నా ఆయన పార్టీని వీడలేదు. చివరకు రెండుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు. కానీ వైఎస్ జగన్ సొంత పార్టీ పెట్టుకున్న తర్వాత కాంగ్రెస్ ఓటు బ్యాంకు మొత్తం వైసీపీకి షిఫ్ట్ అయింది. అంటే వైఎస్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఎక్కువ మంది వైఎస్ వారసుడిగా నాడు జగన్ ను గుర్తించారు. ఇప్పుడు కూడా రాజారెడ్డి రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ వారసుడిగా షర్మిల ప్రకటించుకుంటే చాలదు. రేపు రాజారెడ్డి జనంలోకి వచ్చినప్పుడు ఆయనకు కనిపించే ఆదరణ, ఆయన సాధించే గెలుపులు వంటివి మాత్రమే వైఎస్ వారసుడు ఎవరన్నది తేల్చనున్నాయి. రాజారెడ్డి ఇంకా రాజకీయాల్లోకి రాకముందే ఆయన చుట్టూ వారసత్వంపై చర్చ జరుగుతుండటం విచిత్రమనే అనుకోవాలి. వైఎస్ షర్మిల కూడా తాను గత ఐదేళ్ల నుంచి సాధించింది రాజకీయాల్లో ఏమీ లేదని, రాజారెడ్డిని కూడా ఈ మురికి కూపంలోకి ఎందుకు తెస్తున్నారంటూ సోషల్ మీడియాలో వైఎస్ అభిమానులు కామెంట్ చేస్తున్నారు.

## బెజవాడలో డయేరియా...

**విజయవాడ :**విజయవాడలోని న్యూ రాజరాజేశ్వరి పేటలో డయేరియా బాధితులు కోలుకుంటున్నారు. ఇప్పటివరకు మొత్తం 115 కేసులు నమోదైనాయి. వీరిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నవారు 61 మంది. చికిత్స తీసుకొని మరో 54 మంది డిశ్చార్జ్ అయినారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అక్కడ మెడికల్ క్యాంప్ కొనసాగుతుంది. డయేరియా కారణంగా స్థానికులు కాచి చల్లార్చిన నీరే తాగాలని వైద్యాధికారులు హెచ్చరికలు జారీ చేశారు. బాధితులకు మెడికల్ టెస్ట్‌లు కొనసాగుతున్నాయి.ఇక్కడి డయేరియా కేసుల పరిస్థితి నిలకడగా ఉన్నప్పటికీ ఓవైపు బాధితులు కోలుకుని ఇంటికి వెళ్తుంటే మరోవైపు కొత్త కేసులు నమోదవుతున్నాయి. న్యూ రాజరాజేశ్వరి పేట వైద్య శిబిరంలో ఈ రోజు కొత్తగా మరో 5 గురు అడ్మిట్ అయ్యారు. దీంతో 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేటలో సచివాలయాల వారీగా బృందాలు ఇంటింటి సర్వే చేస్తున్నాయి. ఎంపీడీవో స్థాయి అధికారి పర్యవేక్షణలో బృందాలుగా ఏర్పడి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. జ్వర పీడితులు, వాంతులు, విరేచనాలతో ఎవరైనా బాధపడుతున్నారా? అనే సమాచారాన్ని సేకరించే పనిలో అధికార గణం పని చేస్తుంది.పాత రాజరాజేశ్వరి పేటలో పెరుగుతున్న డయేరియా కేసులు.. ఇప్పటివరకు 100 దాటిన డయేరియా బాధితుల సంఖ్య. నిన్న రాత్రి మెడికల్ క్యాంప్‌లో 30 మంది చికిత్స కోసం వచ్చారు. మరికొందరు బాధితులు వైద్యానికి ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్తున్నారు. ఇప్పటికే పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరా నిలిపివేసిన అధికారిక యంత్రాంగం.విజయవాడలోని న్యూరాజరాజేశ్వరిపేటలో ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రభుత్వ పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. మంచినీటి పైపులైన్, అండర్ గ్రౌండ్ నీటి నమూనాలను పరీక్షకు పంపించామన్నారు. మరోవైపు ల్యాబ్ రిపోర్ట్ నెగెటివ్ రావడంతో మంచినీటి సరఫరా కూడా నిలిపివేశామన్నారు. ఇప్పటి వరకు డయేరియాతో ఎవరూ చనిపోలేదని, వదంతులు నమ్మొద్దని మంత్రి సత్యకుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సంపాదకీయం

## డాలర్‌కు ప్రత్యామ్నాయం సాధ్యమా!

డీడాలర్‌రైజేషన్ అంటే ప్రపంచ దేశాలు అంతర్జాతీయ వాణిజ్యం, ఆర్థికం, కరెన్సీ నిల్వలలో అమెరికా డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకుని, బదులుగా ప్రత్యామ్నాయ కరెన్సీలను ఉపయోగించాలని లక్ష్యంగా పెట్టుకునే ప్రక్రియ. ఇది దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక కార్యకలాపాలకు వర్తిస్తుంది. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో అనేక దేశాలు వివిధ కారణాల వల్ల డీడాలర్‌రైజేషన్‌ను అనుసరిస్తున్నాయి. వాస్తవానికి, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత బ్రెట్టన్ వుడ్స్ ఒప్పందం ద్వారా చారిత్రక, ఆర్థిక నిర్మాణాత్మక అంశాల కారణంగా అంతర్జాతీయ వాణిజ్యానికి వినిమయ మాధ్యమంగా డాలర్‌ను నిర్ణయించారు. అమెరికాఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్దది, అత్యంత స్థిరమైనది. దాని ఆర్థిక మార్కెట్లు ముఖ్యంగా ట్రెజరీ బాండ్లు సులభంగా కరెన్సీలోకి మార్చుకోవచ్చు. అందుకే ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులచే విశ్వసించబడతాయి. చమురుతో సహా చాలా అంతర్జాతీయ వస్తువులు డాలర్లలో ధర నిర్ణయించబడి, వాణిజ్యంలో దాని వినియోగాన్ని బలోపేతం చేస్తున్నాయి. దీనికి తోడు, అమెరికా సంస్థలపై బలమైన నమ్మకం, చట్టపరమైన రక్షణలు, ప్రధానంగా డాలర్లలో పనిచేసే ాజె×ఖీ(ాశీఎఱవీఎ టశీతీ ఔశీతీశ్రీ‌ఎఱఱఎవ ×త్‌వతీఎుఱఎ ఖీఱఱుఎఎఱుశ్రీ ఎవశ్రీవఎశీఎ ఎబఱఱఎఱఫ్‌ఱశీఱం%) వంటి వ్యవస్థల ప్రపంచ వినియోగం నుండి డాలర్ ప్రయోజనం పొందుతున్నది. ఇటీవల, అమెరికా ఆర్థిక ఆధిపత్యం అనేక దేశాల ఆర్థిక సార్వభౌమాధికారం, భౌగోళిక, రాజకీయలపై పెరుగుతున్న కారణంగా డీడాలర్‌రైజేషన్‌ను అనుసరిస్తున్నాయి. అమెరికా ఆంక్షలకు డాలర్ ఆధారిత వ్యవస్థ ఒక ప్రధాన చోదకశక్తి. అందుకే రష్యా, చైనా, ఇరాన్ వంటి దేశాలు ఆర్థిక పరిమితులను నివారించడానికి డాలర్ ప్రత్యామ్నాయాలను వెతకడానికి ప్రేరేపించింది. 2025లో, అమెరికా తన సుంకాల విధానాన్ని గణనీయంగా విస్తరించింది. ప్రపంచవ్యాప్తంగా డజన్ల కొద్దీ వాణిజ్య భాగస్వాములను లక్ష్యంగా చేసుకుంది. అందులో భారతదేశం, బ్రెజిల్ ఇప్పుడు 50% సుంకాలను ఎదుర్కొంటున్నాయి. ఈ రెండింటికి మించి, కొత్త సుంకాలను పొందుతున్న ఇతర దేశాలలో సిరియా (41%), లావోస్ (40%), మయన్మార్ (40%), తరువాత స్విట్జర్లాండ్ (39%), ఇరాక్ (35%), సెర్బియా (35%) ఉన్నాయి. బంగ్లాదేశ్, కంబోడియా, శ్రీలంక, తైవాన్, వియత్నాం వంటి ఆసియాలోని అనేక దేశాలు 19- 20% మధ్య సుంకాలను ఎదుర్కొంటున్నాయి. దక్షిణాఫ్రికా, లిబియా, బోస్నియా%డ% హెర్జెగోవినా దేశాలు 30%- 35% వరకు సుంకాలకు లోబడి ఉన్నాయి. ఇది అమెరికా వాణిజ్య చర్యల విస్తృత భౌగోళిక, ఆర్థిక పరిధిని ప్రతిబింబిస్తున్నది. డీడాలర్‌రైజేషన్‌కు ఇతర కారణాలు ఏమిటంటే, అనేక దేశాలు అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని, ద్రవ్యోల్బణం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు పెంపుదల లేదా కరెన్సీ షాక్‌ల వంటి డాలర్ సంబంధిత అస్థిరతల నుండి తమను తాము రక్షించుకోవాలని ఆలోచిస్తున్నాయి. గ్లోబల్ ఫైనాన్స్‌లో బహుళ ప్రామాణిక కరెన్సీకి కూడా ఒత్తిడి పెరుగుతున్నది. ఇక్కడ బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు స్థానిక కరెన్సీల వినియోగాన్ని లేదా చైనా క్రాస్-బోర్డర్ ఇంటర్‌బ్యాంక్ చెల్లింపు వ్యవస్థ వంటి ప్రత్యామ్నాయ వ్యవస్థలను ప్రోత్సహిస్తున్నాయి. డాలర్ నుండి వైవిధ్యభరితంగా మారడం ద్వారా, ఈ దేశాలు వాణిజ్యం, ద్రవ్యవిధానం, అంతర్జాతీయ చెల్లింపులపై ఎక్కువ నియంత్రణను పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. దీనిలో భాగంగా, అనేక దేశాలు అమెరికా డాలర్‌కు బదులుగా వారి స్వంత కరెన్సీలను ఉపయోగించి వాణిజ్యాన్ని ఎక్కువగా నిర్వహిస్తున్నాయి. ముఖ్యంగా సన్నిహిత రాజకీయ, ఆర్థిక సంబంధాలు ఉన్న దేశాలలో లేదా అమెరికా ఆంక్షలను దాటవేయడానికి ప్రయత్నిస్తున్న దేశాలలో ఈ ధోరణి పెరుగుతోంది. చైనా, రష్యా డాలర్ ఆధారిత లావాదేవీలను పక్కదారి పట్టించడానికి వారి స్వంత కరెన్సీలలో (చైనీస్ యువాన్, రష్యన్ రూబుల్) వాణిజ్యాన్ని గణనీయంగా విస్తరించాయి. భారతదేశం, రష్యాలు చమురు దిగుమతులు సహా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రూపాయలు -, రూబుల్‌లలో పరిష్కరించుకుం టున్నారు. టర్కీ, రష్యా, ఇరాన్ కూడా డాలర్ ఆంక్షలను నివారించడానికి స్థానిక కరెన్సీ వాణిజ్య ఒప్పందాలలో పాల్గొంటున్నాయి. ఇతర ద్వైపాక్షిక స్థానిక కరెన్సీ వాణిజ్య ఒప్పందాలు బ్రెజిల్, చైనా, అర్జెంటీనా కొన్ని వాణిజ్య ఒప్పందాలను బ్రెజిలియన్ రియల్ లేదా యువాన్‌లో పరిష్కరించుకుంటున్నాయి. దక్షిణాఫ్రికా, నైజీరియా వంటి కొన్ని ఆఫ్రికన్ దేశాలు ప్రాంతీయ బ్లాక్‌లలో స్థానిక కరెన్సీ వాణిజ్య ఏర్పాట్లను అన్వేషిస్తున్నాయి. సౌదీ అరేబియా, చైనా డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించడానికి యువాన్ ఆధారిత చమురు వాణిజ్యం గురించి చర్చలు జరుపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొన్ని వాణిజ్య కూటములు (బ్రిక్ బ్లాక్‌లు) ప్రత్యామ్నాయ కరెన్సీల గురించి ఆలోచిస్తున్నాయి. బ్రిక్స్ బ్రిక్ బ్లాక్ (బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా, దక్షిణాఫ్రికా, విస్తరిస్తున్న సభ్యులు) డాలర్‌ను దాటవేయడానికి ఇంట్రా-బ్లాక్ వాణిజ్యంకోసం ఒక సాధారణ లేదా పూల్ కరెన్సీ గురించి చురుకుగా చర్చిస్తోంది. యూరోపియన్ యూనియన్ (ఇయు) యూరో కరెన్సీ డాలర్‌కు సహజ ప్రత్యామ్నాయం. ఇది ఇప్పటికే ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక రంగంలో విస్తృతంగా ఉపయోగించబడుతోంది. డాలర్ ఆధారిత ఆంక్షలకు గురికావడాన్ని తగ్గించడానికి ప్రపంచ ఇంధన మార్కెట్లు, ఆర్థిక లావాదేవీలలో యూరో పాత్రను విస్తరించడానికి యూరోపియన్ యూనియన్ ఒత్తిడి చేస్తోంది. ఆగ్నేయాసియా దేశాల సంఘం దేశాలు ప్రాంతీయ వాణిజ్యాన్ని పెంచడానికి, కరెన్సీ ప్రమాదాన్ని తగ్గించడానికి స్థానిక కరెన్సీ పరిష్కార విధానాలను ప్రోత్సహిస్తున్నాయి. ాూజాూవీ వాణిజ్యంలో చైనీస్ యువాన్, ఇతర ప్రాంతీయ కరెన్సీల వినియోగాన్ని పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా ఆఫ్రికన్ దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడానికి, విదేశీ కరెన్సీలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి స్థానిక ఆఫ్రికన్ కరెన్సీలలో వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి మార్గాలను అన్వేషిస్తోంది. లాటిన్ అమెరికన్ బ్లాక్స్ మెర్కోసూర్ (ఉదా.బ్రెజిల్, అర్జెంటీనా) ద్వైపాక్షిక వాణిజ్యంకోసం బ్రెజిలియన్ రియల్, అర్జెంటీనా పెసో, చైనీస్ యువాన్‌లను ఎక్కువగా ఉపయోగిస్తున్నా యి. (బొలివేరియన్ అలయన్స్) దేశాలు డాలర్‌కు ప్రత్యామ్నాయాలపై దృష్టి సారిస్తున్నాయి. బ్రిక్స్ దేశాలు సమీప భవిష్యత్తులో ఒక సాధారణ కరెన్సీని ప్రవేశపెడితే, అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్), గోల్డ్‌మన్ సాచ్స్ వంటి ప్రముఖ ఆర్థిక సంస్థలు ప్రపంచ విదేశీ మారక నిల్వలలో అమెరికా డాలర్ వాటా వచ్చే దశాబ్దంలో 10- 20% తగ్గవచ్చని అంచనా వేస్తున్నాయి. అంటే దాదాపు 58% నుండి 38- 48% మధ్యకు తగ్గే అవకాశం ఉంది. అయినప్పటికీ డాలర్ దాని ద్రవ్యత, సంస్థాగత విశ్వాసం, ప్రపంచ ఆర్థికంలో పాత్ర కారణంగా ప్రపంచ ఆధిపత్య కరెన్సీగా ఉంటుందని భావిస్తున్నారు. డాలర్ పతనం కాకుండా క్రమంగా క్షయం మాత్రమే ఉంటుంది. ఇది డాలర్‌ను పూర్తిగా భర్తీ చేయడం కంటే బహుళ ప్రామాణిక కరెన్సీ వ్యవస్థ వైపు అడుగులు వేయడాన్ని తెలియజేస్తున్నది. 2024- 25 ఆర్థిక సంవత్సరం నాటికి, భారతదేశం - అమెరికా బలమైన ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాన్ని కొనసాగించాయి. మొత్తం వాణిజ్యం విలువ 131.84 బిలియన్ డాలర్లు. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 86.51 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది గత సంవత్సరం కంటే 11.6% పెరుగుదలను సూచిస్తున్నది. అయితే అమెరికా నుండి దిగుమతులు 7.44% పెరిగి 45.33 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. దీని ఫలితంగా భారతదేశానికి 41.18 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులు లభించింది. ఇది ఆర్థిక సంబంధాల బలాన్ని నొక్కి చెబుతున్నది. భవిష్యత్తులో, వివిధ రంగాలలో సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో రెండు దేశాలు 2030 నాటికి తమ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు రెట్టింపు చేయాలనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయి. అయితే, ఆగస్టు 2025 లో భారత ఎగుమతులపై అమెరికా 50% సుంకం విధించడం వంటి ఇటీవలి పరిణామాలు దీనిని ప్రభావితం చేసే అవకాశం ఉంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ఒకటిగా తన స్థానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా అమెరికా డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీల వైపు పూర్వాత్మక, చురుకైన పాత్ర పోషించాలి. బ్రిక్స్ వ్యవస్థాపక సభ్యురాలిగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ప్రభావవంతమైన ఆర్థిక వ్యవస్థగా, భారతదేశం ద్వైపాక్షిక, బహు పాక్షిక వాణిజ్య ఒప్పందాలలో ముఖ్యంగా తోటి బ్రిక్స్ దేశాలు, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలోని కీలక భాగస్వాములతో భారత రూపాయిని ఉపయోగించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఆర్థిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, కరెన్సీ స్వాప్ ఏర్పాట్లను ప్రోత్సహించడం, వ్యాపారాలను రూపాయిలలో ఇన్వాయిస్ చేయడానికి ప్రోత్సహించడం ద్వారా, భారతదేశం తన కరెన్సీపై నమ్మకాన్ని పెంచుకోవడంలో సహాయపడుతుంది.

# కిర్క్ హత్యలో కార్ల్ మార్క్స్ ప్రమేయం




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మానసపుత్రుడైన చార్లీ కిర్క్ దారుణ హత్యకు గురయ్యాడు. ఉథా వ్యాలీ యూనివర్శిటీలో సెప్టెంబరు 11న నిర్వహించిన 'ద అమెరికన్ కమ్‌బ్యాక్ టూర్' కార్యక్రమంలో ప్రసంగిస్తుండగా కిర్క్‌ను కాలేజ్ విద్యార్థి ఒకడు తుపాకీతో కాల్చి చంపేశాడు. కిర్క్ 32 ఏళ్ల యువకుడు. అయితే ఛాందసుడు. కొంతమంది యువకులు పుట్టుకతో వృద్ధులు అనే బాపతు! అమెరికా కళాశాలల్లో అల్లరిమూకలు కాల్పులు జరిపిన వార్తలు తరచూ వింటుంటాం. ఇది అలాంటి హత్య కాదు. అమెరికన్లేగాక ఈ వార్త తెలిసిన వారంతా దీన్ని ఒకానొక హత్యా సంఘటనగా తేలిగ్గా తీసిపడేయడం లేదు. దాన్నొక భిన్న సైద్ధాంతిక శిబిరాల ఘర్షణగా చూస్తున్నారు. వివిధ దేశాలపై, వివిధ సమూహాలపై ట్రంప్ అనుసరిస్తున్న కక్షసాధింపు విధానాల మీద జరుగుతోన్న ప్రతిచర్యలకు ఇదొక మచ్చుతునక అంటున్నారు. ఇది ఇంతటితో ఆగదని కూడ కొందరు అంటున్నారు. చార్లీ కిర్క్ మీద కాల్పులు జరిపిన విద్యార్ధిని పోలీసులు గుర్తించారు, అరెస్టు చేశారు. అతని పేరు టేలర్ రాబిన్‌సన్. 22 ఏళ్ల యువకుడు. హంతకుణ్ని చూసి ఉథా గవర్నర్ స్పెన్సర్ కాక్స్ షాక్‌కు గురయ్యాడు. రాబిన్‌సన్ కుటుంబంతో అతనికి సన్నిహిత సంబంధాలున్నాయి. మంచి కుటుంబంలో మంచి అబ్బాయిలు కానీ ఇంతలో ఇలా ఎలా రాడికల్‌గా మారిపోయాడు అంటూ ఆశ్చర్యపోయాడు. అమెరికాలో కూడా కమ్యూనిస్టు తీవ్రవాదుల్ని రాడికల్స్ అంటారు. చార్లీ కిర్క్ క్రైస్తవ మతతాదిటీ అతివాద జాతీయవాది. సులువుగా చెప్పుకోవాలంటే అమెరికాలో పురాతన అమెరికన్లు, సనాతన క్రైస్తవులు మాత్రమే ఉండాలని ప్రగాఢంగా నమ్మేవాడు. 2016 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ "అమెరికాకు పూర్వ వైభవాన్ని పునరుద్దరిద్దాం" (%ఖఎవ ాఎవతీఱఛ్ీ +తీవ్‌ ాస్త్రఱఱ - ూీూూ%) అనే నినాదాన్ని ఇచ్చాడు. ఉదారవాదాన్ని తిరస్కరించడం, ప్రపంచీకరణను వ్యతిరేకించడం, అమెరికాకు వలసల్ని అడ్డుకోవడం, అన్నింటా అమెరికా ప్రయోజనాలే ముఖ్యం అనడం ఇందులో ముఖ్యమైన అంశాలు. రోనాల్డ్ రీగన్ 1980లలోనే ఇలాంటి నినాదాలు ఇచ్చాడు. అయితే, ట్రంప్ వాటికి మరింత పదునుపెట్టాడు. ట్రంప్ విధానాలను చార్లీ గట్టిగా అందిపుచ్చుకున్నాడు. వాటిని దేశమంతటా విస్తృతంగా ప్రచారం చేయడానికి 'టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ' అనే సంస్థను నెలకొల్పాడు. 2020 నవంబరు నెలలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాట్ జో బైడెన్ చేతిలో ట్రంప్ ఓడిపోయాడు. అయినా ప్రెసిడెంట్ ఎలెక్షన్ అధికారాన్ని అప్పచెప్పి గద్దె దిగడానికి ట్రంప్ ఒప్పుకోలేదు. 2021 జనవరి 6న వాషింగ్టన్ డీసీలో తన అనుచరులైన అల్లరిమూకలతో ఒక కపట దాడిని నిర్వహించాడు. ఆ అల్లర్లలో కిర్క్ కీలక పాత్ర పోషించి ట్రంప్‌కు మరింత దగ్గర అయ్యాడు. ట్రంప్ రెండోసారి శ్వేతభవన నివాసి కావడంతో కిర్క్ మరింత రెచ్చిపోయాడు. చార్లీకి ఉదారవాదం అస్సలు పడదు. ఒకసారి అందులో పడితే కొట్టుకుపోతాం అనేది అతని ప్రగాఢ నమ్మకం. ఉదారవాదం అంటే ఇతర మతాలను, ఇతర దేవుళ్ళను గౌరవించాలి. మహిళల్ని ఆదరించాలి. అతనికి గర్భస్రావం, విడాకులు కూడా నచ్చవు. ఎల్‌జీబీటీ క్యూ హక్కులు అస్సలు నచ్చవు. ఉదారవాదాలకు మూలం కార్ల్ మార్క్స్ అని అతని అక్కసు. తన ప్రత్యర్థుల్ని 'సాంస్కృతిక మార్క్సిస్టులు' అని తిట్టేవాడు. ఇదో విచిత్ర పదబంధం. మార్క్సిజం ఆర్థిక మూలాలను మాత్రమే పట్టించుకుంటుంది గానీ సాంస్కృతిక అంశాలను పట్టించుకోదని మన దేశంలో నయా అంబేద్కరిస్టులు కొందరు విమర్శిస్తుంటారు. కిర్క్ మార్క్సిజాన్ని ఒక పెద్ద ఉపద్రవంగా పరిగణించేవాడు. ఒకసారి మార్క్సిజం వలలో పడితే ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలన్నింటిలోనూ పరాజయాల్ని వస్తుందని అతను భావించేవాడు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా బలపడాలంటే ఫాసిజం, నాజీజం వంటి సిద్ధాంతాలను పునరుద్ధరించాల్సిందే అని నమ్మేవాడు. 'సాంస్కృతిక బోల్షివిక్కు' అనే మాటను హిట్లర్ కాలపు జర్మనీలో ఒక తిట్టుగా వాడేవారు. ఇప్పుడు అమెరికాలో ట్రంప్ అనుయాయులు తమ ప్రత్యర్థుల మీద ఇదే మాటను ప్రయోగిస్తున్నారు. ట్రంప్ బలహీనపడుతున్న దశలో చార్లీ కిర్క్ చెలరేగిపోతుండడం చాలా మందికి చికాకు తెప్పించింది. ఆ మేరకు అమెరికా యువతరంలో అతని మీద ఏవగింపు కూడా పెరుగుతూ వచ్చింది. రాబిన్‌సన్ చాలాకాలంగా కిర్క్ కదలికల్ని గమనిస్తున్నట్లు విచారణలో తేలింది. కిర్క్ సనాతన భావాల్ని అతను అసహ్యించుకునేవాడట. అతన్ని 'ఫాసిస్టు' అనేవాడట. ట్రంప్ కన్నా ముందు వీడి ఆట కట్టించాలి అనే భావంతో ఉండేవాడట. కిర్క్ హత్యకు వాడిన తుపాకీతో పాటు కొన్ని బుల్లెట్లను కూడ రాబిన్‌సన్ నుంచి ఫెడరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒక బుల్లెట్ కేసింగ్ మీద 'హేయ్ ఫాసిస్ట్! అందుకో' అని రాసి ఉంది. ఇంకో కేసింగ్ మీద 'బెల్లా సియావో' అని రాసి ఉంది. ముస్సోలిని ఫాసిస్టు పాలన రోజుల్లో అతనికి వ్యతిరేకంగా బాధితులు పాడుకున్న ఇటాలియన్ పాట పల్లవి అది. అంటే ఛార్లీ కిర్క్‌ను రాబిన్‌సన్ ఎంతగా అధ్యయనం చేశాడో అతని మీద ఎంతగా కసితో రగిలిపోయాడో అర్థం అవుతోంది. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఇటలీలో ఫాసిజాన్ని, జర్మనీలో నాజీజాన్ని కార్ల్ మార్క్స్ అభిమానులు అంతం చేశారు. ఇప్పుడు అమెరికా ఫాసిస్టుల మీద కూడా సాంస్కృతిక మార్క్సిస్టులే తిరగబడుతున్నారు మరి.

# భారత్‌లోనే ఆరోగ్య సంరక్షణ బాగుంటుంది..!

భారతదేశంలో నివసిస్తున్న అమెరికన్ మహిళ క్రిస్టెన్ ఫిషర్ ఆరోగ్య సంరక్షణపై నెట్టింట షేర్ చేసిన పోస్ట్ నెటిజన్ల మనసును దోచుకోవడమే కాదు చర్చనీయాంశంగా మారింది. అంతేగాదు ఆమె మీరు చాలా బాగా చెప్పారంటూ ఆమె ప్రశంసల వర్షం కురిపించారు నెటిజన్లు. అంతేగాదు అత్యంత నిజాయితీగా మాట్లాడిన తీరు కూడా చాలా బాగుందని మెచ్చుకున్నారు. ఇంతకీ ఆమె పోస్ట్‌లో ఏం రాసిందంటే.. భారతదేశంలో గత కొన్నేళ్లుగా నివసిస్తున్న క్రిస్టెన్ ఫిషర్ భారతదేశం, అమెరికాలోని ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల తీరు ఎలా ఉంటుందో సోషల్ మీడియా వేదికగా షేర్ చేసుకుంది. ఇరు దేశాల్లోని ఆస్పత్రులు, వైద్యులు, మందులు పరంగా ఆరోగ్య సంరక్షణ ఏ దేశంలో బాగుంటుందో వెల్లడించింది. ఖర్చు, ఔషధాల పరంగా భారతదేశం బెటర్ అని, అదే యూఎస్‌లో ఈ పరంగా రోగికి అత్యధిక భారం పడుతుందని తెలిపింది. అలాగే అపాయింట్‌మెంట్ దొరకడం కూడా కష్టం అని అన్నారు. భారత్‌లో అపాయింట్‌మెంట్‌తో పనిలేకుండానే క్లినిక్‌కి వెళ్లగలం, పైగా సమయం కూడా ఎక్కువ పట్టదని అంటోంది. అలాగే డాక్టర్లు వైద్యుడిని పర్యవేక్షించే విషయంలో కూడా భారత్ బెటర్ అని, ఎందుకంటే క్షుణ్ణంగా అతడిని విచారించి..చికిత్స అందిస్తుందని, యూఎస్‌లో రోగితో డాక్టర్ స్పెండ్ చేసే టైం చాలా తక్కువ, పైగా అంత సమయం కేటాయించేందుకు ఇష్టపడరనికూడా పేర్కొంది. ఇక ఆస్పత్రిలో అందించే భోజనం పరంగా అమెరికా బెటర్ అని, కానీ రోగికి ఇచ్చే మెనూ ఆధారంగా వారి పర్యవేక్షణకు అదే ఆహారం ఉంటుందని, అంత మెరుగ్గా లేదని అన్నారామె. మొత్తంగా చూస్తే ఆరోగ్య సంరక్షణ భారత్‌లోనే బాగుంటుంది, ఇక్కడ వైద్య ఖర్చు తక్కువే, పైగా మందులు కూడా సులభంగా దొరుకుతాయంటూ పోస్ట్‌లో తన అభిప్రాయాన్ని రాసుకొచ్చిందామె. ఈ పోస్ట్ నెట్టింట చర్చకు దారితీయడమే గాక, నిజాయితీగా తన అభిప్రాయాన్ని వెల్లడించిన తీరుకు నెటిజన్లు ఫిదా అయ్యారు. అదీగాక మా దేశాన్ని అభినందిస్తున్నందుకు అక్కా మీపై రోజురోజుకి గౌరవం పెరిగిపోతుందోందటూ పోస్టులు పెట్టారు నెటిజన్లు. కాగా, ఆమె గతంలో కూడా పలు విషయంలో భారత్‌లోనే పిల్లలు మంచిగా పెరుగుతారని, ఈ నేల నివశించడానికి అనువైనదని, ఎవ్వరినైనా తనలో కలిపేసుకునే ఆకర్షణ ఈ ప్రదేశంలో ఉందంటూ భారత్‌పై పొగడ్త వర్షం కురిపించింది కూడా.

# వీడియో గేమ్స్ టెక్నాలజీ యువతకు వరమా?



ఒక ఎలక్ట్రానిక్ దృశ్యశ్రవణ ఉపకరణ ఇన్‌పుట్ కంట్రోలర్ ద్వారా వినియోగదారులు ఆడుకునే ఆసక్తికర అత్యాధునిక క్రీడను "వీడియో గేమ్" లేదా "వీడియో గేమింగ్" అని పిలుస్తున్నాం. ఒక టీవీ సెట్, కంప్యూటర్ మానిటర్, హ్యాండ్‌హెల్డ్ పరికర డిస్ప్లే, టచ్ స్క్రీన్ ఉపకరణాలు లాంటి వేదికలో క్రీడా మైదానాలుగా డిజిటల్ మానవుడు ఆడుతున్న ఆధునిక ఆటను వీడియో గేమ్‌గా నేటి యువత అబ్బురపడు తూ ఆడుతున్నది. వినోదం, విరామం, కొత్త విషయాలు నేర్చుకోవడం, నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడం, సామాజిక అనుభవం, పోటీల కోసం యాక్షన్, అడ్వెంచర్, రోల్-ప్లేయింగ్ గేమ్‌ల వంటి వీడియో గేమ్స్ ఆడడం జరుగుతున్నది. వీడియో గేమ్ ఆడే వ్యక్తిని 'గేమర్' అని అంటాం. 1940ల్లో వీడియో గేమ్ ఆవిష్కరణలకు పునాదులు పడుతూ 1970ల్లో వాణిజ్యపరంగా అందుబాటులో రావడం, 1980లో వీడియో గేమ్స్ సామాన్యులకు సహితం అందుబాటులోకి రావడంతో నేటి పౌర సమాజంతో విడదీయరాని సంబంధాలను సుస్థిరం చేసుకున్నది ఈ మోడ్రన్ డిజిటల్ క్రీడ. చిన్నారుల నుంచి సీనియర్ సిటిజన్ల వరకు అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్న అసంఖ్యాక వీడియో గేమింగ్ ప్రక్రియలు మారుమూల ప్రాంతాలకు సహితం విస్తరించడం జరిగింది. మైన్‌క్రాఫ్ట్, సూపర్ మారియో బ్రోస్, టెట్రిస్, ఫోర్ట్‌నైట్, ది లెజెండ్ ఆఫ్ జెల్డా లాంటి పలు ప్రఖ్యాత వీడియో గేమ్స్ నేడు మార్కెట్‌ను ముంచెత్తున్నాయి. వీడియో గేమ్స్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, వీటి ప్రభావాలను వివరించడం, ఆవిష్కర్తలను గుర్తు చేసుకోవడం, వినోదంతో పాటు విశ్రాంతి/విరామాలకు దోహదపడడం, ఇతరులతో ఆన్‌లైన్‌లో కనెక్ట్ కావడం, టీమ్‌వర్క్‌ను పెంపొందించడం, అభిప్రాయాలను వ్యక్తం చేయడం లాంటి అంశాలను సవివరంగా చర్చించడానికి ప్రతి ఏట 12 సెప్టెంబర్ రోజున ప్రపంచ దేశాలు "జాతీయ వీడియో గేమ్స్ దినం" పాటించుట జరుగుతున్నది. మన ముని వేళ్లతో అద్భుత ఆనందాల మైదానంలో విహరింపజేస్తున్న వీడియో గేమింగ్ రోజురోజుకు కటింగ్-ఎడ్జ్ టెక్నాలజీతో కొత్తపుంతలు తొక్కుతున్నది. వీడియో గేమింగ్ డిజిటల్ క్రీడలతో పలు ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొన్ని సందర్భాల్లో నష్టాలను కూడా నమోదు చేస్తున్నాయి. వీడియో గేమింగ్ వల్ల పలు వరాల లాంటి ప్రయోజనాలు కలుగుతున్నప్పటికీ హద్దులు మీరి మునిగితే పలు అనర్థాలు లేదా శాపాలను కూడా మూటకట్టుకోవలసి ఉంటుంది. వీడియో గేమ్స్ వల్ల వేగంగా స్పందించడం, కమ్యూనికేషన్-ఇంటర్‌పర్సనల్ స్కిల్స్ పెరగడం, చిన్న చిన్న విషయాలకు సహితం స్పందించడం, నాయకత్వ లక్షణాలు/జ్ఞాపకశక్తి పెరగడం, శ్రేయస్సుకు దోహదపడడం, సామాజిక బంధాలు బలపడడం, కొత్త భాషలు నేర్చుకోవడం, క్రిటికల్ థింకింగ్/ప్రాబ్లమ్ సాల్వింగ్ నైపుణ్యాలు పెరగడం, ఏకాగ్రత పెరగడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి. రోజుకు గంటల కొద్ది వీడియో గేమ్స్ ఆడిన వారిలో శారీరక హాని, సామాజిక ఒంటరితనం, శారీరక అనారోగ్యం, మానసిక సమస్యలు, ప్రవర్తనలో మార్పులు, ఆందోళన-అనవసర ఆవేశం పెరగడం, కంటి జబ్బులు, హద్దుమీరితే దురవాటుగా మారి పిల్లలు-యువత ఉజ్వల భవిష్యత్తుకు అడ్డుపడుతుంది. డిజిటల్-ఏఐ టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న వేళ వీడియో గేమ్స్‌ను పరిమిత సమయం ఆడితే ఆనందంతో పాటు మానసిక ఉపశమనం కలుగుతాయి. రోజుకు 30 నిమిషాల కన్న ఎక్కువ సమయం ఆడడం మంచిది కాదు. పిల్లలు, యువత వీడియో గేమింగ్ టెక్నాలజీకి వ్యసనపరులు కాకుండా తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలి, ఏ గేమ్ ఆడుతున్నారు, ఎంత సేపు ఆడుతున్నారు అనే విషయాలను నిత్యం తెలుసుకుంటూ ఉండాలి. ఆధునిక టెక్నాలజీని మన ఆరోగ్యకర జీవనశైలికి బలపరిచే విధంగా వాడుకోవాలి. ప్రతి రోజు మైదాన క్రీడలకు లేదా వ్యాయామ క్రీడలకు, పాఠశాల హోమ్‌వర్క్ చేయడానికి ప్రాధాన్యం ఇవ్వడం కూడా మరిచి పోరాదు. ఏదైనా అతిగా వాడితే అనర్థమే అని తెలుసుకొని అన్ని రకాల ప్రక్రియలకు పరిమితసమయాలను కేటాయించుకుంటూ డిజిటల్-ఏఐ సరుడిగా ముందుకు సాగాలి. టెక్నాలజీని మానసిక-శారీరక ఆరోగ్యానికి అవసరం మేరకు వాడుకుంటూ స్మార్ట్ సరుడిగా రుజువు చేసుకోవాలి.

# సిపిఐ నేతపై దాడి చేసిన అగ్రవర్ణానికిచెందిన మల్లు రాజారెడ్డిని.పివెంకటసుబ్బయ్యను తక్షణం అరెస్టు చేయాలి

**సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ జిల్లా కార్యదర్శిమావులూరి విశ్వనాథ్ జిల్లా కమిటీ సభ్యులు సిగి చెన్నయ్య లు డిమాండ్**



**పుల్లంపేట సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** సిపిఐ పుల్లంపేట మండల కార్యదర్శి రాజు బోయిన సెల్వన్ కుమార్ పై దాడి చేసిన అగ్రవర్ణాల ను తక్షణ అరెస్ట్ చేయాలని సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ జిల్లా కమిటీ సభ్యులు చెన్నయ్య లు మాట్లాడుతూ సెల్వన్ కుమార్ పైన దాడి చేసిన మల్లు రాజారెడ్డి. వెంకటసుబ్బయ్యలు ను తక్షణం ఎస్సీ ఎస్టీ, అట్రాసిటీ కేసు, అత్యాయత్నం కేసులు నమోదు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడి జరిగి మూడు రోజులు జరుగుతున్న ఇంతవరకు పుల్లంపేట ఎస్సై గారు , ఎందుకు అరెస్ట్ చేయలేదని, ప్రశ్నించారు, అధికార పార్టీకి ఒక చట్టం, ప్రతిపక్షాలకు ఒక చట్టం, అని నిలదీశారు. భూ కబ్జాల పైన మాట్లాడితే, దాడులు చేస్తారా, ఇండ్ల పైన విధ్వంసం సృష్టిస్తారా, దళితులు అంటే బలహీనులనే అధికార పార్టీ, అగ్రవర్ణాల చుట్టమా, అని నిలదీశారు. జీవనోపాధి కోసం, ఇంటి వద్ద ఉన్న ఆటో, కారు, వాహనాలను ధ్వంసం చేయడం, దుర్మార్గం అన్నారు. తక్షణమే వారికి నష్ట పరిహారం చెల్లించాలన్నారు.గత వైసిపి ప్రభుత్వ రౌడీయిజానికి, ప్రస్తుత టిడిపి కూటమి, ప్రభుత్వంలో దౌర్జన్యాలకు, తేడా లేదన్నారు. కమ్యూనిస్టు నాయకుని పై దాడి చేశారంటే, సాధారణ దళితుల పరిస్థితి ఎంత ఘోరంగా ఉంటుందో అర్థమవుతుందన్నారు. ఎస్సై పుల్లంపేటలో సక్రంగా , విధులు నిర్వహించటం లేదన్నారు. దొంగతనం రికవరీ కేసులు గాని, ఓ దళిత మహిళ, సరుడు దౌర్జన్యంగా తీసుకెళ్లిన, వారికి న్యాయం చేయడం లేదన్నారు. దాడి చేసిన వారిని శిక్షించాలని, వారు డిమాండ్ చేశారు.

# అవార్డులతో పెరిగిన గురువుల బాధ్యత





**-సన్మాన సభలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్.**

**బద్వేల్ సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి న్యూస్)** ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో గురువుల బాధ్యత మరింత పెరిగిందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం పోరుమామిళ్ల లోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ పోరుమామిళ్ల ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల మండల అధ్యక్షులు బి.ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సన్మాన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర, జిల్లాస్థాయిలో అవార్డు పొందిన 14 మంది ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ. డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏడాది సెప్టెంబర్ 5వ తేదీన జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డుల ద్వారా ఉపాధ్యాయులను గౌరవించడం జరుగుతున్నదన్నారు. అందులో భాగంగా ఇటు జిల్లా స్థాయిలోను, అటు రాష్ట్ర స్థాయిలోనూ పోరుమామిళ్ల ప్రాంత ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు రావడం అభినందనీయమన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు రావడానికి వెనుక ఉపాధ్యాయుల విశేషమైన కృషి దాగి ఉందన్నారు. అవార్డుల సాధన అనంతరం ఉపాధ్యాయుల పాత్ర అటు పాఠశాలలోనే కాకుండా, ఇటు సమాజంలో కూడా మరింత పెరుగుతుందన్నారు. పాఠశాల వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చి, విద్యార్థులతో స్నేహపూరితంగా మెలుగుతూ విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దగలిగిన వారే ఉత్తమ ఉపాధ్యాయులుగా రాణించగలుగు తారని ఆయన పేర్కొన్నారు. మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసి మేధావులను సమాజానికి అందిస్తున్న అనేకమందికి ఉపాధ్యాయులు గుర్తింపుకు నోచుకోని వారు సైతం ఉన్నారన్నారు. శిల్పాన్ని చెక్కిన శిల్పకారుడు తెర వెనుక ఎలా ఉండిపోతున్నాడో విద్యార్థి లోని ప్రతిభాపాటవాలను వెలికి తీసి విద్యార్థిని ప్రయోజనకారిగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు సైతం శిల్పకారుడి లాగే మిగిలిపోతున్నారన్నారు. మారుతున్న సమాజంలో గురువుల పాత్ర మరింత పెరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచీకరణ, పాలకుల విధానాల ఫలితంగా ప్రభుత్వ విద్యా రంగం నానాటికి సంక్షోభంలోకి నెట్టబడుతున్నదన్నారు. కార్పోరేట్ మాయాజాలంలో పడి ప్రభుత్వ విద్యపై విముఖత చూపుతున్నారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులంతా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు పాటుపడతామన్న కూటమి ప్రభుత్వం ఆ వైపుగా ప్రయత్నించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి పాలకులు తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. అందులో భాగంగానే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తున్నారని విమర్శించారు. పోరుమామిళ్ల, కాశినాయన మండల విద్యాశాఖాధికారులు కొండిశెట్టి, ఓ.నిర్మల లు మాట్లాడుతూలి నాలుగు గోడల మధ్య దేశ భవిష్యత్తును నిర్మించే వారే ఉపాధ్యాయులని, అలాంటి వారిలో విశిష్టమైన సేవలందించిన వారికి అవార్డులు ఇవ్వడం మంచి పరిణామన్నారు. వినూత్నమైన పద్ధతిలో విద్యాబోధన చేయడమే కాకుండా, అహర్నిశం విద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడడంతోనే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు వరించాయన్నారు. ఉపాధ్యాయులు విద్యా బోధనతో పాటు, విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు కె.చెన్నయ్య,ఈరి బాలజోజి, సాంస్కృతిక కమిటీ జిల్లా కన్వీనర్ కె.ప్రసాద్ మాట్లాడుతూలి ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి కనపరచడం లేదన్నారు. 12వ పిఆర్సీని అమలుకు కనీస చర్యలు లేవన్నారు. పిఆర్సీ చైర్మన్ ను సైతం నియమించకపోవడం దుర్మార్గమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలలో కేవలం 7500 కోట్లు మాత్రమే చెల్లించారని, ఇంకా చెల్లించాల్సిన 30 వేల కోట్ల రూపాయల చెల్లింపులపై స్పష్టత లేదన్నారు. డిఏలు చెల్లించకపోతే ఉద్యోగులు ఎలా జీవిస్తారని ప్రతిపక్ష హోదాలో మాట్లాడిన కూటమి పెద్దలు నాలుగు డిఏ లను చెల్లించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యారంగ, ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15 నుండి 19వ తేదీ వరకు రణభేరి పేరుతో రాష్ట్రవ్యాప్తంగా జాతా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా 19వ తేదీ మధ్యాహ్నం పోరుమామిళ్ళకు జాతా చేరుకుంటుందని తెలిపారు. ఈ జాతాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో మార్కా రెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పి.నారాయణరెడ్డి, గురుమూర్తి, ఓ.రాయప్ప, సిఐటియు జిల్లా కార్యదర్శి భైరవ ప్రసాద్, జిల్లా సీనియర్ నాయకులు బాలజోజి, ఎం.రమణమూర్తి పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బి.కోడూరు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కృష్ణయ్య, ఖాజా నాయబ్ రసూల్, బాల ఓబయ్య, కె.వి.సుబ్బారెడ్డి, బి.భాస్కర్ రెడ్డి, కె.చెన్న కృష్ణయ్య, కె.పిచ్చిరెడ్డి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కొండేటి రాఘవులు ఆకస్మిక మృతి.

**సిపిఎం నాయకులు, ప్రజా నాట్యమండలి డప్పు కళాకారుడు రాఘవులకు ఘననివాళి అర్పించిన సిపిఎం నేతలు.**



**పోడూరు, సెప్టెంబర్ 14,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం చిన్న మల్లం గ్రామానికి చెందిన కామ్రేడ్ కొండేటి రాఘవులు(60). ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు. ఈయనకు భార్య వీరమ్మ, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు కలరు, ఈయన కుమారుడు గతంలో అనారోగ్యంతో మృతి చెందారు. రాఘవులు సిపిఎం సభ్యులుగాను, 2005 సంవత్సరం నుంచి ప్రజా నాట్యమండలి డప్పు కళాకారుడుగా అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఈయన ప్రస్తుతం పెనుమంచిలి శాఖ సభ్యులుగా కొనసాగుతున్నారు. రాఘవులు అకాల మృతి పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సూర్నేడి వెంకటేశ్వరరావు , సిపిఎం మండల కార్యదర్శి పరువు మోహన్ రావు, మండల కమిటీ సభ్యులు తలుపురి బుల్లబ్బాయి, సిర్రా నరసింహమూర్తి, సిఐటియు మండల కన్వీనర్ బండి రంగారావు, నాయకులు సిర్రా విఘ్నేశ్వరుడు, మానుకొండ వీర్రాజు, వర్ధనపు శ్రీరాములు, కొండేటి సత్యనారాయణ, గెద్దాడ వెంకట్రావు, ఖండవల్లి బాబురావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఎస్ కే వల్లి తదితరులు ఆయన భౌతికకాయంపై సిపిఎం జండా కప్పి పూలమాలతో ఘనంగా జోహార్లు అర్పించారు. రాఘవులు అకాలం మృతి పార్టీకి, ప్రజానాట్యమండలికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చే సంతాపం వ్యక్తం చేశారు. రాఘవులు మృతి పట్ల జిల్లా కార్యదర్శి జెఎన్వి గోపాలన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ , తదితరులు సంతాపం తెలిపినవారిలో ఉన్నారు.

## బికన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు మేదోసంపద హక్కులపై జాతీయ సదస్సు




**గుంతకల్లు సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):**స్థానిక ఎస్ కె పి ప్రభుత్వం డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో సోమవారం నాడు కళాశాల మేధోసంపత్తి హక్కుల విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎ. లక్ష్మయ్య అధ్యక్షతన మేధో సంపత్తి హక్కుల పై జాతీయ సదస్సు నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమం పేటెంట్ ఆఫీస్, చెన్నై వారి సౌజన్యంతో నిర్వహించడం జరుగుతున్నది. ఆన్లైన్ పద్ధతిలో జరుగు ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా శ్రీ ఒగ్గు ప్రసాద్ రావు, కంట్రోలర్ ఆఫ్ పేటెంట్స్ అండ్ డిజైన్,చెన్నై వారు హాజరవు తారు.పత్రికా ప్రకటనలో వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ మాట్లాడుతూ నేటి ప్రస్తుత తరుణంలో విద్యార్థులకు మేధోసంపత్తి పై అవగాహన కల్పించి వారిని స్వయం ఉపాధి వైపు మళ్లించే ఉద్దేశం తో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.కళాశాల ఐ పి ఆర్ కోఆర్డినేటర్ ఎన్. ఎ. అల్తాఫ్ ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరి స్తున్నారు.

## వేములయ్య గారి జన్మదిన వేడుకలలో పాల్గొన్న

**రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు గారు**



**సుండుపల్లి సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాజంపేట నియోజకవర్గం, సుండుపల్లి మండలం, వీరబల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ రాజకీయ నాయకులు కదిరిచేని వేములయ్య గారి జన్మదినం సందర్భంగా. వారి ఆహ్వానం మేరకు వేడుకలలో జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు గారు పాల్గొని వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.సుండుపల్లె మండలంలో అడుగడుగునా యల్లటూరు శ్రీనివాస రాజు గారికి ఘన స్వాగతం పలికిన జనసేన నాయకులు, కూటమి శ్రేణులు, జన సైనికులు, అభిమానులు.ఈ కార్యక్రమంలో జనసేన శ్రేణులు, ఎన్డీఏ కూటమి శ్రేణులు, గ్రామస్తులు పలు రాజకీయ నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**బద్వేల్ సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి న్యూస్)** ఆంధ్రప్రదేశ్ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం ఏర్పాటైన సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా కు సంబంధించి బద్వేల్ పట్టణంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఈరోజు బద్వేల్ పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో పేదలకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ఉపాధ్యక్షులు కొండపల్లి దేవి, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు, అపోహ ప్రెసిడెంట్ రెడ్డయ్య, కొండపల్లి సుభాష్ కుమార్, తల్లం సుధాకర్ విచ్చేసి వారి చేతులమీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు మనసారా కోరుకున్నారు ప్రతినిత్యము నాయకులతో అధికారులతో ప్రజలతో మమేకమవుతూ ముందుకు వెళుతూ ఉండడమే కాకుండా ఇలాంటి కార్యక్రమాలను చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.

## తెదేపా పోడూరు మండల అధ్యక్షులు గా రుద్రరాజు రమేష్ రాజు నియామకం.



**పోడూరు, సెప్టెంబర్ 14,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా పోడూరు గ్రామానికి చెందిన రుద్రరాజు రమేష్ రాజు నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రకటించారు. పోడూరు మండలం కొమ్ముచిక్కాలలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం తెదేపా ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పదవి కోసం ఐదుగురు నాయకులు పోటీ పడినప్పటికీ ఇందుకోసం ప్రత్యేకంగా నిర్మించిన తొమ్మిది మంది సమన్వయ కమిటీ సభ్యుల ఏకాభిప్రాయం మేరకు రమేష్ రాజును అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.అలాగే మండల కమిటీ ప్రధాన కార్యదర్శిగా వద్దిపర్రు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు శీలం శ్రీనివాసులు ఎంపిక చేసినట్లు ఆయన ప్రకటించారు. ఈ కమిటీతోపాటు తెలుగుదేశం పార్టీకి అనుబంధ సంఘాల అధ్యక్ష , కార్యదర్శులు పూర్తి కమిటీలను ఆయన ప్రకటించారు.

# ముఖ్యమంత్రివర్యుల సూచనల ప్రకారం ప్రణాళికాబద్ధంగా అన్నమయ్య జిల్లా అభివృద్ధికి కృషి

**అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా పని చేయడం అదృష్టంగా భావిస్తా**
**జిల్లా నూతన కలెక్టర్ నిశాంత్ కుమార్**




**రాయచోటి, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఇచ్చిన సూచనల ప్రకారం ప్రణాళిక బద్ధంగా అన్నమయ్య జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా పని చేయడం అదృష్టంగా భావిస్తానని జిల్లా నూతన కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ కు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కలెక్టర్ ఛాంబర్లో వేద పండితుల ఆశీర్వచనాల అనంతరం ఉదయం 11:30 గంటలకు నిశాంత్ కుమార్ అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఐఏఎస్ బ్యాచ్ కు చెంది ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ గా పని చేస్తున్న తనను రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లా కలెక్టర్ గానియమించిందన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. జిల్లా సంయుక్త కలెక్టర్, సబ్ కలెక్టర్లు, డిఆర్ఓ, ఆర్డీఓ, జిల్లా అధికారుల బృందం, ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేసి జిల్లా అభివృద్ధికి పాటు పడతానని పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధికి అవకాశం ఉన్న అంశాలపై దృష్టి సారించి జిల్లా ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, రహదారులు, పునరుత్పాదక ఇంధన వనరులు ఇరిగేషన్ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తానన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులకు ఆదాయం పెరిగేలా చర్యలు చేపడతామన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు కళ్యాణి, భావన, డిఆర్ఓ మధుసూదన్ రావు, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, ఏవో నాగభూషణం లు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు జిల్లా అధికారులు, పాత్రికేయులు, ప్రముఖులు తదితరులు పుష్పగుచ్చాలు, పూల మొక్కలతో జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికి తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జిల్లాగా వచ్చే శాసనసభలో తీర్మానం చేయాలి



**గోపవరం సెప్టెంబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్)** ఆదివారం నాడు బద్వేల్ పట్టణంలోని పెన్షనర్స్ కార్యాలయంలో వీరబ్రహ్మేంద్ర జిల్లా సాధన సమితి సభ్యులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వీరబ్రహ్మేంద్ర సాధన సమితి కమిటీ మెంబర్లు మాట్లాడుతూ. రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో శ్రీ వీరబ్రహ్మేంద్ర జిల్లా ఏర్పాటుకు తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు, శ్రీ వీరబ్రహ్మేంద్ర జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బ్రహ్మారెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ తాలూకా రాజంపేట జిల్లాలో కలపడం అనేది ఈ ప్రాంత వాసులకు తీరని అన్యాయం జరుగుతుందని కలసపాడు కాశి నాయన నుండి రాజంపేటకు పోవాలంటే దాదాపు 150 కిలోమీటర్లు ఉంటుందని రాజంపేటలో కలపాలి అనే ఆలోచన మంచి పద్ధతి కాదని అన్నారు, బద్వేలు నియోజకవర్గం దాదాపు 100 సంవత్సరం నుండి కడప జిల్లాలోఉందని. అటువంటిది రాష్ట్ర ప్రభుత్వం 32 జిల్లాలో ఏర్పాటు చేయడంలో భాగంగా రాజంపేట జిల్లాలో బద్వేలు కలపడం అని ఆలోచన విరమించుకోవాలన్నారు బద్వేలు మైదుకూరు పొద్దుటూరు ఉదయగిరిని కలిపి వీరబ్రహ్మేంద్ర జిల్లాగా చేయాలని కోరారు ఒకప్పుడు రెవెన్యూ డివిజన్ రాజంపేట లో ఉన్నప్పుడే ఈ నియోజకవర్గ ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. మళ్లీ ఈ బద్వేల్ నియోజకవర్గాన్ని రాజంపేటలో జిల్లాల కలపడం అంటే నియోజకవర్గ ప్రజల్ని ఇబ్బంది పెట్టినట్టే. అందుకే అప్పుడు రెవిన్యూ డివిజన్ బద్వేల్ కావాలని ఉద్దేశంతో బద్వేల్ నియోజకవర్గ ప్రజలు పోరాడి సాధించుకున్నారు ఇప్పుడు మళ్లీ నియోజకవర్గాని తీసుకుపోయి రాజంపేట జిల్లాలో కలపడం నియోజకవర్గ ప్రజలను ఇబ్బందికి గురి చేయడం తప్ప. రాజకీయంగా మీకు ఒరిగిదేమీ లేదు పరోక్షంగా నియోజకవర్గ ప్రజల ను ఇబ్బందికి గురి చేయడం తప్ప. మరిఏమి సాధించలేరు. అని వారన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సాధన సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్. గౌరవ అధ్యక్షులు కత్తి బ్రహ్మయ్య .ధనుంజయ. బీసీ రమణ ఉపాధ్యక్షులు ముండ్లపాటి పిచ్చయ్య. ఎస్ వి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి రెండు రోజుల పాటు కలెక్టర్ల కాన్ఫరెన్స్

**4వ కాన్ఫరెన్సులో అంశాల వారీగా శాఖలపై సమీక్ష**
**వృద్ధిరేటు, పౌర సేవలు, ప్రభుత్వ పథకాలపై దిశానిర్దేశం చేయనున్న సీఎం చంద్రబాబు**

**అమరావతి, సెప్టెంబరు 14: ఈ నెల 15,**16 తేదీల్లో రెండు రోజుల పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 4వ కలెక్టర్ల కాన్ఫరెన్సు జరగనుంది. సచివాలయం ఐదో బ్లాక్ లో ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సు ప్రారంభం కానుంది. పౌరసేవలు, పథకాల అమలుపై జిల్లాల వారీగా జవాబుదారీతనం ఉండేలా ఈ కాన్ఫరెన్సు నిర్వహించాలని సీఎం ఇప్పటికే ఆదేశించారు. ఆమేరకు అధికారులు కలెక్టర్ల కాన్ఫరెన్సులో సమీక్ష చేసేందుకు అంశాల వారీగా శాఖలను విభజించి ప్రజెంటేషన్లు రూపొందించారు. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో 15 తేదీన జీఎస్డీపీపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా ప్రాథమిక రంగం నుంచి వ్యవసాయం అనుబంధ రంగాలు, పరిశ్రమలు, సేవల రంగంలో భాగంగా పర్యాటకం, హౌసింగ్ తదితర శాఖల పురోగతి ఆయా జిల్లాల్లో ఎలా ఉందన్న అంశాన్ని కలెక్టర్ల నుంచి తెలుసుకోనున్నారు. రెండో అంశంగా సంక్షేమం, సూపర్ సిక్స్ పథకాలు, అన్నా క్యాంటీన్లు, పీ4 తదితర అంశాల అమలు ఎలా ఉందన్న దానిపై సమీక్ష జరుగనుంది. మూడో అంశంగా లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో భాగంగా రహదారులు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, సాగునీటి ప్రాజెక్టులు, ఇంధనం తదితర అంశాల పురోగతిపై వివరాలను తెలుసుకోనున్నారు. నాలుగో అంశంగా స్వర్ణాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ, పంచాయితీరాజ్, మున్సిపల్ తదితర అంశాలపై ప్రజెంటేషన్ తో పాటు జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితి ఏమిటన్న దానిపై కలెక్టర్ల నుంచి సీఎం వివరాలు అడిగి తెలుసుకోనున్నారు. ఇక రెండో రోజు 16 తేదీన ఐదో అంశంగా మానవ వనరుల అభివృద్ధి, వైద్యారోగ్యం, విద్య, స్కిల్ డెవలప్మెంట్ పై ప్రజెంటేషన్ తో పాటు కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. ఆరో అంశంగా ఐటీ, క్వాంటం వ్యాలీ, ఆర్టీఐహెచ్, వాట్సప్ లో పౌరసేవలు, డేటా లేక్, ఏఐ తదితర అంశాలను చర్చించనున్నారు. ఏడో కేటగిరీలో ఆదాయార్జన శాఖలైన రెవెన్యూ, భూములు, స్టాంపులు రిజిస్ట్రేషన్, ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, అటవీ, ట్రాన్స్ పోర్టు, మున్సిపల్, పంచాయితీరాజ్ శాఖలపై జిల్లాల వారీగా వివరాలు తెలుసుకోనున్నారు. ఇక 8 వ అంశంగా రాష్ట్రంలో శాంతిభద్రతలపై ఎస్పీలు, జిల్లా కలెక్టర్లతో సమీక్షించి సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. అనంతరం ప్రభుత్వ విభాగాలు అందించే పౌర సేవలపై ప్రజల్లో సంతృప్త స్థాయిపైనా చర్చించనున్నారు.

# మా నాయకుడు ఎమ్మెల్యే వసంత ను విమర్శించే స్థాయి నీకు లేదు

**తెలుగు మహిళా కార్యదర్శి, ఐడిసి డైరెక్టర్,**
**అంకేం ఇందిరా ప్రియదర్శిని!**




**జి.కొండూరు:(సెప్టెంబర్ 14,ప్రజా జ్యోతి ప్రతి నిధి):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకురాలు తెలుగు మహిళా కార్యదర్శి,ఐడీసీ డైరెక్టర్ అంకేం ఇందిరా ప్రియదర్శిని ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ,మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ను విమర్శించే స్థాయి జోగి రమేష్ కి లేదన్నారు. ఈ సందర్భంగానే ఆమె మాట్లాడుతూ,మా నాయకుడిని ఎమ్మెల్యే వసంత ను విమర్శించే ముందు నీకు అర్హత ఉందో లేదో తెలుసుకొని మాట్లాడాలని, అంకేం ఇందిరా ప్రియదర్శిని జోగి ని హెచ్చరించారు.అలాగే మంత్రిగా ఉండి నువ్వు ఏమి చేయలేకపోయావని,ఆనాడు జగన్మోహన్ రెడ్డితో చెప్పి ఎందుకు బూడిద ఉచితంగా ఇవ్వలేక పోయావని,ఎందుకు స్థానికులకు ఉద్యోగాలు అవకాశాలు కల్పించలేదని,ఎందుకు ఇక్కడ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కట్టించలేదని,అలాగే అగ్రిగోల్డ్ భూములను అవకతవకలు చేసింది నువ్వేనని,అది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, అలాగే కాంట్రాక్టు ఉద్యోగాలను సైతం నీ హాయంలో అమ్ముకున్నావని, ఎమ్మెల్యే వసంత వైసీపీని వీడి టీడీపీలో చేరినందుకే ఎమ్మెల్యే వసంత పై విష ప్రచారం చేయడం జోగి రమేష్ కు సబబు కాదని అంకేం ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. దోచుకోవటం. ...దాచుకోవడమే ని నైజం అని, నీతికి....నిజాయితీకి మారుపేరు మా నాయకుడు ఎమ్మెల్యే వసంత అని ఇందిరా ప్రియదర్శిని అన్నారు.అలాగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ ఆయినందుకే కూటమి ప్రభుత్వంపై విమర్శలు కురిపిస్తున్నారని, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పై వ్యక్తిగత విమర్శలు చేస్తే మర్యాదగా ఉండదని, జోగి రమేష్ ఇకనైనా నువ్వు బుద్ధిగా ఉంటే మంచిదని,లేకపోతే తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందని అంకేం ఇందిరా ప్రియదర్శిని హెచ్చరించారు.

## రాములవారి కళ్యాణ మహోత్సవమునకు హాజరైన రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి



**రాజంపేట సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాజంపేట నియోజకవర్గం హత్యరాల గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన శ్రీ రాముల వారి దేవాలయం నందు హత్యరాల గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై సీతారాముల కళ్యాణోత్సవమునకు రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు హాజరయ్యారు. స్వాముల వారి ఆశీర్వాదం తీసుకుని ప్రత్యేక పూజలు చేయించడం జరిగింది అంతేకాకుండా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాములవారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని వారు సుఖ సంతోషాలతో గడపాలని తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తిని దుశాల్వా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు, టెక్సమో మళ్లీ, రాజంపేట రూరల్ ఉపాధ్యక్షుడు సతీష్ రాజు టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలీశివకుమార్,హత్యరాల ఆలయ కమిటీ సభ్యులు చవనా ఈశ్వరయ్య, కొవ్వూరు ఈశ్వరయ్య, రోహిత్, శివ, కృష్ణ, శంకర్, మోహన్, నవీన్, రాజంపేట తెలుగు యువత నాయకులు పాండురాజు, పరశురాం నాయుడు, తేజల ఆనంద్, తదితరులు పాల్గొనడం జరిగినది.

## విద్యార్థులకు హిందీ భాష పట్ల ఆసక్తి అలవర్చాలి.



**పాలకొల్లు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 14.** విద్యార్థులకు మాతృభాషతో పాటు రాజభాష అయిన హిందీ భాష పట్ల ఆసక్తి అలవర్చాలని పోడూరు మండలం గుమ్ములూరు లోని ఈ కే యస్ అర్ జడ్పీ ఓరియంటల్ హైస్కూల్ హిందీ ఉపాధ్యాయురాలు చెన్నూరు జయ నాగ లక్ష్మీ అన్నారు. హిందీ దినోత్సవం సందర్భంగా ఆదివారం పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు నిర్వహించారు. హిందీ అవశ్యకత పై ఆమె విద్యార్థులకు ఆవగాహన కల్పించారు. విద్యార్థులకు దక్షిణ భారత హిందీ ప్రచార సభచే నిర్వహించ బడుతున్న హిందీ పరీక్షలకు హాజరు కావటానికి హైస్కూల్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని నాగలక్ష్మి తెలిపారు. పాలకొల్లు లోని ఎమ్ ఎమ్ కె యన్ ఎమ్ హైస్కూల్ లో మాత్రమే హిందీ పరీక్షా కేంద్రం ఉన్నదని గుమ్ములూరు హైస్కూల్ నందు హిందీ పరీక్ష కేంద్రం ఏర్పాటు చెయ్యటానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సహకారం తో కృషి చేశామని ఆమె తెలిపారు. హిందీ దివస్ సందర్భంగా విద్యార్థులకు స్వీట్స్ పంచారు.

## నందలూరు మండలంలో చమర్తి ఆధ్వర్యంలో త్రాగునీటి బోర్లు



**నందలూరు సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలంలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉన్న గ్రామాలను కూటమి ప్రభుత్వంలో రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారి ఆదేశాల మేరకు గుర్తించి 17 త్రాగునీటి బోర్లను టిడిపి ప్రభుత్వం మంజూరు చేయించడం జరిగినది. నేడు టంగుటూరు గ్రామపంచాయతీలో కూటమి ప్రభుత్వ తరఫున మరియు రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో త్రాగునీటి బోర్లను వేయించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నందలూరు టిడిపి మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య ,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ ,మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు షర్మిల, బూత్ కన్వీనర్ మునగరామయ్య, టిడిపి నాయకులు ఈశ్వరయ్య ,రమేష్ నరసింహులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15న సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం)

**అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు**
**అర్జీలపై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100 ను సంప్రదించగలరు**
**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**రాయచోటి, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 15న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

# అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి






జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి, సెప్టెంబర్ 14( ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పి జి ఆర్ ఎస్ హాల్లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాల సాధనకు ప్రో యాక్టివ్ గా పని చేయాలని, అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ వంటి సంక్షేమ పథకాల అమలులో లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈనెల 15 మరియు 16వ తేదీలలో అమరావతిలో జరగబోయే కలెక్టర్ల సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాకు సంబంధించి అతి ముఖ్యమైన విషయాలపై వివిధ శాఖల జిల్లా అధికారులను పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన సమస్యలను ముందే గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలకు ప్రణాళికలు రూపొందించుకొని జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ సమీక్షలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు భావన, కళ్యాణి డిఆర్ఓ మధుసూదనరావు, ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన..

కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమే...



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి పట్టణంలోని స్థానిక భావసార క్షత్రియ కళ్యాణ మండపం నందు (ఆదివారం) పామిడి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు , శంకర కంటి ఆసుపత్రి ( బెంగుళూరు ) కంటి వైద్య నిపుణులు డాక్టర్ సంజయ్,జిల్లా చైర్ పర్సన్స్ డాక్టర్ శాంతి ప్రియ, డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ కంటి సంరక్షణ కొరకు ముందు జాగ్రత్తలు మరియు నివారణ చర్యలు గురించి తెలియజేసారు. బ్యాక్టీరియా, వైరస్,ఫంగస్, సూక్ష్మ క్రిముల నుండి కళ్ళను రక్షించుకోవాలని తెలియజేశారు. కళ్ళు మన శరీరంలో చాలా సున్నితమైన అవయవాలు వాటిని చాలా జాగ్రత్తగా సంరక్షించుకోవాలన్నారు.పామిడి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కమిత్కర్ రఘువీర్, ప్రధాన కార్యదర్శి పత్రా శ్రీనివాసులు, జిల్లా చైర్ పర్సన్ జయరాం రావు మాట్లాడుతూ కళ్ళు మానవునికి దేవుడిచ్చిన అత్యంత బహుమతి అని అన్నారు. ఈ అందమైన ప్రపంచాన్ని చూపించే అవయవాలు కళ్ళు అన్నారు. కంటి చూపు బాగుంటే ఎవరి పనులు వారే చూసుకోగలరని వ్యాఖ్యానించారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ సంజయ్ కంటి వైద్య శిబిరానికి వచ్చిన 120 మందిని పరీక్షించి అందులో 45 మందిని కంటి ఆపరేషన్ కు రెఫర్ చేశారు. ఈ శిబిరానికి వచ్చిన వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వైద్య శిబిరం నందు మానవ హక్కుల కమిషన్, పర్యావరణ పరిరక్షణ దక్షణ భారత సెక్రటరీ ఆవుల ప్రసాద్, లయన్స్ క్లబ్ కోశాధికారి డి. షేక్షావలి, క్లబ్ నిర్వాహకుడు ఆర్.ఎం.పి వైద్యులు గంగ శేఖర్, మార్కెటింగ్ చైర్ పర్సన్ తూర్పింటి ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పత్రా నరేష్ కుమార్, సర్వీస్ చైర్ పర్సన్ మహేష్,డైరెక్టర్స్ ఏ. నాగరాజు, పత్ర రాకేష్,ప్రభాకర్ శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజింగ్ మేనేజర్ శివ, శంకర హాస్పిటల్ సిబ్బంది మరియు లక్ష్మీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మరోసారి ఉలిక్కిపడ్డ నెల్లూరు

నడిరోడ్డు పై ఫైటింగ్



**సెప్టెంబర్ 14 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** పట్టపగలు కుటుంబ కలహాలు నేపథ్యంలో కొండాయపాలెం గేట్ సర్కిల్ లో రోడ్డుపై ఓ వర్గం మరో వర్గం పై దాడి ఇద్దరు యువకులను దారుణంగా కొట్టిన కొందరు అది తెలుసుకుని అక్కడికి చేరుకున్న మరి కొందరు 4వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధి కావడం తో పోలీసు స్టేషన్ కు ఎక్కిన పంచాయతీ అసలే నెల్లూరు లో గొడవ అంటే ఎవరిని ఎవరు పొడిచి చంపేస్తారో అనే భయం తో గొడవ జరుగుతున్నా దగ్గరకు కూడా పోనీ నగర ప్రజలు గొడవ అంటే హడలి పోతున్న స్థానికులు 10 నిమిషాలు పాటు ప్రయత్నం చేసినా పనిచేయని పోలీసు డెయిల్ 100 తన పరిధి కాకున్నా విషయం చెప్పగానే వెంటనే స్పందించిన 5 శ్రీనివాసరావు నెల్లూరు నగరం లో ఇటీవల కాలంలో కత్తులతో హత్యలు చేస్తున్న వేళ, గత రెండు రోజులు వ్యవధిలో హత్య హత్యాయత్నాలు జరుగుతున్న క్రమంలో ఈరోజు సాయంత్రం సుమారు మూడున్నర గంటల సమయంలో నగరంలోని కొండాయపాలెం గేట్ సమీపంలో నడిరోడ్డుపై కొందరు గుంపులుగా చేరి దారుణంగా ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్న ఘటన నగర ప్రజలను ఉనికిపాటుకు గురిచేసింది, ప్రధాన రహదారి కావడంతో వాహనదారులు ఆగి జరుగుతున్న గొడవను చూస్తూ ఉండిపోయారు వారిలో కొందరు డైల్ 100 కు 10 నిమిషాల పాటు కాల్ చేసిన ఫోన్ కలవకపోవడంతో గొడవలో ఏం జరుగుతుందో అని ఆందోళన చెందారు,అడ్డు తీద్దామన్నా కత్తులతో పొడుస్తారు అనే భయం తో దూరంగా ఉండిపోయారు, ఇదే సమయంలో కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ ఇద్దరు యువకులని కుటుంబ సమీప బంధువులైన కొందరు రాళ్లతో తలపై దాడి చేయడం,డ్రైన్ కాలములో పడేసి కొట్టడం ఈ విషయం తెలుసుకున్న మరికొంతమంది కుటుంబ సభ్యులు గొడవ జరుగుతున్న ప్రదేశానికి రావడంతో అక్కడ కాసేపు ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి, గొడవకు సంబంధించిన వ్యక్తులు రాంనగర్, పరిసర ప్రాంతాలకు చెందిన వారు కావడంతో అనంతరం వారంతా ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్కు వెళ్లి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నట్లు తెలుస్తుంది.


## లక్షల డాలర్ల జీతం కాదనుకుని దేశ సేవ చేసేందుకే బాట..

.నెల్లూరు జిల్లా నూతన అజిత వాజెండ్ల



**సెప్టెంబర్ 14 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ఛార్జ్ తీసుకోక ముందే పేరు ప్రకటించాక ఓ హత్యా యత్నం, కొన్ని గంటల ముందు ఓ హత్య జిల్లా అజిత కు కత్తులతో సవాళ్ళు విసురుతున్న రౌడీలు మంచి పోలీసు అధికారిణి గా అజితకు పేరు నెల్లూరు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టబోతున్న అజితవాజెండ్ల నిజాయితీ గలిగిన,పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా పేరు తెచ్చుకున్నారు ఈమె తెలుగు వారే కావడం గమనార్హం, గుంటూరు జిల్లా కు చెందిన తెలుగు కుటుంబం నుంచి వచ్చిన అజిత తన ప్రాథమిక విద్యాభ్యాసాన్ని ఆంధ్రప్రదేశ్లోనే కొనసాగించారు అనంతరం మెకానికల్ ఇంజనిరింగ్ ను మద్రాస్ కాలేజీ లో పూర్తి చేసి ఉద్యోగ నిమిత్తం యూఎస్ వెళ్ళారు,. లక్షల డాలర్ల ఉద్యోగం సాఫీగా సాగుతున్న నేపథ్యంలో మిలీనియర్లను మరింత మిలినియర్లుగా మార్చడం తప్ప తనకు ఉద్యోగం సంతృప్తిని ఇవ్వకపోవడంతో దేశసేవ చేయాలనే ఉద్దేశంతో సివిల్ సర్వీస్ లోకి రావాలని ఆలోచన చేశారు, వెంటనే లక్షల డాలర్ల జీతం వదులుకుని నేరుగా హైదరాబాద్ యూనివర్సిటీలో పబ్లిక్ సర్వీస్ లో పీహెచ్డీ చదువుతూనే సివిల్ కు ప్రిపేర్ అయ్యారు, అనంతరం సివిల్స్ లో విజయం సాధించి పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో పని చేశారు, మొదటగా గా రంపచోడవరం లో పనిచేసిన అజిత రాజమండ్రి లో ఏఎస్పీగాను పనిచేశారు, అనంతరం విశాఖపట్నంలో అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు నిర్వహించారు, పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీగా పనిచేస్తూ ఇప్పుడు నెల్లూరు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించబోతున్నారు, ఇప్పటికే తన పోలీస్ కెరీర్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న అజిత వాదెండ్ల కత్తులు పట్టుకుని ప్రాణాలు తీస్తున్న రౌడీలను,పోకిరీలను,గంజాయి బ్యాచ్ లను ఎలా కంట్రోల్ చేస్తారు నెల్లూరు జిల్లాలో తన పోలీస్ మార్క్ ఎలా చూపిస్తారు అనేది చూడాలి.

## యవ్వన కాలమందు దేవుని కాడి మోయుట ఎంతో మేలు.



**ఆచంట సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి న్యూస్ :** ఆదివారం కొడమంచిలి పెదపేట పారిస్ ఆధ్వర్యంలో యూత్ సండే స్కూల్ ఘనముగా నిర్వహించారు.యౌవన కాలమందు దేవుని కాడి మోయుట నరునికి మేలు అని తెలియజేశారు. ప్రతి యవ్వనస్తుడు ఐక్యతతో ఉండాలని,మంచి భవిష్యత్తును ఎన్నుకోవాలని యూత్ వారికి బాబూరావు తెలియజేసి కొనియడారు.ఈ యూత్ సండే సందర్భంగా యూత్ యువతి యువకుల కు బైబిల్ క్విజ్, ఆటల పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా డీఎస్సీలో యస్ జి టి పోస్ట్ కు అర్హత సాధించి టీచర్ పోస్ట్ సాదించిన యావ్వన బిడ్డ దేవబత్తుల ప్రసన్న ను కోట బాబూరావు కుటుంబ సభ్యులు ఘనముగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా పోటీలో విజయము సాధించిన విజేతలకు బహుమతులు బాబూరావు అందజేసి యవ్వనస్తుల కొరకు ప్రార్థన చేశారు.కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ బుంగ నిఖిల్, సంఘ సీఆర్ కె ఇమ్మానుయేలు,సంఘ పెద్దలు,సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

## నా బిడ్డను కాపాడండి సీఎం సారూ

సాయం చేసే చూపులకై ఎదురుచూపు

అరుదైన వ్యాధితో బాధపడుతున్న నాగచైతన్య

చికిత్సకు ప్రభుత్వం సహకరించాలంటూ తల్లి సుమలత వేడుకోలు

దయార్థుల సాయం కోసం ఎదురుచూపు

ఆ బిడ్డ దీన స్థితి మారాలని మానవతా మూర్తులు కదలాలని ఆకాంక్ష



**టి సుండుపల్లె సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి** అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమారుడు నాగచైతన్య(15సం)కి మెరుగైన వైద్యం అందించి కాపాడాలని తల్లి బోనంశెట్టి సుమలత కూటమి ప్రభుత్వాన్ని వేడుకుంటుంది. వివరాల్లోకి వెళ్తే.. సుండుపల్లె మండల పరిధిలోని దిన్నెమీద బలిజపల్లి గ్రామానికి చెందిన బోనం శెట్టి నాగచైతన్య ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పది రోజుల క్రితం తీవ్ర జ్వరం రావడంతో రాయచోటిలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చూపించారు. జ్వరం తగ్గకుండా తీవ్రమైన కడుపునొప్పి రావడంతో మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు వేలూరు సి ఎం సి కి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. అక్కడ డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఇతనికి బోన్ బ్లడ్ క్యాన్సర్ వ్యాధిగా నిర్ధారించారు. చికిత్స కోసం దాదాపు 60 లక్షల వరకు ఖర్చు అవుతాయని డాక్టర్లు చెప్పడంతో ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఎటు తోచని దీనస్థితితో కుప్పకూలిపోయారు. తన భర్త జీవనోపాధి కోసం కువైట్ దేశంలో పని చేసుకుంటూ జీవనాన్ని నెట్టుకొస్తున్నాడని, తమ బిడ్డకు ఈ వింత వ్యాధి రావడంతో ఏం చేయాలో తమకు దిక్కుతోచలేదని ఆమె తమ బాధలను చెప్పుకుంటూ కుమిలిపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు తమ బిడ్డకు ప్రాణ బిక్ష పెట్టాలని ఆమె ప్రాధేయపడ్డారు. దాతలు కూడా ముందుకు వచ్చి తమ బిడ్డ వైద్యానికి సహాయం చేయాలని ఆమె వేడుకుంటున్నారు.

## బాపట్ల జిల్లా నూతన ఎస్పీగా బి.ఉమామహేశ్వర్ బాధ్యతల స్వీకారం



**బాపట్ల సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా కొత్త ఎస్పీగా బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదివారం పోలీస్ ప్రధాన కార్యాలయంలో వేదమంత్రోచ్చారణల నడుమ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టడంపై, మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న నేరాలను నివారించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. సైబర్ నేరాలు, వైట్ కాలర్ నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కేసుల దర్యాప్తును వేగవంతం చేస్తామని తెలిపారు. పోలీసు సిబ్బంది స్థాయివారీగా సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సముద్రతీర ప్రాంత భద్రత చర్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, యాత్రికులు, పర్యాటకులు రక్షణలో ఎలాంటి లోపం ఉండకూడదని పేర్కొన్నారు. ప్రజలలో చైతన్యం కలిగించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు విజిబుల్ పోలీసింగ్, ఎన్ఫోర్స్మెంట్ విధులను కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఎస్పీ బి. ఉమామహేశ్వర్ స్పష్టం చేశారు.

## శ్రీ సాయి స్ఫూర్తి హాస్పిటల్ ఉచిత మెడికల్ క్యాంపులో వైద్య సేవలు పొందిన 700 మంది

. భారీ అన్న సమారాధన





**తాళ్లపూడి, సెప్టెంబర్ 14,ప్రజాజ్యోతి న్యూస్** సాయిస్ఫూర్తి హాస్పటల్ నందు వార్షికోత్సవం మరియు వినాయక చవితి సందర్భంగాహాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నామా.శ్రీని వాస్ (గోపాలం), సీఈవోగూడా. విజయరాజు, మేనేజింగ్ పార్ట్న ర్ లింగంపల్లి. సుధీర్ కుమార్ ఆధ్వర్యంలోమూడురోజులపాటు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో సుమారు 700 మంది వైద్య సేవలు పొందిన ట్లు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ క్యాంపులనుఏర్పాటుచేయడం జరిగిందని అంతేకాకుండా ఇప్పటికే పరిసర ప్రాంతాల్లో అనేక ఉచిత క్యాంపులు నిర్వహించామని రానున్న రోజుల్లో కూడా ప్రజలకు అందుబాటు లో క్యాంపులు ఏర్పాటు చేసే దిశగా ఆలోచన చేస్తున్నామని అన్నారు. ఈ హాస్పిటల్ నందు ఎన్టీఆర్ వైద్య సేవ కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం ఆది వారం హాస్పటల్ సారథ్యం లో నిర్వహించిన భారీ అన్న సమా రాధన లో సుమారు 3500 మంది పాల్గొన్నట్లు తెలిపారు

# హిందూ మత పరిరక్షణకు ఆలయ పాలకవర్గాలు కృషి చేయాలి





**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 14.** హిందూ మత పరిరక్షణకు ఆలయ పాలకవర్గాలు కృషి చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి పద్మారావు అన్నారు. పోడూరు మండలం వేడంగిలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి ఆలయమునకు నూతనముగా నియమితులై ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టిన పాలకవర్గం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రేకపల్లి శ్రీనివాసరావును, ట్రస్టీలను ఆదివారం ఆలయం ఆవరణలో జరిగిన అభినందన సభలో నియోజకవర్గ జనసేన టీడీపీ బిజెపి నాయకులతో కలిసి శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం జనసేన కన్వీనర్ బోణం నరసయ్య మాట్లాడుతూ ట్రస్ట్ బోర్డ్ ఆలయ పవిత్రతను కాపాడుతూ ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేయాలని అన్నారు మండల టిడిపి అధ్యక్షులు గొట్టుముక్కల సూర్య నారాయణరాజు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకు దేవాలయాలు చిహ్నాలని ఆలయాల వద్ద అన్ని పండుగలు ఉత్సవాలను నిర్వహిస్తూ హిందూ సంప్రదాయాన్ని భవిష్యత్ తరాల వారికి కూడా తెలియపరచాలన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు ఇనుకొండ రంగారావు మాట్లాడుతూ ఎటువంటి వాస్తు దోషము లేకుండా నిర్మించబడిన ఈ ఆలయానికి తేజస్సు ఉందని ఎప్పుడు అభివృద్ధిలో నడుస్తుందని ఆలయాల వాస్తు నిపుణులు తెలిపారని అన్నారు. టిడిపి నాయకులు పాలవలస తులసీ రావు మాట్లాడుతూ నేడు హిందూ మతము, హిందూ సంప్రదాయము ప్రపంచ దేశాలను ఆకర్షిస్తున్నదని మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలు మన సంప్రదాయాన్ని అనుసరించటం ఆనంద కరమైన విషయమని అన్నారు. ట్రస్టీలు దూబా వెంకటేశ్వరరావు నల్లి సుభద్రమ్మ పెంటపాటి అంజేశ్వరి ఆసం సత్య శిరీష గరిమెళ్ల వెంకటేశ్వరరావు కౌతరపు భీమేశ్వరరావు ఎంపిటిసిలు యర్రంశెట్టి నరసింహారావు దూసనపూడి దొరబాబు సొసైటీ పర్సన్ లు లంకలపల్లి రవీంద్ర ప్రసాద్ గుడాల ప్రసాద్ జనసేన జిల్లా నాయకులు తులా రామలింగేశ్వరరావు మండల జనసేన అధ్యక్షులు పీతాని వెంకట్ మైగాపుల పద్మజ ఎ ఎమ్ సి వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు మండల టిడిపి కార్యదర్శి శీలం వాసు జనసేన నాయకులు కొర్రకూటి హరి బొలిశెట్టి నాగ రమేష్ కూనప రెడ్డి శ్రీనివాస్ పోడూరి అనిల్ యర్రంశెట్టి వి వీ సత్యనారాయణ నల్లి వెంకటేశ్వరరావు టిడిపి నాయకులు బాలం పురుషోత్తం యర్రంశెట్టి చంద్రశేఖర్ కొండేటి దుర్గాప్రసాద్ కొండేటి సుభాష్ చంద్రబోస్ బొలిశెట్టి విశ్వేశ్వరరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి సోమశిల రిజర్వాయర్ వద్ద 5, 6 క్రస్ట్ గేట్లను ద్వారా పెన్నా నదికి నీటిని విడుదల చేసి , గంగమ్మ జలహారతి నిర్వహించారు.





**సెప్టెంబర్ 14 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ఆదివారం (14/09/2025)నాటికి రిజర్వాయర్ కి సంబంధించి ఇన్ఫ్లో 32971 వేల క్యూసెక్కులు ఉండగా ఔట్స్ లో 13,400 క్యూసెక్కులు గా ఉన్నది.సోమశిల రిజర్వాయర్ లో 74 టీఎంసీ నీటిని మించకుండా ఉండేవిధంగా రెగ్యులేట్ చేయడానికి నీటిని పెన్నా నదికి 5, 6 గేట్లు ద్వారా విడుదల చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు. ఇంజనీరింగ్ అధికారులతో కులంకుషంగా చర్చించి రాయలసీమ, నెల్లూరు మరియు చిత్తూరు జిల్లాలకు నీటిని అందించే విధంగా ప్రణాళికలు రూపకల్పన జరుగుతున్నది. చుట్టుపక్కల ఐదు జిల్లాలలో లేనివిధంగా 150 టీఎంసీల నీటిని నిలువ చేసే సామర్థ్యం ఉన్న జిల్లా నెల్లూరు జిల్లా. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో కలిపి టెంపుల్ టూరిజం ఏర్పాటుకు చర్యలు. అక్టోబర్ నవంబర్ నెలలో వర్షాల ద్వారా సోమశిల జలాశయానికి మరింత నీరు వచ్చే అవకాశం ఉంది.మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి. చుట్టుపక్కల ఉన్న ఐదు జిల్లాలకంటే 150 టీఎంసీల నీటిని నిలువ చేసుకున్న సామర్థ్యం నెల్లూరు జిల్లాకే ఉంది అని రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు శ్రీ ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సోమశిల జలాశయం నుండి 5 ,6 గేట్ల ద్వారా పెన్నా నదికి నీటిని విడుదల చేసి గంగమ్మకు జల హారతిని ఇచ్చిన అనంతరం పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జలాశయం యొక్క సామర్థ్యాన్ని తొలిత అనుకున్న దానికన్నా 77 టీఎంసీల సామర్థ్యం వరకు పెంచినప్పటికీ కొన్ని పరిస్థితుల దృష్ట్యా 74 టీఎంసీలు వరకు నీటిని నిలువ చేసుకోవడం జరుగుతున్నదని. కృష్ణానది నుండి శ్రీశైలం ,నాగార్జునసాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ ఏర్పాటు చేయడం వలన రాయలసీమ నెల్లూరుకి నీటి నిల్వకు అవకాశం ఏర్పడింది అన్నారు ఏర్పడిందన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నంద్యాల జిల్లాలో పర్యటించినప్పుడు కుందునది ప్రవాహం అధికంగా ఉన్నదని అక్కడి నుంచి నీరు పెన్నా నదికి చేరుకోవడం జరుగుతుందని గమనించడ మైనదని తెలిపారు. సోమశిల జలాశయం శంకుస్థాపన నుండి ఎన్నో సందర్భాలలో చేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. నేటినుండి 20 టీఎంసీల నీటిని జరిగిందని అందులో కండలేరు జలాశయానికి, తెలుగు గంగ మరియు కనుపూరు కలువాయి కాలువలకు నీటిని విడుదల చేయుటకు. తీసుకోవడం జరిగింది అన్నారు కండలేరు యొక్క సామర్థ్యం 45 టీఎంసీలు ఉందని రానున్న 15 రోజులలో కండలేరు జలాశయం పూర్తిగా సామర్థ్యం మేరకు నీరు చేరుతుందని తెలిపారు. ఫ్లడ్ ఫ్లో 24000 క్యూసెక్కులు పెంచడానికి టైం పడుతుందని తెలిపారు టెంపుల్ టూరిజం పార్కుల ఏర్పాటు చేయడానికి నాలికలు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు. రెవిన్యూ అధికారులు ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్ సిబ్బంది ఎప్పటికప్పుడు అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్ష క్యూసెక్కుల పైన నీరు దాని ప్రభావం ఉంటుందని అన్నారు. ఆనం సంజీవరెడ్డి తెనాలి ద్వారా కరువు పీడిత ప్ర మండలాలైన మర్రిపాడు వింజమూరు దుత్తలూరుకు. నీటిని అందజేసే పనులు ప్రారంభించినట్లు తెలిపారు హై పవర్ కెనాల్ ద్వారా 60 నుంచి 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నదని అందులో భాగంగా పెంచడం దీపం 2 కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఇవ్వడం స్త్రీ శక్తి తల్లికి వందనం డొక్కా సీతమ్మ అజ్జీ అన్న భోజనం వంటివి ఉన్నాయన్నారు ల్యాండ్ టైటిలింగ్ రద్దుచేసి రైతులకు మంచి జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరి, సోమశిల ఎస్ ఈ వెంకటరమణారెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి పావని, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు విజిట్ చేసి అక్కడ పరిస్థితులను అంచనా వేసి అవసరమైన మరమ్మతులు చేయాలని దేవాదాయ శాఖ మాత్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి సంబంధిత మండల అధికారులను ఆదేశించారు.



**సెప్టెంబర్ 14 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ఆదివారం ఆత్మకూరు గురుకుల పాఠశాలలో ప్రబలిన జ్వరాలపై ఆయా శాఖ మండల అధికారులతో సోమశిల జలాశయం వద్ద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ అండ్ హెల్త్ విద్యాశాఖ రెవెన్యూ మరియు తదితర శాఖలు ఇది అత్యవసర పరిస్థితిగా భావించి సమన్వయంతో పని చేయాలన్నారు. ల్యాబ్ రిపోర్టులు దృష్ట్యా ఆత్మకూరులో ఫ్లోరైడ్ కంటెంట్ ఎక్కువగా ఉన్నట్లు నివేదిక వచ్చిందని ఆయన అన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్, మరియు రెసిడెన్షియల్ పాఠశాలలో వసతులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సంబంధిత శాఖల ఎస్ ఈ లు ఆయా మండలాధికారులను అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా దేశాలు జారీ చేయాలన్నారు. వీలైనంతవరకు సమస్యలను అక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అన్ని మండలాధికారులకు 15 వ ఫైనాన్షియల్ కమిషన్ ద్వారా నిధులు అందాయని ఆ నిధులను సక్రమంగా వినియోగించాలన్నారు. పంచాయతీరాజ్, ఎంపీడీవోలు, డి ఎల్ డి ఓ లు తదితరులు వారి వారి శాఖల పరిధిలో ఉన్న నిధులను వినియోగించి సమస్యలను పరిష్కరించాలన్నారు. డయేరియా, మలేరియా వంటి జ్వరాలు రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఒకటి రెండు రోజులు లోపల అవసరమైన శానిటేషన్ చర్యలు తీసుకుని వ్యాధులు ప్రబలకుండా చూడాలని ఆయన సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సోమ మంగళ వారాలలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న నేపథ్యంలో కాన్ఫరెన్స్ ముగిసే నాటికి మంచి రిజల్ట్స్ చూపించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే వైద్య అవసరాల నిమిత్తం కార్పొరేట్ హాస్పిటల్ సేవలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సమస్యల ఎస్ ఈ వెంకటరమణారెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి పావని, ఇది శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల పంపిణీ పారదర్శకంగా ఉండాలి



**బాపట్ల సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రైతుల అవసరాలకు అనుగుణంగా సకాలంలో యూరియా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులు ఆదేశించారు. కర్లపాలెం మండలం పెద్దగొల్లపాలెం పంచాయతీలో యూరియా పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ రైతులకు అవసరమైన మేరకు యూరియాను సకాలంలో పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. యూరియా ఎక్కడ పంపిణీ చేస్తారో ముందుగానే రైతులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు . రైతు ఎన్ని ఎకరాల్లో పంటలు వేశారో దానికి తగ్గట్టుగానే యూరియా ఇవ్వాలని సూచించారు. ఎరువుల కొరత లేదా అధిక ధరలు ఉంటే రైతులు కంట్రోల్ రూమ్ 82470 40131కు ఫిర్యాదు చేయాలని చెప్పారు . యూరియా పంపిణీ వివరాలను ప్రతిరోజూ రిజిస్టర్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి. గ్లోరియా, వ్యవసాయ శాఖ ఏడీలు అన్నపూర్ణ, ధనరాజ్, ఎంపీడీఓ ఏ. శ్రీనివాస్ రావు, ఎంఏవో సుమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 16న కొనకొండ్ల గ్రామంలో జిల్లా జూనియర్ బాల బాలికల కబడ్డీ సెలక్షన్స్

**గుంతకల్లు సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):** ఈ నెల 16న జిల్లా జూనియర్ బాల బాలికల కబడ్డీ సెలక్షన్స్ భారతి పబ్లిక్ స్కూల్ కొనకొండ్ల గ్రామం నందు సెలక్షన్స్ నిర్వహిస్తున్న ట్లు ఉమ్మడి అనంతపురం జిల్లా అసోసియేషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్కడ సెలెక్ట్ అయిన వారు ఈ నెల 22, 23, 24, 25వ తేదీలలో విజయవాడలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరగబోయే అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల్లో పాల్గొంటారు. వివరాలకు 9441053041, 9966224669 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## శ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవాలయంలో 65 పుట్టినరోజు జరుపుకున్న వెంకటా చలపతి వరలక్ష్మీ దంపతులు



**గుంతకల్లు సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నందు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన గుంతకల్లుకు చెందిన ప్రముఖ రిటైర్డ్ తాసిల్దారి వెంకటా చలపతి వరలక్ష్మీ దంపతులు వారి కుటుంబ సభ్యులతో శ్రీలక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం నందు 65 పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్నదాన ఆశ్రమానికి ఒక్కరోజు అన్నదాన కార్యక్రమానికి 5116/-రూపాయలు విరాళం అందించారు.కుమారుడైన రాకేష్ ,వెంకటాచలపతి మాట్లాడుతూ దేవస్థానం చాలా అద్భుతంగా ఉంది.శ్రీ లక్ష్మీనారాయణ స్వామి భూమి పూజ నుంచి దేవస్థా నం నిర్మాణం పూర్తి అయ్యేవ రకు నేను క్రి! శే! తలారి పరుశురాముడు దేవస్థానంలో జరిగే అన్ని కార్యక్రమంలో పాల్గొన్నాను పరశురాముడు ఎక్కడికి వెళ్ళలేదు ఇక్కడే మనమధ్య ఉన్నారని తెలిపారు.తలారి తేజ మాట్లాడుతూ రిటైర్డ్ తాసిల్దార్ వెంకటాచలపతి ఎన్నో పాటలు పాడి గాన గంధర్వ్ డు అని పేరు తెచ్చుకున్నారు. ప్రస్తుతం పింఛన్ ఆఫీసులో గౌరవ అధ్యక్షులుగా ఇప్పుడు పని చేస్తున్నా చలపతి కి దేవస్థానం నందు పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు.వీరి వీరి కుటుంబ సభ్యులకి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి దివ్య ఆశీస్సులు ఉండాలని మనసారా స్వామి అమ్మవారి ని కోరుకున్నారు.ప్రతి ఒకరు పిల్లలు పుట్టిన రోజు పెళ్లి రోజు నూతన ఉద్యోగాలు మన ఇంటిలో ఏవైనా శుభకార్యలు ఉండచో నిత్య అన్నప్రకారంలో వందల మందికీ మీ కుటుంబ సభ్యులు చేతులు మీదుగా అన్న ప్రసాదం చేసుకొనవచ్చు ను.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లికార్జున స్వామి,మురళి, శివరత్న హనుమంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ దివస్ కార్యక్రమం




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ శాఖ ఆధ్వర్యంలో హిందీ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ శాఖ అధ్యక్షులు డాక్టర్ శ్రీదేవి మాట్లాడారు. హిందూ దివస్ యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్ మధుసూదన రావు మాట్లాడుతూ హిందీ భాష లాంగ్వేజ్ ఆఫ్ యూనిటీ అని అభివర్ణించారు. హిందీ భాష నేర్చుకోవడం వల్ల దేశంలో ఎక్కడికైనా వెళ్ళి బ్రతకవచ్చునన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థి హిందీ లాంగ్వేజ్ తప్పనిసరిగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వాసుదేవ రావు,బోధన ,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతి సామ్రాట్ సోమిరెడ్డి - వైకాపా నాయకులు




**సెప్టెంబర్ 14 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పొదలకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై మండిపడ్డ సర్వేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. వైసీపీ రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ ఆవుల తులసిరామ్ యాదవ్ మాట్లాడుతూ: – నాలుగు సార్లు ఓడిపోయి, గాలిలో గెలిచిన వ్యక్తి సోమిరెడ్డి. – మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు, సోమిరెడ్డికి వెంకటాచలం మండలంలో గ్రావెల్ త్రవ్వకాలకు అనుమతులు చూపించాలని సవాల్ విసిరారు. – అనుమతులు చూపించలేక, సవాలు స్వీకరించే సత్తా లేక, సోమిరెడ్డి మా నాయకుడిపై లేనిపోని మాటలు మాట్లాడుతూ, తన చెంచాలచేత మాట్లాడించడం సరైన పద్ధతి కాదు. – గ్రావెల్ తవ్వకాల అనుమతులు చూపించడానికి సోమిరెడ్డికి ఎందుకు భయం. – రాజకీయ కక్షతో మా నాయకుడు కాకాణి పై సోమిరెడ్డి అక్రమ కేసులు పెట్టించాడు. – మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి పై పెట్టిన ఏ ఒక్క కేసు నిలబడదు న్యాయం ఖచ్చితంగా గెలుస్తుందని టిడిపి నాయకులు గుర్తుంచుకోవాలి. – రాముడు కూడా అరణ్యవాసం చేశారు, ఆయనను అందరూ దేవుడిగా భవిస్తారన్న విషయం సోమిరెడ్డి, సోమిరెడ్డి చెంచాలు గుర్తుంచుకోవాలి. – గోవర్ధన్ రెడ్డి గారు ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, ఆయనపై అక్రమ కేసులు పెడితే, ప్రజల సమస్యల కోసం జైలుకు వెళ్లి, అరణ్యవాసం చేసిన మా దేవుడు. – మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లిలో అవినీతిపై అడిగిన సిబిఐ ఎంక్వైరీ కి అధికారంలో ఉన్న సోమిరెడ్డి ఎందుకు భయపడుతున్నాడు. – సిబిఐ ఎంక్వయిరీ వేస్తే ఎవరు దోషులో, ఎవరు నిర్దోషులో తేలుతుంది. – సోమిరెడ్డి తన చెంచాల చేత కాకాణి గోవర్ధన్ రెడ్డి గారి పై అనుచితంగా మాట్లాడిస్తున్నాడు. – సర్వేపల్లి నియోజకవర్గంలో ఏ గ్రామంలోకి వెళ్లిన గోవర్ధన్ రెడ్డి గారి హయాంలో జరిగిన అభివృద్ధి కంటికి కట్టినట్లు కనిపిస్తుంది – కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా, జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా, గోవర్ధన్ రెడ్డి గారి నాయకత్వంలో సర్వేపల్లి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందింది. – గాలి మాటలు మాట్లాడుతున్న సోమిరెడ్డి సోమిరెడ్డి చెంచాలు తమ మనస్సాక్షిని ఒకసారి ప్రశ్నించుకోవాలి. – సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు చేస్తున్న అవినీతిని చూసిన సర్వేపల్లి ప్రజలు 2029 ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. – అధికారాన్ని అడ్డుపెట్టుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిననాయకులు ప్రతి ఒక్కరిపై కక్షపూరితంగా కేసులు పెడుతున్నారు. – సర్వేపల్లిలో సోమిరెడ్డి సోమిరెడ్డి అనుచరులు చేస్తున్న అక్రమాలను చూసి ప్రజలు విస్తుపోతున్నారు. – సొంత తెలుగుదేశం పార్టీ నాయకుల నుండి భాగాలు అడుక్కుంటున్న వ్యక్తి సోమిరెడ్డి. – అధికారం ఉందన్న ఒక్క కారణంతో సోమిరెడ్డిని భరిస్తున్నామని సొంత టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలే గుసగుసలాడుతున్నారు. – సోమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి గారు విసిరిన సవాలును స్వీకరించి గ్రావెల్ త్రవ్వకాలకు సంబంధించి,అనుమతులు చూపించాలి. – సోమిరెడ్డి సమయం తేదీ ఖరారు చేస్తే, మా నాయకుడితో పాటు మేము కూడా గ్రావెల్ ఎత్తిన ప్రదేశాలను పరిశీలిస్తాం. – అలా కాదని పోలీసులను అడ్డుపెట్టుకొని మమ్మల్ని ఆపేందుకు ప్రయత్నిస్తే మీ తాటాకు చప్పులకు భయపడేవారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎవరూ లేరు. – ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందనే విషయాన్ని తెలుగుదేశం నాయకులు తెలుసుకొని మాట్లాడితే మంచిదని హితవు చెబుతున్నాం. – 2029 ఎన్నికల్లో గోవర్ధన్ రెడ్డి గారికి సర్వేపల్లి ప్రజలే సైనికులుగా నిలబడి భారీ మెజారిటీతో గెలిపించుకుంటారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. మైనారిటీ నాయకుడు అంజద్ భాషా మాట్లాడుతూ.. – పొదలకూరులోని సోమిరెడ్డి చెంచాలకు మా నాయకుడు గోవర్ధన్ రెడ్డి గారి గురించి మాట్లాడే అర్హత, స్థాయి లేదు. – అవినీతి సామ్రాట్, దోపిడీ లో నెం.1 శాసనసభ్యుడు సోమిరెడ్డి పై మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు సవాల్ విసిరితే, స్వీకరించలేక చెంచాల చేత ఎందుకు మొరిగిస్తున్నాడు. – సోమిరెడ్డికి లేని చురుకు చెంచాలకు ఎందుకు! – గ్రావెల్ తవ్వకాలపై, సర్వేపల్లి అవినీతి పై సిబిఐ విచారణ చేయించమంటే సోమిరెడ్డి ఉలిక్కి పడుతున్నాడు. – గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు ఉంటే చూపించమని అడిగితే, సోమిరెడ్డి తన చెంచాల చేత మా నాయకుడిపై లేనిపోని ఆరోపణలు చేయిస్తున్నాడు. – జిల్లా రాజకీయాలలో అరుదైన వ్యక్తి మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు. – భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సర్వేపల్లి నియోజకవర్గంలో ఏ శాసన సభ్యుడు చేయని విధంగా, అభివృద్ధి చేసి చూపించిన వ్యక్తి మా నాయకుడు గోవర్ధన్ రెడ్డి గారు. – సోమిరెడ్డి చెంచాలు గోవర్ధన్ రెడ్డి గారి పై మాట్లాడే మాటలు విని సభ్య సమాజం అసహ్యించుకుంటుంది. – రాజకీయ కక్షతో గోవర్ధన్ రెడ్డి గారిపై పెట్టిన ఏ ఒక్క కేసునైనా నిరూపించగలరా! అని సోమిరెడ్డి చెంచాలకు సవాలు విసురుతున్నా.. – సోమిరెడ్డి కక్షతో పెట్టిన అక్రమ కేసుల వలనే కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు జైలుకు వెళ్లారు. – గోవర్ధన్ రెడ్డి గారు శిక్ష పడి జైలుకు వెళ్లలేదన్న విషయం సోమిరెడ్డి చెంచాలు గుర్తుంచుకోవాలి. – రేపటి రోజు ఒకటి ఉంటుందని టిడిపి నాయకులు గుర్తుంచుకోవాలి. నేడు అక్రమ కేసులు పెట్టి రాక్షస ఆనందం మీరు పొందవచ్చు. – కూటమి ప్రభుత్వంలో సర్వేపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిపై సిబిఐ ఎంక్వయిరీ వేయమంటే అధికారంలో ఉండి కూడా ఎందుకు సోమిరెడ్డి వెనకడుగు వేస్తున్నాడు. – సోమిరెడ్డి వెనక్కి తగ్గటం చూసి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను తన తప్పును ఒప్పుకున్నట్లుగా ప్రజలు భావిస్తున్నారు. – గోవర్ధన్ రెడ్డి గారి ఏ అభివృద్ధి చేయలేదని అబద్ధాలు మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు తమ మాటకు కట్టుబడి నిలబడతారా! – పొదలకూరులో మీరు సభలు పెట్టే రోడ్డు కూడా వేయించింది గోవర్ధన్ రెడ్డి గారే అని గుర్తుపెట్టుకోవాలి. – గోవర్ధన్ రెడ్డి గారు శాసనసభ్యునిగా మంత్రిగా ఏ నియోజకవర్గంలో జరగని అభివృద్ధి సర్వేపల్లిలో చూసి అందరూ ఆశ్చర్యపోయారు. – పూటకో మాట మాట్లాడే సోమిరెడ్డి చెంచాల మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు. – సోమిరెడ్డి గానీ, తన క్యాడర్ గానీ కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో ప్రజలను ఆదుకోవడానికి నియోజకవర్గంలో ఎక్కడ కనిపించలేదు. – ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు ఎక్కడ ఇబ్బందులు పడకుండా చూసుకున్న ప్రజా నాయకుడు మా గోవర్ధన్ రెడ్డి గారు. – ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పనిచేస్తున్న నాయకుడు గోవర్ధన్ రెడ్డి గారు. – సోమిరెడ్డి, మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు వివిసిరిన సవాల్ ను స్వీకరించి, సమాధానం చెప్పి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. జిల్లా యస్.సి.సెల్ జనరల్ సెక్రెటరీ జనార్దన్, బిసి సెల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ కిరణ్, రాష్ట్ర బూత్ కమిటీల విభాగం సంయుక్త కార్యదర్శి నరేష్ నాయుడు, మనుబోలు మండల వైసిపి యువ నాయకులు ప్రభాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ పట్టణంలో వైభవంగా స్టేట్ ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంక్షేమ సేవ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బద్వేల్ సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి న్యూస్)** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టు సంక్షేమ సేవా సంఘం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు కడప/ అన్నమయ్య ఉమ్మడి జిల్లాలో పలువురు జర్నలిస్టుతో కలిసి ఆదివారం బద్వేల్ పట్టణంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో రాష్ట్ర కన్వీనర్ రవికుమార్ మరియు కోకన్వీనర్ల ఆదేశాల మేరకు బద్వేల్ పట్టణంలో వైభవంగా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాలలోని పలువురు జర్నలిస్టులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు, ముందుగా ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, పత్తి హేమలత, పుష్పలత, వల్లంకొండు ధనలక్ష్మి, అక్కిసెట్టి జ్యోతిర్మయి, కొండపల్లి సుగుణ, లక్ష్మీకాంతమ్మ సముద్రాల పద్మావతి ల ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టుల తో కలిసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం అమ్మవారి ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో హాజరైన పలువురు మహిళలకు శాలువాతో సత్కరించడం జరిగింది, అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, మాజీ అధ్యక్షులు కె.వి సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి వెంకట సాయి కృష్ణ, ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, సీనియర్ న్యాయవాది పి,వి,ఎన్ ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కనుమరుల పూటీ ప్రసాద్, శ్రీ రాచపూడి నాగభూషణం కళ్యాణ మండపం అధినేత డాక్టర్ రచపూడి దిలీప్ కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పెసల నాగరాజ ఫౌండేషన్ నిర్వాహకులు పెసల నాగరాజు, వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమల శెట్టి సిద్దయ్య, చాటుకొండు వెంకటసుబ్బయ్య తో పాటు పలువురు పాల్గొన్న వారికి సాధర్వంగా ఆహ్వానం పలికి శాలువా తో పలువురిని జర్నలిస్టులు వారిని సత్కరించారు, అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి జర్నలిస్టులను వారి సేవలను అభినందిస్తూ పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు శాలువాతో సత్కరించడం జరిగింది, అలాగే ఉమ్మడి జిల్లాలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హాజరైన పలువురికి శివా టెక్స్ టైల్స్ యజమాని తులసి వెంకట శివ నారాయణ, పావని టెక్స్ టైల్స్ యజమాని కోట మధుసూదన్ సహకారంతో పలువురికి పట్టు పంచ, పట్టు టవలను పలువురికి అందజేశారు, జర్నలిస్ట్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు మాట్లాడుతూ స్టేట్ ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంక్షేమ సేవా సంఘం అనే కమిటీని కన్వీనర్ రవికుమార్, మరియు కో కన్వీనర్స్ ఒక నామకరణం చేయడం ఎంతో సంతోషకరమన్నారు, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వారిదలా పని చేసే జర్నలిస్టులు సేవలు మరువ లేనివన్నారు, ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి మండలం, ప్రతి నియోజకవర్గ స్థాయిలో ఆర్యవైశ్య జర్నలిస్టులను గుర్తించి ఒక వేదిక పైకి ఆహ్వానం పలికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం అనేది చాలా గొప్ప సంకల్పమని పలువురు వక్తలు కన్వీనర్ కోకన్వీనర్లకు వారు అభినందనలు తెలిపారు, కడప అన్నమయ్య జిల్లాలలో పనిచేసే జర్నలిస్టులకు ఏ అవసరం వచ్చిన తాము ఎల్లవేళలా వారికి చేయూతనిచ్చే విధంగా అందుబాటులో ఉంటామన్నారు,సమిష్టి కృషి తో మరికొందరు కూడా ఆర్యవైశ్యులు జర్నలిస్టులుగా ముందుకు వచ్చి మనలో మనకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేయాలన్నారు,అమ్మవారి ఆశీస్సులతో మీ సంఘం దిన దిన అభివృద్ధి చెందాలని పలువురు ఆశీర్వదించారు, అనంతరం కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాల ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఇంచార్జ్ వల్లంకొండు వెంకటరమణ, చలపాటి రవికుమార్ తోపాటు పలువురు మాట్లాడుతూ కలం కౌంటర్ అధినేత రవికుమార్ గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రతి మండల స్థాయిలో ఉన్నటువంటి ఆర్యవైశ్య జర్నలిస్టులను గుర్తించి ఒక గ్రూపులోకి చేర్చి ఒక వేదిక పైన కలవాలని దృఢ సంకల్పంతో గత నెల 31వ తారీఖున పెనుగొండలోని అమ్మవారి పాదాల చెంత ఆర్యవైశ్య మీడియా సోదరుల ఆత్మీయ సమావేశాన్ని



ఏర్పాటు చేయడం అక్కడ స్టేట్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం అని నామకరణం చేసి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నియోజకవర్గాలు ఆవిర్భావ దినోత్సవం వేడుకలను అంగరంగ వైభవ నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు, రాష్ట్ర కన్వీనర్ రవికుమార్, కో కన్వీనర్ దేవతి భగవత్ నారాయణ, భవిరిశెట్టి రామారావు, గోగుల శ్రీనివాసరావు, ఓబుల శెట్టి రాధాకృష్ణ దాస్, చెక్క కేశవ గారి ఆదేశాల మేరకు ఆదివారం కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాలైన బద్వేల్ పట్టణంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం కనుల పండగగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా బద్వేల్ జర్నలిస్ట్ సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఆవిర్భావ సంబరాలలో ప్రత్యేక కేక్ కట్ చేసి పలువురికి స్వీట్ తినిపించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురికి ప్రత్యేక విందు నిర్వహించడం జరిగింది. ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో చీదేళ్ల సుబ్బారావు, కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, చెవుల జయప్రసాద్, నేలపాటి లక్ష్మీనారాయణ,తల్లం సుధాకర్, మెంటా వెంకట నాగేంద్ర, ప్రసాద్, కొణిజేటి చంద్రశేఖర్, చిదెల్ల వెంకటసుబ్బయ్య, సతీష్, రామకృష్ణ, మోటపోతుల శివకుమార్, అంబటి వెంకట బాలాజీ బైసాని కిరణ్ కుమార్ తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సెయింట్ యూజెన్ పాఠశాల నందు హిందీ ప్రాథమిక పరీక్ష



**తాళ్లపూడి, 14 సెప్టెంబర్, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి లో ఉన్న సెయింట్ యూజెన్ పాఠశాల నందు ఆది వారం హిందీ ప్రాథమిక పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు సెయింట్ యూజెన్ పాఠశాల సెంటర్ కావడం విశేషం. ఈ పరీ క్షలో100విద్యార్థులుపాల్గొన్నారని ఈ పరీక్షకు హిందీ మాస్టర్ జయం తు విద్యార్థుల ను పరీక్షకు సిద్ధంచేసినట్లు అంతే కాకుండా విద్యార్థులకు మన దేశ భాష అయిన హిందీ భాష ను నేర్పించా లని వాళ్ళకి హిందీ భాష పట్ల ప్రావిణ్యం తెప్పి స్తామని ప్రిన్సిపల్ ఫాదర్ జాన్ (బిట్టో) తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ ఆరోన్ మాట్లాడు తూ హిందీభాషమాత్రమే కాకుండా పాఠశాల విద్యార్థులకు తెలుగు మరియు ఇంగ్లీషు భాషల లో ప్రావిణ్యం కోసం కృషి చేస్తున్నా మని అన్నారు.ఆంగ్లభాష పాఠశాల అయినప్పటికీ విద్యార్థులకు తెలుగు మరియు హిందీ భాషలలో ప్రావిణ్యం తెప్పించాలన్న వారి కొరిక గొప్పదని విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు.ఈపరీక్ష హిందీ బోర్డ్ నుండి కోఆర్డినేటర్ గా విచ్చేసి న కోటి పర్యవేక్షణలో జరిగింది

## మాజీ స్పీకర్ తమ్మినేనిను కలిసిన పల్ల అచ్యుత రావు


**– జిల్లా సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియామకం పట్ల అభినందనలు తెలిపిన తమ్మినేని**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** మాజీ స్పీకర్ ,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం ను పొందూరు మండలం దల్లవలస గ్రామానికి చెందిన పల్ల అచ్యుత రావును ఆదివారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఇటీవల పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జిల్లా సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించడం పట్ల తమ్మినేని అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## టీడీపీ పార్టీ నుండి వైసీపీ లోకి పలువురి చేరిక

**– పార్టీ కండువా కప్పి స్వాగతం పలికిన రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట గోపాల సత్యన్నారాయణ**





**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస నియోజకవర్గం పరిధిలోని పురుషోత్తపురం గ్రామానికి చెందిన కొంచాడ కృష్ణ, వాసుదేవరావుతో పాటు పలువురు కుటుంబాలు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి , విజయనగరం పార్లమెంట్ పరిశీలకులు కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ గారి సమక్షంలో తన నివాసం వద్ద అధికార టీడీపీ నుండి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువ వేసి సత్యన్నారాయణ పార్టీలోకి ఆహ్వానించారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## సూర్యలంక బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే



**బాపట్ల సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఈనెల 26 నుండి 28 వరకు సూర్యలంక బీచ్‌లో జరగనున్న బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదివారం పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ, బీచ్ ఫెస్టివల్ సందర్భంగా పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా పార్కింగ్ ప్రదేశాలు, సభా ప్రాంగణం, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి, పౌర సరఫరాల శాఖ డిఎం శివపార్వతి, డీఎస్ఓ జలీల్ భాషా, టూరిజం అధికారి నాగిరెడ్డి, బాపట్ల ఆర్‌డిఓ గ్లోరియా, తాసిల్దార్ సలీమా,మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టాప్ గ్రేడ్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 8 రూపాయలుగా నిర్ణయం...

**సెకండ్ గ్రేట్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 7 రూపాయలుగా నిర్ణయం**

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**రైల్వే కోడూరు, సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి** సెప్టెంబర్ 15వ తారీఖున టాప్ గ్రేడ్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 08 రూపాయలుగా నిర్ణయించబడిందని సెకండ్ గ్రేట్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 07 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరైనా ట్రేడర్లు తక్కువ ధరకు అమ్మితే వారిపై ఫిర్యాదు చేసేందుకు కంట్రోల్ రూమ్ను (9573990331, 9030315951) సంప్రదించవచ్చని రైతులకు సూచించారు.

## గుంటూరు జిల్లా కొత్త ఎస్పీగా వకూల్ జిందాల్ ఐపీఎస్ బాధ్యతల స్వీకారం



**గుంటూరు సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** గుంటూరు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌గా వకూల్ జిందాల్ ఐపీఎస్ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం ఉదయం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ట్రాఫిక్, నేర నియంత్రణ, ప్రజా భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణలో ఆధునిక సాంకేతికతను వినియోగించి సమర్థవంతమైన చర్యలు చేపడతామని వివరించారు. జిల్లా ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని, ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి న్యాయం జరిగేలా కృషి చేస్తామని వకూల్ జిందాల్ ఐపీఎస్ స్పష్టం చేశారు.

# దేవాలయాల పరిరక్షణ, గోరక్షణ,స్త్రీల గౌరవం, ధర్మ గ్రంధాల సంరక్షణలో బజరంగ్దళ్ పాత్ర కీలకం





**గుంతకల్లు సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):** దేవాలయాల పరిరక్షణ,గోరక్షణ,స్త్రీల గౌరవం మరియు ధర్మ గ్రంథాల సంరక్షణలో బజరంగ్దళ్ పాత్ర కీలకం అని విశ్వహిందూ పరిషత్ జాతీయ నాయకులు గుమ్మెల్ల సత్యం అన్నారు. ఆదివారం విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమావేశాలు సెప్టెంబర్ 13 మరియు 14 తేదీలలో కసాపురం శ్రీ వాసవి కళ్యాణ మండపంలో విజయవంతంగా జరిగాయి.ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 16 జిల్లాల నుండి ముఖ్య కార్యకర్త లు పాల్గొన్నారు. ఈ సందర్భం గా విశ్వహిం దూ పరిషత్ జాతీయ నాయకుడు గుమ్మెల్ల సత్యం మాట్లాడుతూ వచ్చే ఆరు నెలల కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు.బజరంగ్ దళ్ పాత్ర యువతను సమా జంలో ధార్మికంగా నడిపించే దిశగా ఉండాలని,దేవాలయా ల పరిరక్షణ,గోరక్షణ,స్త్రీల గౌరవం మరియు ధర్మగ్రంథాల సంరక్షణ అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. రాష్ట్రకార్యద ర్శి కోటేశ్వరరావు మరియు రాష్ట్ర సంఘటన కార్యదర్శి జీ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు, డ్రగ్స్కి,గంజాయి వంటి అనా రోగ్యకర అలవాట్లకు దూరంగా ఉండాలని,"నసముక్త భారత్" సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.సరైన మార్గంలో నడిచి కుటుంబ బంధాలను,భారతీయ విలు వలను కాపాడితే దేశం ఉన్నత స్థాయికి ఎదుగుతుందని ఆయన అన్నారు.అలాగే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశాఃలో క్షేత్ర బజరంగ్ దళ్ కన్వీనర్ వీరకుమార్ స్వామి (బెంగళూరు),రాష్ట్ర కన్వీనర్ సందీఫ్, రాష్ట్ర కో-కన్వీనర్ కసాపురం రవి, వివిధ జిల్లాల నుండి వచ్చిన జిల్లాకార్యకర్తలు గుంతకల్లు నగర ప్రకండ అధ్యక్షులు మాణిక్చంద్ కార్వా, కే. రఘురాం, ఏ.రవికుమార్,కే. మహేష్,కె.హనుమేష్,ఎం. వెంకట సుబ్బయ్య, బి.క్రాంతి, కోనంకి బిందు,పరిమళ ఆచారి, లింగుట్ల అశ్విని, మధుమతి,కసాపురం కార్యకర్తలు మహేష్, విష్ణు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# చెర్లోపల్లి సమస్యలపై 15 నుండి 22 వరకు దశల వారీ పోరాటం

**ఈనెల 22న కడప కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఎం ఆందోళన.**
**సీపీఎం కడప నగర కార్యదర్శి రామమోహన్**



**వైయస్సార్ కడప జిల్లా సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి** కడప నగరం శివారు ప్రాంతంలో వున్న చెర్లోపల్లి రహదారి, స్మశానం, విద్యుత్, డ్రైనేజ్, మంచి నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశల వారీగా పోరాటాలకు సన్నద్ధమవుతున్నట్టు ఆపార్టీ కడప నగర నేతలు పేర్కొన్నారు.అందులో భాగంగా ఈనెల 22వ తేదీ సోమవారం ఉదయం కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టాలని తమ పార్టీ నిర్ణయించిందని సిపిఎం నగర కార్యదర్శి ఎ .రామమోహన్, జిల్లా కమిటీ సభ్యుడు బి. దస్తగిరిరెడ్డి, నగర కమిటీ సభ్యులు పి .చంద్రారెడ్డి, పార్టీ తెలియజేశారు.ఆదివారం నాడు కడప నగరంలోని మృత్యుంజయ కుంటలో ఉన్న సిపిఎం నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చెర్లోపల్లి లేఔట్లో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని అధికారులు అందరికీ వినతి పత్రాలు ఇచ్చినా రెవెన్యూ, హౌసింగ్ అధికారులు మా పరిధిలో లేదని, కార్పొరేషన్ అధికారులు తమకు సంబంధించిన అంశం కాదని, హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యంతో వాయిదాలు వేస్తున్నారని వారన్నారు. కాలనీ ఏర్పడి 17 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటివరకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. ఈనెల 15 నుండి 21 వరకు వివిధ రూపాల్లో పర్యటనలు, ప్రచారం పెద్ద ఎత్తున చేపట్టాలని నిర్ణయించామన్నారు. వర్షం వస్తే ప్రజలు కాలనీలోకి వంక దాటుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, అక్కడ రహదారి నిర్మించాలని కోరుతున్నా స్పందించడం లేదన్నారు.సామాన్య ప్రజలు నివసించే కాలనీల పట్ల కనీస స్థాయిలో స్పందన లేదని వారన్నారు.వర్షాకాలంలో ప్రజలు కాలనీలోకి వెళ్లేందుకు ఇబ్బందులు పడకుండా తక్షణమే రహదారి ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు ఏమాత్రం కాలయాపన చేయకుండా సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఈనెల 22వ తేదీ సోమవారం కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనకు ప్రజానీకం పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. అప్పటికి పరిష్కారం కాకపోతే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలుపుకుని పోరాటాన్ని తీవ్రతరం చేస్తామన్నారు.

# మున్సిపాలిటీల్లో ఇళ్ల లబ్ధిదారులకు ముప్పుతిప్పలు



**ఇల్లెందు :** భద్రాద్రి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో బేస్మెంట్ల నిర్మాణాలు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడత రూ.లక్ష బిల్లు ఇంకా మంజూరు కాలేదు. దీంతో లబ్ధిదారులందరూ ముప్పుతిప్పలు పడుతున్నారు. నిర్మాణాలు పూర్తిచేసి 50 రోజులవుతున్నా మొదటి విడత బిల్లులు జమ కాకపోవడంతో తదుపరి నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. దీంతో అప్పటికే ఉన్న పాత ఇళ్లను కూల్చివేసి కొత్తగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు.. ఆ పక్కనే గుడారాలు వేసుకొని నివసిస్తున్నారు. ఇటీవలి వర్షాలకు వారు ఆ గుడారాల్లో అష్టకష్టాలు పడుతున్నారు. మొదటి విడత బిల్లులు వస్తే తదుపరి నిర్మాణాలను వేగిరం చేసి త్వరగా గృహప్రవేశాలు చేసుకోవచ్చునుకున్న లబ్ధిదారులకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది. ప్రభుత్వం పెట్టిన షరతులు, హౌసింగ్ అధికారులు చెబుతున్న కారణాలు లబ్ధిదారులకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. 'అన్ని తిప్పలు పెట్టేకంటే అసలు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోయినా మంచిదేమో' అనుకుంటూ అరిగోస పడుతున్నారు. పేదల సొంతింటి కలను తామే నిజం చేస్తామంటూ గొప్పలకు పోయిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. నిబంధనల పేరుతోనూ, బిల్లుల జాప్యంతోనూ లబ్ధిదారులకు చుక్కలు చూపిస్తోంది. ముఖ్యంగా మున్సిపాలిటీల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారుల గోస అంతా ఇంతా కాదు. భద్రాద్రి జిల్లాలో కొత్తగూడెం (పాల్వంచతో కలిపి మున్సిపల్ కార్పొరేషన్), ఇల్లెందు, మణుగూరు, అశ్వారావుపేట మున్సిపాలిటీలున్నాయి. వీటిల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల్లో 241 మంది బేస్మెంట్ లెవెల్ వరకూ నిర్మాణాలు పూర్తిచేశారు. అయితే, ప్రభుత్వ నిబంధనల ప్రకారం బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన (యాప్లో ఫొటోను అప్లోడ్ చేశాక) వారం రోజుల్లోనే (అంటే ప్రతీ సోమవారం) ప్రతి లబ్ధిదారుడికీ మొదటి విడత కింద రూ.లక్ష బిల్లు అతడి బ్యాంకు ఖాతాలో జమ కావాల్సి ఉంది. కానీ మున్సిపాలిటీల్లోని లబ్ధిదారులు బేస్మెంట్ లెవెల్ నిర్మాణాలు పూర్తిచేసి 50 రోజులవుతున్నా మొదటి విడత బిల్లులు మాత్రం ఇంత వరకూ మంజూరు కావడం లేదు.

**మున్సిపాలిటీల డేటా ఆన్లైన్లో లేదట..**

పట్టణాల్లో బేస్మెంట్ లెవెల్ నిర్మాణాలు పూర్తయినప్పటికీ మొదటి విడత రూ.లక్ష బిల్లు రాకపోవడంతో తదుపరి నిర్మాణాలు నిలిచిపోయాయి. అయితే, తాము బేస్మెంట్ నిర్మాణాలు పూర్తిచేశామంటూ 50 రోజులుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా.. వారు అనేక కారణాలు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీల్లోని ఇందిరమ్మ ఇళ్ల డేటా ఆన్లైన్లో కన్పించడం లేదంటూ ఏఈలు చెబుతున్నారు. తన పైఅధికారిని కనుక్కుందామంటే డీఈ సుబ్రహ్మణ్యం జూలై 31న రిటైర్మెంట్ అయ్యారు. దీంతో ఈ సమస్యను ఏఈలంతా కలిసి హౌసింగ్ పీడీ దృష్టికి తీసుకెళ్లారు. అక్కడా ఆ సమస్యకు పరిష్కారం లభించలేదు. దీంతో లబ్ధిదారులంతా కలిసి తమ సమస్యను కలెక్టర్ దృష్టికి, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ కూడా ఫలితం లేకపోవడంతో లబ్ధిదారులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు.

**గడ్డ కడుతున్న సిమెంట్.. తుప్పు పడుతున్న ఐరన్..**

50 రోజులైనా బిల్లులు రాకపోవడం, తదుపరి నిర్మాణాలు ముందుకు సాగే అవకాశం లేకపోవడం వంటి కారణాలు.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మరికొన్ని తిప్పలు తెచ్చిపెడుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం తెచ్చిన సిమెంట్ బస్తాలు.. ఇటీవలి వర్షాలకు, తేమకు గడ్డ కడుతున్నాయి. ఆరు బయట ఉంచిన ఐరన్ కూడా వర్షాలకు తడిచి తుప్పు పడుతోంది. దీంతో తుప్పు పట్టిన ఇనుము పటిష్టతను కోల్పోవడం, గడ్డ కట్టిన సిమెంట్ పనికి రాకపోవడం వంటి కారణాలతో పేదలైన లబ్ధిదారులు ఆర్థికంగా కూడా నష్టపోవాల్సి వస్తోంది. ఇప్పటికే అప్పులు తెచ్చుకొని బేస్మెంట్లు నిర్మించుకున్న నిరుపేదలకు.. బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం చేస్తున్న ఆలస్యం మరిన్ని ఇబ్బందులను, మరింత నష్టాన్ని తెచ్చిపెడుతుండడం గమనార్హం.

**బిల్లులు వస్తేనే కదా ఇంటి నిర్మాణం పూర్తయ్యేది?**

నాకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రారంభించి బేస్మెంట్ లెవెల్ పూర్తిచేశాను. ఆ వెంటనే మొదటి విడత బిల్లు జమ చేస్తే తదుపరి నిర్మాణ పనులు ప్రారంభించేదాన్ని. కానీ 45 రోజులవుతున్నా ఇంత వరకూ నాకు మొదటి విడత రూ.లక్ష బిల్లు మంజూరు కాలేదు. రోజూ ఎదురుచూస్తున్నాను. మా వద్ద ఉన్న డబ్బులతో బేస్మెంట్ నిర్మించాము. ప్రభుత్వం ఈ బిల్లు ఇస్తేనే కదా ఆపైన పనులు మొదలు పెట్టేది? ఏదీ లేకపోవడంతో తెచ్చిన సిమెంట్ను, ఐరన్ను కాపాడుకోలేకపోతున్నాము.

## బాపట్ల జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బి. ఉమామహేశ్వర్కు జర్నలిస్టుల శుభాకాంక్షలు



**బాపట్ల సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా కొత్త ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ని బాపట్ల జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పొద్దుకూరి ధనరాజ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు ఎస్పీ కార్యాలయానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు పొద్దుకూరి ధనరాజ్ మాట్లాడుతూ, జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ నేరాలను అరికట్టడంలో ఎస్పీ తీసుకుంటున్న నిర్ణయాలకు మీడియా వర్గాలు పూర్తిగా సహకరిస్తాయని అన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల బాధ్యత, వాటి పరిష్కారానికి కృషి చేసే పోలీస్ విభాగం మధ్య సమన్వయం అవసరమని తెలిపారు.ఎస్పీ బి. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ, జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టే వారని, వారి సూచనలు, సమాచారం పోలీస్ శాఖకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. మీడియా ద్వారా ప్రజల్లో చైతన్యం పెంచే ప్రయత్నాలు పోలీస్ శాఖ లక్ష్యాలకు తోడ్పడతాయని పేర్కొన్నారు. జిల్లా శాంతిభద్రతలు కాపాడటంలో, నేర నియంత్రణలో మీడియా సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గౌరవ సలహాదారు ఉప్పాల శ్రీనివాసరావు, బిజెపి డబ్ల్యూ ఉపాధ్యక్షుడు మేధా శ్రీనివాసరావు, మురళి, మార్పు ఆనంద్, కత్తి రాజు, జంగం దాసు, కాంద్రు సురేష్, వెంకట్,కోటేశ్వరరావు, వైయస్ రాజు,సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు

# పెన్గంగ భవన్కు కలెక్టరేట్?

**కై లాస్నగర్:** నిజాం హయాంలో నిర్మించి సుమారు ఏడున్నర దశాబ్దాల పాటు జిల్లా పాలనకు వేదికై న కలెక్టరేట్ భవనం ఇక చరిత్రకు సాక్ష్యంగా నిలిచిపోనున్నట్లు తెలుస్తోంది. శిథిలావస్థకు చేరిన ఈ భవనంలోని ఏ సెక్షన్ బ్లాక్ బాల్కనీ గురువారం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికారులతో పాటు ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. భవనాన్ని ఆర్అండ్బీ శాఖ సీఈ రాజేశ్వర్రెడ్డి శుక్రవారం పరిశీలించారు. కార్యాలయ ముందరి భాగం పటిష్టంగానే ఉన్నట్లుగా భావించినా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తరలించడమే ఉత్తమమని కలెక్టర్కు నివేదిక ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇంజినీరింగ్ అధికారుల బృందం సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేసిన నేపథ్యంలో జిల్లా పాలనాధికారి కూడా తరలింపే ఉత్తమమని భావిస్తున్నట్లు సమాచారం. ఉన్నతాధికారుల ఆదేశాలతో కలెక్టరేట్లోని ఆయా విభాగాల అధికారులు నిర్వహణకు అనువైన భవనాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. శనివారం కొన్నింటిని పరిశీలించి ఫైనల్ కూడా చేశారు. అయితే కలెక్టరేట్ తరలింపుపై మాత్రం రేపటి వరకు స్పష్టత వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. జిల్లా పాలనకు కేంద్రబిందువైన కలెక్టరేట్ను తాత్కాలికంగా పక్కనే ఉన్న ఇరిగేషన్ శాఖకు సంబంధించిన పెన్గంగ భవన్కు మార్చాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అధునాతన వసతులతో కూడిన ఈ భవనం ఇటీవలే నిర్మించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ చాంబర్లతో పాటు అన్ని సెక్షన్ల నిర్వహణకు అనుకూలంగా ఉండనున్నట్లుగా భావిస్తున్నారు. పైగా ప్రస్తుత కలెక్టరేట్కు ఆనుకునే ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు సైతం అందుబాటులో ఉండనుంది. కలెక్టర్ నిర్ణయం మేరకు కార్యాలయ తరలింపు సోమవారం వరకు స్పష్టతవచ్చే అవకాశముంది.

**కలెక్టరేట్ మార్గాల మళ్లింపు..**

కలెక్టరేట్లో కూలిన శిథిలాల తొలగింపు పూర్తి కానందున ప్రజల భద్రత దృష్ట్యా ప్ర వేశ, బయటికి వెళ్లే మార్గాలను మార్చినట్లు కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. అధికారిక కార్యక్రమాల కోసం సీపీవో, డీసీవో కార్యాలయం, కలెక్టర్ సమావేశ మందిరం, ఎస్బీఐ వైపు నుంచి ట్రెజరీ కార్యాలయానికి ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. వెనుక వైపు నుంచి ఉన్న ర్యాంపు ద్వారా డీపీఆర్వో కార్యాలయం, ఆధార్ కేంద్రానికి అనుమతించనున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజలు పోర్టికో/మెయిన్ డోర్ ద్వారా కలెక్టరేట్ కాంప్లెక్స్లోకి ప్రవేశించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

## ఉమ్మడి జిల్లాలో గణనీయంగా పెరిగిన సాగు విస్తీర్ణం

**మహబూబ్నగర్ :** పదేళ్ల క్రితం ఎటు చూసినా ఎండిన పంటలు.. బీళ్లుగా మారిన భూములు. ఫలితంగా ఉపాధి కోసం కుటుంబాలతో సహా తట్ట, బుట్ట, పార పట్టుకుని ముంబై, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు బస్సుల్లో కిక్కిరిసి వెళ్తున్న హృదయ విదారక దృశ్యాలు ఇప్పటికీ కళ్ల ముందు కదలాడుతుంటాయి. అలా వలసలకు కేరాఫ్గా నిలిచిన పాలమూరు జిల్లా హరితవనంగా మారింది. సాగునీరు లేక నెర్రెలు బారిన వ్యవసాయ భూముల్లో సిరుల పంట పండుతోంది. ఏటేటా సాగు గణనీయంగా పెరుగుతుండగా.. భూమికి పచ్చని రంగు వేసినట్లు కొత్త శోభను సంతరించుకుంది.

ఉమ్మడి పాలమూరు జిల్లాలో వానాకాలం సాగుకు సంబంధించి మొత్తంగా అన్ని పంటలు కలిపి 18 లక్షల ఎకరాలకు పైగా సాగయ్యాయి. మూడేళ్లుగా కొంత అటు ఇటుగా స్వల్పంగా లెక్కలు మారుతూ వస్తున్నాయి. 2023లో 18,24,268 ఎకరాలు కాగా.. 2024లో 18,11,953 ఎకరాల్లో పంటలు సాగైనట్లు అధికారిక రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది సాగు స్వల్పంగా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 18,07,052 ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారు. అదును దాటే సమయానికి అంటే వారం రోజుల్లో ఉమ్మడి జిల్లాలో మరో 50 వేల ఎకరాల్లో వరి నాట్లు పడే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో రైతులు ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న సాగుచేస్తున్నారు. ఏటేటా వీటి సాగు గణనీయంగా పెరుగుతూ వస్తోంది. వరి 2023 ఖరీఫ్ సీజన్లో 7,76,311 ఎకరాలు, గతేడాదిలో 8,09,784 ఎకరాల్లో సాగు కాగా.. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 7,90,515 ఎకరాల్లో సాగైంది. మరో 50 వేల ఎకరాల్లో వరి సాగు కానుండగా.. 8.40 లక్షల ఎకరాలకు చేరుకోనుంది. ఉమ్మడి పాలమూరులో 2023లో 6,67,824 ఎకరాల్లో, 2024లో 6,04,004 ఎకరాల్లో పత్తి సాగు కాగా.. ఈ ఏడాది 7,05,739 ఎకరాల్లో రైతులు తెల్లబంగారం పంట వేశారు. గతేడాదితో పోలిస్తే 1,01,735 ఎకరాల్లో పత్తి సాగు పెరిగినట్లు తెలుస్తోంది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 2023 వానాకాలంలో 1,00,816 ఎకరాల్లో, 2024లో 85,476 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేశారు. ఈ ఏడాది ఇదే సీజన్లో 1,09,708 ఎకరాల్లో మొక్కజొన్న సాగైంది. గతేడాదితో పోలిస్తే 24,232 ఎకరాల్లో మొక్కజొన్న సాగు పెరిగినట్లు స్పష్టమవుతోంది. గతేడాదితో పోలిస్తే నాగర్కర్నూల్ జిల్లాలో 28,634 ఎకరాల్లో పంటల సాగు పెరిగింది. మహబూబ్నగర్ జిల్లాలో 2,693 ఎకరాల్లో, నారాయణపేట జిల్లాలో 10,256 ఎకరాల్లో అధికంగా పంటలు సాగయ్యాయి.

## దాడి కేసులో ఐదుగురు యువకుల అరెస్ట్

**తాండూర్ :** తాండూర్ ఐబీలో పది రోజుల క్రితం జరిగిన తోపులాటలో ఓ వ్యక్తిపై దాడి చేసిన యువకులను అదుపులోకి తీసుకున్నట్లు తాండూర్ ఎస్సై డీ కిరణ్ కుమార్ తెలిపారు. తాళ్లపల్లి సృజన్ గౌడ్ అనే యువకుడు ఈ నెల 5వ తేదీన రాత్రి తాండూర్ ఐబీ చౌరాస్తాలో కొందరు వ్యక్తులు తనపై దాడి చేసి గాయపరిచారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు.ఈ కేసులో సుభద్రా కాలనీకి చెందిన అనిల్, సాయి, రాజు, నరేష్, హరిని అరెస్ట్ చేశామని, నిఖిల్ పరారీలో ఉన్నాడని తెలిపారు. వీరిపై రౌడీ షీట్లు తెరువనున్నట్లు వెల్లడించారు.

# బిజినెస్

# సన్నగిల్లిన వడ్డీరేట్ల తగ్గింపు అవకాశాలు



**ద్రవ్యోల్బణం పెరగడం వల్లనే అంటున్న ఎస్బీఐ రిసర్చ్**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13: ధరల సూచీ మళ్లీ ఎగబాకడంతో వచ్చే నెల రిజర్వు బ్యాంక్ సమీక్షలో కీలక వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలు లేవని ఎస్బీఐ తన రిసర్చ్ నివేదికలో వెల్లడించింది. ఆగస్టు నెలకుగాను రిటైల్ ధరల సూచీ రెండు శాతం పైకి ఎగబాకింది. అక్టోబర్ సమీక్షలో వడ్డీరేట్లను ముట్టుకోకపోవచ్చని, అలాగే డిసెంబర్ సమీక్షలోనూ రేట్లను తగ్గించే అవకాశాలు కనిపించడం లేదని తెలిపింది. జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆహారేతర ద్రవ్యోల్బణ సూచీ మరింత దిగిరానున్నదని అభిప్రాయపడింది. పలు రాష్ట్రాల్లో వర్షాలు అధికంగా కురియడంతో గత నెలలో ఆహార పదార్థాల ధరలు భగ్గుమన్నాయని, ముఖ్యంగా కూరగాయలు, కోడిగుడ్లు, మాంసం, చేపల ధరలు భారీగా పెరగడంతో వరుసగా తొమ్మిది నెలలుగా తగ్గుతూ వచ్చిన ధరల సూచీ మళ్లీ ఎగబాకింది. కీలక వస్తువులపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి లేదా సున్నాకు తగ్గించింది. ఈ నిర్ణయంతో ద్రవ్యోల్బణ సూచీ 25-30 బేసిస్ పాయింట్లు తగ్గే అవకాశం

## జోరుగా ఐటీ రిటర్న్‌ల ఫైలింగ్



ఐటీ రిటర్న్‌ల ఫైలింగ్ ప్రక్రియ జోరందుకుంది. 2025-26 అసెసమెంట్ ఇయర్ (ఏవై)కు సంబంధించి ఇప్పటి వరకు ఆరు కోట్లకు పైగా ఐటీ రిటర్న్‌లు దాఖలైనట్టు ఆదాయ పన్ను (ఐటీ) శాఖ శనివారం ప్రకటించింది. వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు (హెచ్‌యూఎఫ), ఆడిట్ అవసరం లేని సంస్థలు సోమవారం లోగా పెనాల్టీ లేకుండా తమ ఐటీ రిటర్న్‌లు ఫైల్ చేయవచ్చు. 'ఇప్పటి వరకు ఆరు కోట్లకుపైగా ఐటీ రిటర్న్‌లు ఫైల్ అయ్యాయి. ఫైల్ అయినా రిటర్న్‌లను ఇంకా లెక్కిస్తున్నాం. ఈ మైలురాయిని అందుకునేందుకు సహకరించిన పన్ను చెల్లింపుదారులు, వృత్తి నిపుణులకు కృతజ్ఞతలు' అని ఐటీ శాఖ సామాజిక మా?ధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేసింది. రిటర్న్‌ల ఫైలింగ్, పన్ను చెల్లింపులు, ఇతర విషయాల్లో పన్ను చెల్లింపుదారులకు అవసరమైన సాయం అందించేందుకు తమ 'హెల్ప్ డెస్క్' 24 గంటలూ పని చేస్తున్నట్టు ఐటీ శాఖ తెలిపింది. ఇంకా తమ రిటర్న్‌లు ఫైల్ చేయని వ్యక్తులు, సంస్థలు సోమవారం వరకు వేచి చూడకుండా వెంటనే తమ రిటర్న్‌లు ఫైల్ చేయాలని ఐటీ శాఖ కోరింది.

## ఫ్లిప్‌కార్ట్‌కు నష్టం.. మింత్రాకు లాభం




గత ఆర్థిక సంవత్సరంలో ఈ%-%కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఇండియా నష్టం మరింత పెరిగి రూ. 5,189 కోట్లకు చేరింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నష్టాలు రూ. 4,248 కోట్లుగా నమోదయ్యాయి. బిజినెస్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫాం టోఫ్లర్ ప్రకారం.. తాజాగా ఆదాయం రూ. 70,542 కోట్ల నుంచి 17 శాతం పెరిగి రూ. 82,787 కోట్లకు చేరింది. మొత్తం వ్యయాలు 17 శాతం పెరిగి రూ. 88,121 కోట్లకు చేరాయి.

మింత్రా లాభం జూమ్..

ఫ్యాషన్, లైఫ్‌స్టయిల్ ఈ%-%కామర్స్ సంస్థ మింత్రా డిజైన్స్ గత ఆర్థిక సంవత్సరంలో రూ. 548 కోట్ల లాభం ప్రకటించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో నమోదైన రూ. 31 కోట్లతో పోలిస్తే ఇది అనేక రెట్లు అధికం కావడం గమనార్హం. మరోవైపు, సమీక్షాకాలంలో సంస్థ ఆదాయం రూ. 5,122 కోట్ల నుంచి 18 శాతం వృద్ధి చెంది రూ. 6,043 కోట్లకు చేరింది.

## కొత్త ఉద్యోగాలకు ఓకే కానీ..
# టెకీల ఆలోచనలు



చాలా మటుకు టెక్నాలజీ నిపుణులు కొత్త అవకాశాలపై ఆసక్తిగా ఉన్నప్పటికీ .. ఉద్యోగాల ఎంపిక విషయంలో మాత్రం ఆచి తూచి వ్యవహరిస్తున్నారు. తమ లక్ష్యాలు, కెరియర్ పురోగతి, శారీరక .. మానసిక ఆరోగ్ లాంటి అంశాలకు సదరు ఉద్యోగం ఎంత వరకు దోహదపడుతుందనేది బేరీజు వేసుకుంటున్నారు. దేశీ టెకీలపై గ్లోబల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ మైఖేల్ పేజ్ రూపొందించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం అంతర్జాతీయంగా అత్యంత ఆత్మవిశ్వాసంతో, ఉద్యోగాల ఎంపికలో లోతుగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటున్న టెక్ నిపుణుల్లో భారతీయ ప్రొఫెషనల్స్ కూడా ఉన్నారు. దీనికి సంబంధించిన సర్వేలో భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా సుమారు 5,000 మంది ప్రొఫెషనల్స్ పాల్గొన్నారు. భారతీయ ప్రొఫెషనల్స్‌లో 94 శాతం మంది కొత్త అవకాశాలపై ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు.

**మరిన్ని విశేషాలు..**

అంతర్జాతీయంగా అవకాశాలను పరిశీలించాలనే ఆలోచనే తాము ఉద్యోగాలు మారడానికి ప్రేరణగా ఉంటుందని 39 శాతం మంది టెకీలు తెలిపారు. మెరుగైన జీతం, వృద్ధి అవకాశాలు కారణమని 31 శాతం మంది చెప్పారు.

వెసులుబాటు విషయంలో టెక్ నిపుణులు ఏమాత్రం రాజీపడటం లేదు. 26 శాతం మంది సరళతరమైన పని విధానాలకు ప్రాధాన్యమిస్తున్నారు. ఒకవేళ మాటిమాటికీ ఆఫీసుకు రమ్మంటే ఉద్యోగాన్ని కూడా విడిచిపెట్టేసే అంశాన్ని కూడా పరిశీలిస్తామని 45 శాతం మంది తెలిపారు.


23 శాతం మంది తమ ప్రస్తుత వేతనాలపై అసంతృప్తిగా ఉన్నారు. 20 శాతం మంది చురుగ్గా శిక్షణ పొందుతున్నారు.

అర్థవంతమైన పని, కెరియర్లో వృద్ధి అవకాశాలకు ప్రాధాన్యతనివ్వడానికి మొగ్గు చూపుతున్నారు.

టెక్ నిపుణులు, ఉద్యోగాలను ఎంచుకోవడంలో ఆలోచించి నిర్ణయం తీసుకుంటున్న నేపథ్యంలో కంపెనీలు కూడా కేవలం మెరుగైన వేతనాన్ని ఇవ్వజూపడానికే పరిమితం కాకుండా వెసులుబాటు, వృద్ధి అవకాశా ల్లాంటివి కూడా ఆఫర్ చేయాల్సి వస్తోంది.

హైబ్రిడ్ పని, ఏఐ సన్నద్ధతపై పెట్టుబడులు, నమ్మకం..పారదర్శకతకు పెద్దపీట వేసే సంస్కృతిని పెంపొందించే కంపెనీలు టాప్ ప్రతిభావంతులను ఆకర్షించడంతో పాటు పోటీ మార్కెట్లోను గట్టిగా నిలబడటానికి వీలుంటుంది.

## న్యూమోనియా కోసం దేశీయ ఔషధం




**హైదరాబాద్** : హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఓఢ్ లైఫ్‌సైన్సెస్ పిల్లల్లో వచ్చే న్యూమోనియా వ్యాధి చికిత్స కోసం దేశీయ పరిజ్ఞానంతో ప్రత్యేక ఔషధాన్ని అభివృద్ధి చేస్తోంది. ఎవోనెమ్-04 పేరుతో అభివృద్ధి చేస్తున్న ఈ ఔషధానికి కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోని సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖకు చెందిన టెక్నాలజీ డెవల్‌పమెంట్ బోర్డు (టీడీబీ) రూ.19.5 కోట్లు మంజూరు చేసింది. ప్రీ క్లినికల్ పరీక్షలు పూర్తయిన ఈ ఔషధాన్ని త్వరలోనే మనుషులపై పరీక్షిస్తామని కంపెనీ తెలిపింది. ఎవోనెమ్-04 అనే ఈ యాంటీబయోటిక్ నెబ్యులైజేషన్ సస్పెన్షన్ ఔషధం పిల్లల్లో వచ్చే న్యూమోనియాను తగ్గించడంలో సమర్ధవంతంగా పనిచేయడంతో పాటు యాంటీమైక్రోబియల్ రెసిస్టెంట్‌గానూ పని చేస్తుందని కంపెనీ తెలిపింది. మన దేశంతో పాటు అనేక దేశాల్లో పిల్లలను కబళిస్తున్న అనారోగ్య సమస్యల్లో న్యూమోనియా ఒకటి. అందుబాటు ధరలో లభించే తమ ఎవోనెమ్-04 ఔషధం ఈ సమస్యను అధిగమించడంలో సమర్ధవంతంగా ఉపయోగపడుతుందని కంపెనీ పేర్కొంది.

# ప్రపంచ రికార్డు బద్దలు కొట్టిన భారత ఓపెనింగ్ జోడి



ఆస్ట్రేలియాతో వన్డేలో భారత మహిళా క్రికెట్ జట్టు ఓపెనర్లు స్మృతి మంధాన ప్రతీకా రావల్ అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఇద్దరూ అర్ధ శతకాలతో చెలరేగి వందకు పైగా పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. ఈ క్రమంలోనే పాతికేళ్లుగా బెలిండా క్లార్క్- లిసా కైట్లీ పేరిట ఉన్న వన్డే ప్రపంచ రికార్డును స్మృతి- ప్రతీకా బద్దలు కొట్టారు. కాగా మహిళల వన్డే ప్రపంచకప్-2025 సన్నాహకాల్లో భాగంగా భారత్- ఆస్ట్రేలియా మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో తలపడుతున్నాయి. ఇందులో భాగంగా చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్‌లో ఆదివారం నాటి తొలి వన్డేలో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లు ప్రతీకా రావల్ (96 బంతుల్లో 64), స్మృతి మంధాన (63 బంతుల్లో 58) అర్ధ శతకాలతో అదరగొట్టగా.. వన్‌డౌన్ బ్యాటర్ హర్లీన్ డియోల్ (57 బంతుల్లో 54) కూడా హాఫ్ సెంచరీతో ఆకట్టుకుంది. అయితే, మిగతా వారంతా తేలిపోయారు.

**281 పరుగులు**

కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 11, జెమీమా రోడ్రిగ్స్ 18 పరుగులు మాత్రమే చేయగా.. రిచా ఘోష్ 25, దీప్తి శర్మ 20 (నాటౌట్) ఫర్వాలేదనిపించారు. రాధా యాదవ్ 19 పరుగులు చేసింది. ఈ క్రమంలో నిర్ణీత 50 ఓవర్లలో భారత జట్టు ఏడు వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసింది. ఆసీస్ బౌలర్లలో మేగన్ షట్ రెండు వికెట్లు పడగొట్టగా.. కిమ్ గార్త్, అన్నాబెల్ సదర్‌లాండ్, అలనా కింగ్, తాహిలా మెగ్రాత్ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. గతేడాది నుంచి భారత జట్టు ఓపెనర్లుగా వస్తున్న స్మృతి మంధాన- ప్రతీకా రావల్ ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నారు. ఇప్పటికే మహిళల వన్డే క్రికెట్‌లో అత్యుత్తమంగా 84.66 సగటుతో వెయ్యి పరుగులు చేసిన తొలి జంటగా వీరు చరిత్రకెక్కారు. తాజాగా మరో వరల్డ్ రికార్డును స్మృతి- ప్రతీకా తమ పేరిట లిఖించుకున్నారు. ఓ క్యాలెండర్ ఇయర్‌లో ఏ వికెట్‌కైనా అత్యధిక పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన జోడీగా నిలిచారు. ఆసీస్‌తో తొలి వన్డే సందర్భంగా స్మృతి- ప్రతీకా ఈ రికార్డు నమోదు చేశారు. కాగా 2025లో ఇప్పటి వరకు స్మృతి- ప్రతీకా కలిసి 958 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అంతకుముందు.. 2000 సంవత్సరంలో బెలిండా క్లార్క్- లీసా కేట్లీ (ఆసీస్) 905 పరుగుల పార్ట్‌నర్‌షిప్ సాధించగా.. స్మృతి- ప్రతీకా తాజాగా వారిని అధిగమించారు. అంతేకాకుండా.. భారత మహిళా వన్డే క్రికెట్‌లో తక్కువ ఇన్నింగ్స్‌లోనే ఎక్కువసార్లు 100 ప్లస్ ఓపెనింగ్ గణాంకాలు నమోదు చేసిన క్రికెటర్లుగా స్మృతి- ప్రతీకా చరిత్రకెక్కారు. జయా శర్మ- కరుణా జైన్ 25 ఇన్నింగ్స్‌లో ఐదుసార్లు వందకు పైగా భాగస్వామ్యం సాధించగా.. స్మృతి- ప్రతీకా 15 ఇన్నింగ్స్‌లోనే ఈ ఫీట్ అందుకున్నారు.

## హై జంప్ ఫైనల్లో సర్వేశ్..
## తొలి భారతీయుడిగా రికార్డు



ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత హై జంపర్ సర్వేశ్ కుశారే చరిత్ర సృష్టించాడు. ఆదివారం జరిగిన క్వాలిఫయింగ్ పోటీల్లో సత్తా చాటుతూ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. టోక్యో ఒలింపిక్స్ విజేత గియన్‌మార్కో తంబేరిని వెనక్కి నెట్టిసి పతకానికి మరింత చేరువయ్యాడు. తద్వారా భారత్ నుంచి ఈ విభాగంలో ఫైనల్ చేరిన తొలి పురుష అథ్లెట్‌గా రికార్డు నెలకొల్పాడు సర్వేశ్. జపాన్ రాజధాని టోక్యో వేదికగా జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో సర్వేశ్ కుశారే కొత్త అధ్యాయాన్ని లిఖించాడు. ఆదివారం జరిగిన క్వాలిఫయింగ్ రౌండ్‌లో తన బలాన్నంతా కూడదీసుకొని జంప్ చేశాడు. ఫైనల్ అర్హతకు నిర్దేశించిన 2.16 మీటర్ల ఎత్తు దూకడంలో తొలి ప్రయత్నంలో విఫలం అయినప్పటికీ.. ఒత్తిడికి లోనవ్వలేదు సర్వేశ్. రెండో ప్రయత్నంలో 2.2 5 మీటర్ల ఎత్తు దుమికి ఫైనల్ బెర్తు సాధించాడు. సర్వేశ్‌తో కలిపి 13 మంది ఫైనల్ బెర్తు సొంతం చేసుకున్నారు. పతక వేటలో భారత స్టార్ మెరుగైన ప్రదర్శన చేయాలని యావత్ భారతం కోరుకుంటోంది.

# స్పోర్ట్స్


## టీమిండియానే ఫేవరెట్..
## ఈ రెండు వ్యూహాలతోనే
## పాక్‌కు చెక్ పెడుతాం..!




భారత్, పాకిస్థాన్ మధ్య ఆసియా కప్ ఫైట్‌కు మరికొన్ని గంటల్లో తెరలేవనుంది. అబుదాబీ వేదికగా రాత్రి 8 :00 గంటలకు దాయాది జట్లు లీగ్ దశ మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఎప్పటిలానే ఈసారి కూడా చిరకాల ప్రత్యర్థుల మ్యాచ్‌పై ఉత్కంఠ నెలకొంది. అయితే%ా% మూడేళ్ల క్రింత టీ20 వరల్డ్ కప్‌లో.. రెండేళ్ల కింద స్వదేశంలో పాక్‌ను మట్టికరిపించిన టీమిండియా అదే జోరు చూపాలనే కసితో ఉంది. అందుకు తమ వద్ద రెండు వ్యూహాలు ఉన్నాయంటున్నాడు అసిస్టెంట్ కోచ్ రియాన్ డస్చేట్ ఇంతకూ అవేంటో తెలుసా..? 'ఆసియా కప్ వంటి మెగా టోర్నీల్లో మ్యాచ్ రోజు వ్యూహాల్ని ఎలా అమలు చేస్తాం? అనేది చాలా కీలకం. ఈ మధ్యకాలంలో భారత జట్టు ఫామ్ బట్టి నేను నిజాయతీగా చెబుతున్నా.. ఈసారి టీమిండియానే ఫేవరెట్. పాక్‌తో మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ అయినా, బౌలింగ్ అయినా మా వ్యూహాత్మకంగా ముందుకెళ్తాం. బ్యాటింగ్ అనుకోండి 120 బంతులు ఆడడం మీదే ఆటగాళ్ల దృష్టి పెడుతారు. అదే బౌలింగ్ చేయాల్సి వస్తే.. 20 ఓవర్లు మెరుగ్గా, నిలకడగా బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. అందుకే.. టీమిండియా క్రికెటర్లు అంచనాలకు తగ్గట్టు రాణించేందుకు సిద్ధమవుతున్నారు' అని అసిస్టెంట్ కోచ్ పేర్కొన్నాడు. అలానే ప్రత్యేక సన్నద్ధత కూడా చేయడం లేదని కోచ్ గౌతం గంభీర్ జట్టు సభ్యులకు గేమ్ ప్లానింగ్ వివరించడానికి చెప్పాడీ సహాయక కోచ్. 'ఆసియా కప్‌లో మాకు ప్రతి మ్యాచ్ కీలకమే. పాక్‌తో మ్యాచ్ కూడా అలాంటిదే. అందుకే ఈ వారంలో భారత ఆటగాళ్లు క్తొ ప్రయోగాలు ఏమీ చేయలేదు. పాక్‌తో ఆడడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నా సరే.. బీసీసీఐ, ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తూ ముందుకు సాగుతున్నాం' అని డస్చేట్ వివరించాడు.

**టీమిండియా 10 విజయాలు**

ఆసియా కప్‌లో ఇప్పటివరకూ భారత్, పాక్ జట్లు 19 సార్లు తలపడ్డాయి. ప్రత్యర్థిని వణికిస్తూ టీమిండియా 10 విజయాలు సాధించింది. ఆరింటా ఓడగా.. మూడు మ్యాచుల్లో ఫలితం తేలలేదు. పదిహేడో సీజన్‌లో ఆదివారం రాత్రి దుబాయ్‌లోని ఇంటర్నేషనల్ స్టేడియంలో భారత్, పాక్ తలపడనున్నాయి. రాత్రి 730 గంటలకు టాస్ పడనుంది. 8 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.



# చిరంజీవితో 'మిరాయ్' దర్శకుడు సినిమా

తేజ సజ్జా, మంచు మనోజ్, శ్రియ కీలక పాత్రల్లో నటించిన ఫాంటసీ అడ్వెంచర్ మూవీ మిరాయ్... దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని ఈ చిత్రంతో పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు పొందాడు. సుమారు పదేళ్లుగా సినీ రంగంలో ఉన్న ఆయన మిరాయ్‌తో భారీ హిట్ అందుకున్నారు. అయితే, తాజాగా మెగాస్టార్ చిరంజీవితో కార్తీక్ సినిమా ఛాన్స్ దక్కించుకున్నాడు. కానీ, దర్శకుడిగా కాదు. వాల్తేరు వీరయ్య విజయం తర్వాత చిరంజీవి, దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో మరో సినిమా రానున్న విషయం తెలిసిందే. ఈ సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించే అవకాశముంది. త్వరలోనే సెట్స్ మీదకు ఈ ప్రాజెక్ట్ వెళ్లనుంది. ఈ మూవీకి సినిమాటోగ్రాఫర్‌గా కార్తీక్ ఘట్టమనేని చేయబోతున్నారు. మెగాస్టార్‌తో తొలిసారి ఆయనకు ఛాన్స్ రావడంతో ఆయన సంతోషంగా ఉన్నట్లు తెలుస్తోంది. నిన్ను కోరి, ఎక్స్‌ప్రెస్ రాజా,ధమాకా, కార్తికేయ, చిత్రలహరి వంటి సినిమాలకు ఆయన సినిమాటోగ్రాఫర్‌గా పనిచేశారు. తాజాగా విడుదలైన మిరాయ్ మూవీ సినిమాటోగ్రాఫర్ కూడా కార్తీక్ కావడం విశేషం. సినిమాటోగ్రాఫర్‌గా కార్తీక్‌కు మంచి గుర్తింపు ఉంది. దర్శకుడిగా పనిచేస్తూనే ఆయన తన కెమెరాకు కూడా పని చెప్తారు. డైరెక్టర్‌గా తొలిచిత్రం సూర్య వర్సెస్ సూర్య తర్వాత మిరాయ్‌తో భారీ హిట్ అందుకున్నారు.



# బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న బెల్లంకొండ 'కిష్కిందపురి'

టాలీవుడ్‌లో యువ హీరోగా తనకంటూ ఒక ప్రత్యే కతను చాటుకుంటున్న బెల్లంకొండ శ్రీనివాస్‌కు తాజాగా విడుదలైన 'కిష్కిందపురి' చిత్రం అద్భుతమైన విజయాన్ని అందించింది. వివిధ జానర్‌లలో సినిమాలు చేస్తూ వెళ్తున్న బెల్లంకొండ శ్రీనివాస్.. గతంలో 'జయ జానకి నాయక'తో యాక్షన్ ఎంటర్టైనర్‌గా, 'రాక్షసుడు'తో సస్పెన్స్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను మెప్పించారు. ఇప్పుడు 'కిష్కిందపురి'తో హారర్ జానర్‌లో అదరగొట్టారు. సెప్టెంబర్ 12న విడుదలైన 'కిష్కిందపురి' చిత్రం మొదటి రోజు నుంచే సూపర్ హిట్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఈ సినిమా విడుదలైన కేవలం రెండు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ మార్కును దాటేసి టాలీవుడ్‌లో ఒక సంచలనంగా నిలిచింది. పక్కా హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమాకు మౌత్ టాక్ బాగా కలిసొచ్చింది. మొదటి రోజు 50 వేల టికెట్లు అమ్ముడవగా.. రెండో రోజు ఏకంగా 75 వేల టికెట్లు అమ్ముడ య్యాయి. ఇటీవలి కాలంలో టాలీవుడ్‌లో హారర్ సినిమాలు ప్రేక్షకులను పెద్దగా మెప్పించలేక పోతున్నాయి. అలాంటి సమయంలో 'కిష్కిందపురి' మంచి కథ, కథనంతో ప్రేక్షకులకు కొత్త అనుభూ తిని ఇచ్చిందని చెప్పవచ్చు. సినిమా కథనంలో అనవసరమైన హంగులు లేకుండా అనుకున్న పాయింట్‌ను స్పష్టంగా తెరపై చూపించడంలో చిత్ర బృందం సక్సెస్ అయింది.

# ప్రముఖ దర్శకుడికి డాక్టరేట్ ప్రదానం



ప్రముఖ చిత్ర దర్శకుడు వెట్రిమారన్ గౌరవ డాక్టరేటు పొందారు. చెన్నైలోని ప్రముఖ యూనివర్సిటీ వేల్స్ ఇన్‌స్టిట్యూట్ తరపున ప్రదానం చేశారు. చెన్నైలోని పల్లవరంలో ఉన్న వేల్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ 15వ స్నాతకోత్సవం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. సినీ పరిశ్రమలో అద్భుత విజయం సాధించిన శ్రీ గోకులం గ్రూప్ వ్యవస్థాపకుడు ఛైర్మన్ ఎ.ఎం. గోపాలన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనేక చిత్రాలకు దర్శకత్వం వహించి జాతీయ అవార్డులు గెలుచుకున్న దర్శకుడు వెట్రి మారన్‌కు గౌరవ డాక్టరేట్‌లను వారు ప్రదానం చేశారు. వడచెన్నై, అసురన్, విడుదలై, ఆడుకాలమ్,కాక్క ముట్టై వంటి అవార్డ్ విన్నింగ్ చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. అనంతరం క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన క్రికెటర్ అశ్విన్‌కు కూడా గౌరవ డాక్టరేట్ అందించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 4,992 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వేల్స్ ఎడ్యుకేషన్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రీతా గణేశ్, రిజిస్ట్రారర్ డాక్టర్.పి.శరవణన్, వైస్ ఛాన్సలర్ డాక్టర్.ఎం.భాస్కరన్, అసోసియేట్ ఛాన్సలర్ డాక్టర్.ఎ.జ్యోతి మురుగల్, ప్రొఫెసర్లు, యూనివర్సిటీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. గతంలొ ఇదే యూనివర్సిటీ నుంచి మెగా హీరో రామ్ చరణ్ కూడా గౌరవ డాక్టరేట్ పొందారు.

# సినిమాలు వదిలేసి జ్యోతిష్కురాలిగా మారిన హీరోయిన్.. 700 కోట్ల కంపెనీకి యజమాని..

సినీరంగంలో నటీనటుల అభిప్రాయాలు భిన్నంగా ఉంటాయి. ఇండస్ట్రీలో స్టార్ డమ్ ఉన్న చాలా మంది హీరోయిన్లు వేరే రంగాన్ని సైతం ఎంచుకుంటున్నారు. నటన నుండి కొత్త రంగాన్ని ఎంచుకున్న అలాంటి నటి ఒకరు ఉన్నారు. ఒకప్పుడు టాప్ హీరోయిన్. ఇప్పుడు మాత్రం జ్యోతిష్యం చెబుతుంది. బాలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలలో స్టార్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. అప్పట్లో ఆమె అందం, నటనకు ఫాలోయింగ్ ఎక్కువగా ఉండేది. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ పేరు తులిప్ జోషి. యష్ రాజ్ ఫిల్మ్స్ చిత్రం 'మేరే యార్ కి షాదీ' ద్వారా నటి తులిప్ సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె అభిమానుల మనస్సులలో ఆమెకు భిన్నమైన ఇమేజ్‌ను సృష్టించింది. ఆమె రాత్రికి రాత్రే స్టార్ అయ్యింది. కానీ కొన్ని సినిమాలు చేసిన తర్వాత, ఆమె బాలీవుడ్‌ను విడిచిపెట్టి నటనకు దూరంగా ఉంది. తులిప్ జోషికి స్కూల్ రోజుల నుంచే మోడలింగ్ ఆఫర్లు రావడం ప్రారంభించాయి. కానీ ఆమె గ్రాడ్యుయేషన్ తర్వాతే సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. తులిప్ జోషి మొదటి సినిమా 'మేరే యార్ కి షాదీ హై'. 2014లో, ఆమె సల్మాన్ ఖాన్ నటించిన 'జై హో' చిత్రంలో కనిపించింది. ఆ తర్వాత ఆమె సినిమాలకు దూరమయ్యింది. ప్రస్తుతం సినిమాలు వదిలేసి తులిప్ ఎంచుకున్న రంగం జ్యోతిష్యం. ఇప్పుడు ఆమె జ్యోతిష్కురాలిగా మారింది. అంతే కాదు, ఆమె తన భర్త కంపెనీని కూడా నిర్వహిస్తోంది. తులిప్ జోషి భారత సైన్యంలో కెప్టెన్‌గా ఉన్న వినోద్ నాయర్‌ను వివాహం చేసుకుంది. వినోద్ భారత సైన్యంలోని పంజాబ్ రెజిమెంట్‌లోని 19వ బెటాలియన్‌లో %జూ%గా ఉన్నారు. 1995 వరకు భారత సైన్యంలో పనిచేసిన తర్వాత వినోద్ నాయర్ సైన్యం నుండి రిటైర్ అయ్యి బిజినెస్ రంగంలో రాణిస్తున్నారు. ప్రస్తుతం అతడు కిమ్మాయ అనే కన్సల్టింగ్ కంపెనీని రన్ చేస్తున్నారు. ఇప్పుడు ఆ కంపెనీ విలువ రూ.700 కోట్లు.



# మృణాల్ ఠాకూర్ బ్యూటీ సీక్రెట్ ఇదే..! సోషల్ మీడియాలో రివీల్ చేసిన హీరోయిన్..!

'సీతారామం'తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి మృణాల్ ఠాకూర్. అభినయంతో పాటు సహజ సౌందర్యంతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నది. చాలామంది బయటకు వచ్చిన సందర్భాల్లో మేకప్ లుక్‌లో కనిపిస్తుంటారు. కానీ, వారికి భిన్నంగా మృణాల్ మాత్రం నేచురల్‌గానే కనిపిస్తుంది. ఈ బ్యూటీ చర్మం ఎప్పుడూ కాంతివంతంగానే మెరుస్తూ ఉంటుంది. అయితే, తన బ్యూటీ సీక్రెట్‌ను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో షేర్ చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో మృణాల్ తాను రాత్రి పడుకునే ముందు ముఖానికి ఓ ఆయిల్‌ను అప్లయ్ చేసుకుంటానని చెప్పింది. ఆ ఆయిల్ వాడటాన్ని తన తల్లి సలహాతోనే ప్రారంభించానని చెప్పింది. అదే విషయాన్ని తల్లిని అడిగి మరింత వివరించాలన కోరింది. ఇంతకీ ఆ నూనే ఖరీదైన దేమీ కాదు. అందరూ వినియోగించే బాదం నూనే అని చెప్పింది. తన తల్లి సూచించిన ఈ చిట్కా తన చర్మానికి విశేషమైన కాంతిని ఇస్తుందని మృణాల్ చెప్పుకొచ్చింది. బాదం నూనెలో విటమిన్-ఈ, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఇతర ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది సహజ మాయిశ్చరైజర్‌లా పని చేస్తుంది. అంతేకాక, యాంటీ-ఏజింగ్ లక్షణాలు ఉండటం వల్ల చర్మం యువకంగా కనిపించడానికి తోడ్పడుతుంది. వయస్సు ప్రభావాలు తొందరగా కనిపించకుండా అడ్డుకుంటుంది. ఇక కళ్ల కింద కనిపించే నలుపు వలయాలు, చర్మం ఉబ్బినట్లు కనిపించే సమస్యలకు కూడా బాదం నూనె సమర్థంగా పని చేస్తుంది. ఆ భాగంలో మృదువుగా మసాజ్ చేయడం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయని సౌందర్య నిపుణులు సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా.. మృణాల్ ఖరీదైన కొనుగోలు చేయడం ఏమాత్రం నచ్చదట. ఖరీదైన బట్టలు కొనుగోలు చేసినా వాటితో ఎలాంటి ఉపయోగం లేకుండా దాచి ఉంచాల్సి వస్తుందని అభిప్రాయపడింది. ఇప్పటి వరకు తాను కొనుగోలు చేసిన ఖరీదైన డ్రెస్ రూ.2వేలు మాత్రమేనని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. స్టార్ హీరోయిన్ అయినా తక్కువ ధరల్లోనే డ్రెస్‌లు కొనుగోలు చేస్తానని చెప్పడంతో అందరూ షాక్ అవుతున్నారు. మృణాల్ ఠాకూర్ మూవీ ఈవెంట్స్, ఇతర ఫంక్షన్లకు హాజరైన సందర్భంలోనే ఖరీదైన వస్త్రాలను ధరిస్తుండగా.. వాటిని రెంట్ తీసుకొని ధరిస్తుందట. భారీ ధర దుస్తులను కొనుగోలు చేయడం నచ్చదని.. బదులుగా ఆ డబ్బులను ఫుడ్, ప్రాపర్టీస్ కొనుగోలు చేసేందుకు ఖర్చు చేస్తానని చెప్పడం విశేషం. మృణాల్ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. మృణాల్ మరాఠి కుటుంబంలో పుట్టి పెరిగింది. 2012 ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. కెరియర్ ప్రారంభంలో టీవీల్లో నటించింది. ఆ తర్వాత బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. తెలుగులోకి 'సీతారామం'తో పరిచయమైంది. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ హిట్ సాధించడంతో ఒక్కసారిగా ఈ బ్యూటీ పేరు మారుమోగింది. అయితే, అవకాశాలు మాత్రం ఎక్కువగా రాలేదు. టాలీవుడ్‌లో మృణాల్ ఠాకూర్ నాని సరసన హాయ్ నాన్న, విజయ్ దేవరకొండ సరసన ఫ్యామిలీ స్టార్ సినిమాల్లో నటించింది. ప్రభాస్ కల్కి 2898 ఏడీ చిత్రంలో చిన్న పాత్రలో మెరిసింది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com